సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 117
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.పంచమి రా.2.28, చిత్త తె.5.35, వర్జ్యం మ.11.56 నుంచి 1.38 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.02 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో
# తొక్కిసలాట

**కుంభమేళాకు వెళ్తున్న ప్రయాణీకులు కానరాని లోకాలకు**

- ఒక్కసారిగా జనం మెట్లవైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో చోటుచేసుకున్న ప్రమాదం
- మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షల పరిహారం
- గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులు


6 లో

**18 మంది మృతి**

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో పెను విషాదం చోటు చేసుకుంది.

కుంభమేళాకు వెళ్లే ప్రయాణీకులు పోటెత్తడంతో రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. మృతులలో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 14, 15వ ప్లాట్ ఫాంపై ఈ దుర్ఘటన జరిగింది. 14 వ నెంబర్ ప్లాట్ ఫాంపై ప్రయోగరాజ్ ఎక్స్ ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడికి చేరుకున్నారు.

## భారత ఎన్నికల్లో బయటి శక్తులు
6 లో
ఇండియాలో ఓటింగ్‌ను పెంచేందుకు అమెరికా నిధులు

## భారత్‌కు భారీ షాకిచ్చిన అమెరికా

- అక్రమ వలసదారులు, రెండు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వాణిజ్యపరమైన సంబంధాలపై చర్చ
- డిఫెన్స్, ఆర్టిఫీషియల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం


6 లో

## టెక్స్‌టైల్ ఎగుమతులకు
# భారీగా మద్దతు

**భారత్ టెక్స్‌లో ప్రధాని ఉద్ఘాటన**

- ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా భారత్
- హై-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ దిశలో ముందుకు సాగుతాం
- వస్త్ర రంగంలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషి
- జౌళి మంత్రిత్వ శాఖకు కేంద్ర బడ్జెట్‌లో రూ.5,272 కోట్లు కేటాయించాం

జౌళి ఉత్పత్తుల ఎగుమతుల్ని పెంచడమే లక్ష్యంగా కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ రంగంలో వార్షిక ఎగుమతులను 2030 కన్నా ముందే రూ.9 లక్షల కోట్ల లక్ష్యాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఎమ్మెల్సీ ఎన్నికలపై
# బాబు దిశానిర్దేశం

- ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు
- నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.


2 లో

## మూడేళ్లలో 30వేల
# ఉద్యోగాలు



- తెలంగాణ యువత కోసం మంత్రి శ్రీధర్ బాబు చొరవ
- బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక కోర్సు
- ఏటా 10వేల మంది బీటెక్, డిగ్రీ పట్టభద్రులకు శిక్షణ

వివరాలు-3లో

## గురుకులాల్లో
# వృత్తి విద్యా కోర్సులు

- స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలి
- బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి శిక్షణ ఇవ్వాలి
- త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్‌కేబీ ప్లానింగ్ ఫలితాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థల సంస్కరణకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలు సమస్యలతో సతమతం అవుతున్న గురుకుల విద్యాసంస్థల్లోని మౌలిక సదుపాయాల కల్పనలకు నడుం బిగించింది. దీనిలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొన్నం తాజాగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు.


3 లో

## అంతా ఇంతే!




కుంభమేళాకు వెళ్లాలంటే ముందుగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలేమో

## ప్రజాసేవకు మించిన
# తృప్తి లేదు

- ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజావాణికి అధికారులను పిలవలేదు
- మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా బాధ్యతలు మోస్తూనే నల్లగొండ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నా
- రెండు సంవత్సరాలలోపే శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


3 లో

మంత్రిగా ఎంత బిజీగా ఉన్నప్పటికి నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తానని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

## తప్పు చేసి తప్పించుకోవడం కోసం
## మళ్ళీ తప్పు చేసి దొరికాడు


2 లో

- బందరులో బియ్యం దొంగ పేర్నినాని రైస్ కొట్టేసి భార్య పేరు మీద పెట్టాడు : మంత్రి కొల్లు రవీంద్ర

## బసవతారకం క్యాన్సర్
# ఆస్పత్రి విస్తరణ


3 లో

- పీడియాట్రిక్ ఐసీయూ, వార్డు ప్రారంభం
- చిన్నారుల కోసం ప్రత్యేకంగా సహాయ నిధి
- త్వరలో ఏపీలోనూ ఆస్పత్రి నిర్మాణం

## మా రాష్ట్రంలో
# పెట్టుబడులు పెట్టండి


2 లో

**దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత**

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు.

## రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో
# తీవ్ర వ్యతిరేకత


3 లో

- కులగణనకు బీజేపీ మద్దతు
- రాష్ట్రంలో దయనీయ పరిస్థితి
- రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు దొందు దొందే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# తప్పు చేసి తప్పించుకోవడం కోసం మళ్ళీ తప్పు చేసి దొరికాడు

● బందరులో బియ్యం దొంగ పేర్నినాని రైస్ కొట్టేసి భార్య పేరు మీద పెట్టాడు ● గుడివాడలో గుట్కా నాని ప్రస్తుతం అడ్రస్ కూడా లేదు ● ఈ పరిస్థితి తెచ్చిన జగన్‌ను వంశీ తిట్టాలి : మంత్రి కొల్లు రవీంద్ర

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బందరులో బియ్యం దొంగ పేర్ని నాని ఉన్నాడు అని పేర్కొన్నారు. రైస్ కొట్టేసి భార్య పేరు మీద పెట్టాడు.. అరెస్టు ఒకటే పెండింగ్ లో ఉంది అని తెలిపారు. అరెస్టు కూడా త్వరలోనే జరుగుతుందని భావిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు. ఇక, గుడివాడలో గుట్కా నాని ప్రస్తుతం అడ్రస్ కూడా లేదు.. ఎక్కడున్న అరెస్టు చేస్తామని గతంలోనే చెప్పాం చేస్తామని కొల్లు రవీంద్ర అన్నారు.ఇక, వల్లభనేని వంశీ టీడీపీ టికెట్ మీద గెలిచి నారా చంద్రబాబు నాయుడిని తిట్టాడు అని మంత్రి రవీంద్ర తెలిపారు. తప్పు చేసి తప్పించుకోవడం కోసం మళ్ళీ తప్పు చేసి దొరికాడు అని ఎద్దేవా చేశారు. జైలులో తిడుతున్నాడు అంటా.. ఈ పరిస్థితి తెచ్చిన వైఎస్ జగన్ ను వంశీ తిట్టాలి అని ఆయన సూచించారు.

## ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు

# నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

● ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

● ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు ● నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



విజయవాడ: ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృఎష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృఎష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు.

నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

# అబద్ధాలు, మోసాలతో రాష్ట్రాన్ని జగన్ అప్పుల కుప్పగా మార్చాడు



● శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రస్తావించకుండా, పార్టీ కార్యకర్తల సమావేశంలో తమదే అధికారం అంటూ పిట్టకథలు చెప్తున్నాడు ● జగన్ 2.0 అంటూ ఇటీవల కాలంలో తెగ ఊదరగొడుతున్నారు ● వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఆగిపోయిందనే విషయం ఏపీ ప్రజలకు తెలుసు ● చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం 18 గంటలు కష్టపడుతున్నాడు ● కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించారు ● తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమ

గుంటూరు జిల్లా, పెద్దకాకాని (నంబూరు) : సరైన రీతిలో వైఎస్ జగన్ ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఎద్దేవా చేశారు. ఆదివారం నాడు పొన్నూరు నియోజకవర్గం పెద్దకాకాని మండలం నంబూరు గ్రామం రెయిన్ ట్రీ పార్క్ ఆవరణ లో పట్టభద్రులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హామీలు అమలు చేస్తే 11 సీట్లే ఎందుకు వచ్చాయో.. ? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని విమర్శించారు. అభివృఎద్ధి, సక్షేమం అంటే చంద్రబాబు బ్రాండ్ అని దాడులు, విధ్వంసం లాంటివి జగన్ బ్రాండ్ అని ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ఇది ప్రజాస్వామ్యం అని మరిచి ఇంకా తన రాచరిక పాలనే అనే భ్రమలో జగన్ ఇంకా అహంకారంగానే మాట్లాడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శించారు. తెదేపా నేతలను జైల్లో పెట్టేందుకు ఐదు సంవత్సరాలు సచివాలయం మొత్తం ఫైల్స్ తవ్వి చాలా కష్టపడ్డాడు అని, మేము నిజాయితీగా పనిచేయుట వలన ప్రయోజనం లేకపోయిందన్నారు. ఐదేళ్ల అరాచ్క పాల్నో ప్రాజెక్టుల వద్ద తట్ట మ్టి ప్పి కూడా చేయ్యేదన్నారు. ఒక మాస్టర్ ప్లాన్ తో ఇరిగేషన్ రంగాన్ని అభివృఎద్ధి చేసే దిశగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని కేంద్రం సహకారంతో ప్రాజెక్టులన్ని పరుగులు పెట్టిస్తారు అన్నారు. మెగా డీఎస్సీ, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన వంటి నిర్ణయాలు కూటమి సర్కారుతోనే సాధ్యమయ్యాయన్నారు. పట్టభద్రులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కూటమితోనే సాధ్యమన్నారు. శాసనసభ్యులు నరేంద్ర గారి నేతృఎత్వంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు మన్నవ సుబ్బారావు, మురళి, మోసీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఛాంపియన్స్ సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలి

● హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ పూర్తైన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్‌తో సమావేశం ● కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో యువతకు శిక్షణ ● గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శిక్షణ పూర్తిచేసిన పంచాయతీ ఛాంపియన్స్ ● ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పంచాయతీ ఛాంపియన్స్‌కి దిశా నిర్దేశం



విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి చేరుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయం వికసిత్ భారత్ సాధించాలంటే గ్రామాభివృఎద్ధితోనే సాధ్యం. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండేవిధంగా పంచాయతీ ఛాంపియన్స్ సమగ్ర గ్రామాభివృఎద్ధే లక్ష్యంగా కృఎషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. వికసిత్ పంచాయిత్ లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా సమగ్ర గ్రామాభివృఎద్ధికి కావాల్సిన శిక్షణ పూర్తి చేసిన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో ఆదివారం సమావేశం అయ్యారు. ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో సమగ్ర గ్రామాభివృఎద్ధికి శిక్షణ తీసుకుని పంచాయతీ ఛాంపియన్స్ గా తయారైన 33 యువకులకి ఎంపి కేశినేని శివనాథ్, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారికి ఎంపి కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేసినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశంలో గ్రామాభివృఎద్ధికి కావాల్సిన అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ ఛాంపియన్స్ తమ తమ గ్రామాలను ఏ విధంగా అభివృఎద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజంటేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి అధికారులు, ఎంపి కేశినేని శివనాథ్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. యువతకు ఉపాధి మార్గం కల్పించే కేంద్ర పథకాలపై గ్రామంలోని నిరుద్యోగ యువతకు అవగాహన పెంచాలన్నారు. వారందర్నీ చిన్న చిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు అర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృఎద్ధిని ఛాంపియన్లపైనే ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత వుందన్నారు.

ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృఎద్ధి చేయటానికి విద్య, ఉపాధి కల్పన,మహిళా సాధికారత, గ్రామీణ విద్య, ఆరోగ్యంపై దృఎష్టి, గ్రామ పంచాయతీ అభివృఎద్ధి ప్రణాళిక (గ్రా) రూపొందించడం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నిర్వహణ, స్వచ్ఛ గ్రామ హరిత గ్రామ అభివృఎద్ధి, డిజిటల్ సేవల ద్వారా పంచాయతీ పరిపాలన, ఫ్రెండ్లీ విమెన్ , గ్రౌండ్ వాటర్ స్టోరేజ్ కల్పన కు పెద్ద పీట వేస్తూ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృఎద్ధి కి పాటుపడాలన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల జరిగే అభివృఎద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలబడాలన్నారు. పలు ఎన్జీవో లతో కలిసి నాలుగు నియోజకవర్గాల్లో శానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే పంపిణీ చేసేందుకు ఏర్పాటు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన జీడీపీ లక్ష్యం 15శాతం వృఎద్ధి సాధించటానికి కృఎషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా పెంచుకున్న అవగాహనతో గ్రామాలకు కావలసిన సౌకర్యాలు,వనరులపై నివేదికలు తయారు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా జిల్లా అభివృఎద్ధి కోసం ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా సీ.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని పీ.హెచ్.సి ల అభివృఎద్ధి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 194 ప్రభుత్వ పాఠశాల మైదనాల ఆధునీకరించి...లాంగ్ జంప్ పిట్స్ సిద్ధం చేయించటం తోపాటు, విద్యార్థుల ఆడుకునేందుకు 8 రకాల క్రీడా పరికారాలతో కూడిన స్పోర్ట్స్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్, సి.ఐ.ఎ.టి.ఎస్.జె సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్, సి.పి.ఆర్.డి.పి అండ్ ఎస్.ఎస్.డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, సి.ఐ.ఎ.టి.ఎస్.జె అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సి. ఖతిరేసన్, ప్రాజెక్ట్ టీమ్ లీడర్ దిలీప్ కుమార్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.ఆర్.రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్ పార్థ ప్రతీమ్ సాహు, అసోసియేట్ ప్రొఫెసర్ అనురాధ పల్లా, ఎన్.ఐ.ఆర్.డి అధికారి మురళీకృఎష్ణ, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్స్ సొంగా సంజయ్ వర్మ, జి.వి.నరసింహారావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# వైసీపీ మున్సిపల్ ఇంజనీర్ల పెత్తనం

● 123 మున్సిపాలిటీలలో శాసిస్తున్న వైనం ● గత ప్రభుత్వ అవినీతి మళ్లీ పునరావృతం ● ఈఎన్సీ కార్యాలయం అడ్డాగా డిప్యూటీ ఈఎన్ సీ సాకారంపై అనుమానాలు ● అన్నీ తెలిసినా మౌనంగా మంత్రి నారాయణ ● చక్రం తిప్పుతున్న అర్హత లేని పబ్లిక్ హెల్త్ ఇంచార్జ్ ఎస్ఈలు ● పోస్టింగు లేకా గాలిలో ఎందరో సీనియర్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు ● ప్రశ్నార్థకంగా మారిన మున్సిపాలిటీ ప్రాంతాల అభివృద్ధి



ఏపీ క్రైమ్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: అప్పటి ప్రభుత్వంలో ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందించిన అవినీతి, అక్రమాలు హద్దు అదుపు లేకుండా చేశారు. సామాన్యులు ఏ ప్రభుత్వ కార్యాలయం మెట్లు ఎక్కిన లంచం ఇవ్వనిదే పని జరగని పరిస్థితి. ఫలితం ప్రజలు కసితో సంక్షేమ పథకాల లబ్ధిని పక్కనపెట్టి కూటమి ప్రభుత్వానికి గంప గుర్తుగా ఓటేశారు. ప్రభుత్వం మారాక కూటమి ప్రభుత్వం వస్తే ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయని అటు అధికారులే కాదు ప్రజలు కూడా ఆశించారు. అయితే వారు ఆశించింది ఒకటి అయితే ప్రస్తుతం జరుగుతోంది మరొకటి అన్నట్టుగా తయారైంది. కూటమి ప్రభుత్వంలోని కొందరు ప్రజాప్రతినిధులకు వైసీపీ ప్రభుత్వంలోని అధికారులతో ఉన్న సత్సంబంధాల కారణంగా గత ప్రభుత్వంలో చేసిన అవినీతి మళ్లీ పునరావృఎతమవుతుందని స్పష్టంగా కనిపిస్తుంది. అందుకు ఉదాహరణకు మచ్చుకి ఒకటి తీసుకుంటే... అందులో ఒకటే కూటమి ప్రభుత్వంలో వైసిపి మున్సిపల్ ఇంజనీర్లు పెత్తనం. రాష్ట్రం అభివృఎద్ధి చెందాలంటే అందులో ముఖ్యంగా అభివృఎద్ధి చెందాల్సింది మున్సిపాలిటీలు. అలాంటి మునిసిపాలిటీలలో ఇప్పటికీ ఎన్ని మున్సిపాలిటీలు ఉంటే ( దాదావు 123)అన్ని మున్సిపాలిటీలలోనూ గత వైసీపీ ప్రభుత్వం లో పనిచేసిన ఇంజనీర్లే అదే ప్రాంతంలో అదే చోట ఎలాంటి బదిలీ లేకుండా ప్రభుత్వం మారిన నేటికీ కొనసాగుతూ ఉండడం విశేషం. ఆ ఇంజనీర్ల జిల్లా మారకుండా తరస్థాయిలో అవినీతి చేస్తూ, భారీగా ఆస్తులు పోగుచేసుకుని ఇప్పటికీ అదే ప్రాంతాల్లో ఉండడం విశేషం. ప్రతి మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి దాపరించింది. అర్హత ఉండి పోస్టింగ్ ఇవ్వాల్సిన సీనియర్ సుపరింటెండెంట్ ఇంజనీర్లకు( ఎస్ ఈ లకు ) సైతం సరైన స్థానంలో పోస్టింగ్ ఇవ్వకుండా వారి కన్నా తక్కువ స్థానంలో ఉన్న ఈఈల కు ఎస్ ఈ ఇన్చార్జిలుగా పెద్దపెట్టవేసి కొనసాగిస్తూ ఉండడం వెనుక డిప్యూటీ ఇయన్సి బ్రహ్మాజీ హస్తం స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఈయన తన ఆనంగు శిష్యులను ఏర్పాటు చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ లను ఏర్పాటు చేసుకొని తన పెత్తనం కొనసాగిస్తున్నారని తెలిసింది. అందులో ఒకటే రాయలసీమ ప్రాంతం చెందిన అనంతవురం పబ్లిక్ హెల్త్ కార్యాలయం. ఇక్కడ ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఇంజనీర్ గా సుపరింటెండెంట్ ఇంజనీర్ గా నియమించారు. ఈయన కన్నా ఎందరో సీనియర్ ఎస్ ఈ లు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన వారు ఉన్నప్పటికీ వారందరికీ పోస్టులు ఇవ్వకుండా ఈయన రక్త బంధువైన రామ్మోహన్ రెడ్డికి ఇవ్వడం వెనుక ఆంతర్యం నేటికీ పలువురు ఇంజనీర్ కు అవగతం కావడం లేదు. అదేవిధంగా పలు మున్సిపాలిటీలలో గత వైసిపి ప్రభుత్వం లో కొనసాగిన ఇంజనీర్లనే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోను కొనసాగించడంపై తారస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీని వెనక అదే శాఖకు చెందిన మంత్రి నారాయణ హస్తం తో పాటు, ఈఎన్ సి , ఇటీవల వచ్చిన డిఎంఏ కీలకంగా వ్యవహరిస్తున్నారు అని తెలిసింది. మరి ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

## దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత




న్యూఢిల్లీ : ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృఎద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింవులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృఎష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు.

## ఎన్టీఆర్‌ను వెండితెరకు పరిచయం చేసి

# కృష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారు



విజయవాడ: పాత తరం నటి, నిర్మాత కృఎష్ణవేణి కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తెలుగు చలన చితర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింవు పొందిన కృఎష్ణవేణి గారు తుదిశ్వాస విడిచారని తెలిసి చింతించానని వెల్లడించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా కృఎష్ణవేణి గారు బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ ను, ఘంటసాలను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేయడం ద్వారా కృఎష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కృఎష్ణవేణి గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వివరించారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై

# ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన




ఏపీలో గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ల నియామకాలు జరిపిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేయడంతో, ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వంలోని ఇతర శాఖల్లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మూడు కేటగిరీల కింద సచివాలయాలకు కేటాయించిన ఉద్యోగులు పోను, ఇంకా 40 వేల మంది ఉద్యోగులు మిగిలినట్టు తెలుస్తోంది. వారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి తీసుకునేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా... ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో, రేవు (ఫిబ్రవరి 17) మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం కానున్నారు. ఆయా సంఘాల నుంచి వినతులు, సూచనలు స్వీకరించనున్నారు. దీనిపై నివేదిక రూపొందించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటన ఉంటుంది.

# నకళ్లలో నకిలీ స్టాంపుల మూలాలు




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; అన్నమయ్య జిల్లో రెవెన్యూ డిపార్ట్మెంటుకు సంబంధించిన వైట్ కాలర్ నేరాలకు రెండు దశాబ్దాల క్రితమే వునాదులు పడ్డాయి. అవి వేసినవాడు నకిలీ స్టాంవుల కుంభకోణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తానికి ఇన్చార్జి గా వ్యవహరించాడని ఆరోపణలు ఎదుర్కొన్న రాజంపేట ప్రాంతానికి చెందిన ఓ రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి. రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగం చేసిన ఆయన ఆ రోజుల్లోనే నకిలీ స్టాంవులు ఉపయోగించి రాజంపేట ప్రాంతంలో భూకబ్జాలకు పాల్పడ్డాడు. ప్రభుత్వ ఆస్తులు, దెబ్బతిని పోయిన పెద్ద కుటుంబాల ఆస్తులకు 1950లలోనే విక్రయాలు జరిగినట్లు నకిలీ స్టాంవుల్లో రాసుకుని సొంతం చేసుకున్నాడు. ఈ రకంగా ఈ ప్రాంతంలో ఉన్న వెంకటగిరి రాజావారి ఆస్తులు కూడా కొట్టేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ భూకబ్జా లు బయట పడకుండా ఉండేందుకుగానూ నకిలీ స్టాంవులతో తాను కొట్టేసిన ఆస్తులకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నకళ్లు కూడా వచ్చేలా కొత్తగా రికార్డులు రాయించి ఆఫీసులో పెట్టాడు. ఆర్.హెచ్. కూడా డమ్మీది పెట్టించాడు. పాత రెవెన్యూ రికార్డులను కూడా ఎత్తి రాయించాడు. ఒరిజినల్ రికార్డును సీసీఎల్ఏలో కూడా లేకుండా చేశాడు. అయితే 2005లో వచ్చిన సమాచార హక్కు చట్టం ద్వారా కొందరు డాక్యుమెంట్ రికార్డులను తనిఖీ చేయడంతో ఈ బాగోతం బయటపడింది. 1950 జూలై 18న రిజిష్టరైనట్లున్న ఒక నకలుపై బాధితులకు అనుమానం వచ్చింది. సమాచార హక్కు చట్టం కింద పట్టుబట్టి డాక్యుమెంట్ రిజిస్టరు చూశారు. డాక్యుమెంట్ నెంబర్లు వరుసగా లేవు. ఆ విషయం అడిగితే అప్పట్లో రోజూ మూడు రిజిష్టర్లు రాసేవారని, అవన్నీ మీకెందుకు మీది ఉంది కదా అని దబాయించారు. బాధితులు పట్టుబట్టి మూడు రికార్డులూ చూశారు. 1950 జూలై 18న ఒకేరోజు 17 డాక్యుమెంట్లు రిజిష్టరైనట్లు చూసి అవాక్కయ్యారు. రికార్డులు కూడా కొత్తగా ఉండటం చూసి లాడ్జిల్లో లాగా ఇక్కడ కూడా రెండు రకాల రికార్డులు మెయింటైన్ చేస్తున్నారని నిర్ధారించుకుని చేసేదిలేక మిన్నకుండిపోయారు.

**తాళ్లపాక రికార్డులు వెలికితీస్తే చాలు :** డాట్ ల్యాండ్స్ రికార్డుల్లో పడేసిన తాళ్లపాక పాత రికార్డులను వెలికితీసి ఆ గ్రామ చెరువు భూములను పరిశీలిస్తే ఈ కుంభకోణం ఏ స్థాయిలో జరిగిందో ఇట్టే తెలిసిపోతుంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో ఒక పదం తప్పున్నా దాని చెల్లుబాటు ప్రశ్నార్థకమే అవుతుంది. అలాంటిది వేలాది నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి ఆఫీసులో చొప్పించడం అంటే వ్యవస్థలు ఎంతగా దిగజారిపోయాయో చెప్పనవసరమే లేదు. వ్యవస్థలు దిగజారిపోయాయని విచారం వ్యక్తం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఈ జుగుప్సాకరమైన దిగజారుడుతనం పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే!.



# రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులమేంటీ..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) వరంగల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడువుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. కులగణనకు బీజేపీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. అప్పుడు తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి లేని విషయాలను కల్పించుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరువేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంతడ్డి మాట్లాడితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ దృష్టి మరల్చినంత మాత్రాన ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు.

## అధికారులు
# ఏసీ గదులు వీడండి

### పేదల కోసం సేవ చేసే గుణం ఉండాలి : సీఎం రేవంత్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అధికారులు ఎంత నిబద్ధత చూపితే పథకాలు అంత విజయవంతమవుతాయని ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి– మెమైర్ ఆఫ్ ఏ సివిల్ సర్వెంట్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్లోని బేగంపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం రేవంతడ్డి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ఎంత తిరిగితే అంత మంచిదన్నారు. కానీ, ఇప్పటి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లేందుకు సుముఖంగా లేరని, ఏసీ గదుల వీడేందుకు ఇష్టపడట్లేదని వ్యాఖ్యానించారు. నిబద్ధత కలిగిన అధికారులను గుర్తించి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాలకులు ఎన్ని పాలసీలు చేసినా.. అమలు చేసేది అధికారులే. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన వారిని ప్రజలూ గుర్తుంచుకుంటారు. మనకున్న జ్ఞానం, అధికారం పేదలకు ఉపయోగపడాలి అని సీఎం అన్నారు. సీఎస్ శాంతి కుమారి, పలువురు ఉన్నతాధికారులు పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు.

# గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు

● స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలి ● బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి శిక్షణ ఇవ్వాలి ● త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్కేబీ ప్లానింగ్ ఫలితాలు ● ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థల సంస్కరణకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలు సమస్యలతో సతమతం అవుతున్న గురుకుల విద్యాసంస్థల్లోని మౌలిక సదుపాయాల కల్పనలకు నడుం బిగించింది. దీనిలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొన్నం తాజాగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టాలని, స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. 2025–26 బడ్జెట్ ప్రతిపాదనలపై తాజాగా సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటారు. ఈ నేపథ్యంలో వారందరికీ ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని అధికారులకు తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్ను అనుసరించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైనా దృష్టి సారించాలని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల భవనాలకు అవసరైన మరమ్మతులు, కిటికీలు, ప్రధాన ద్వారాలకు దోమతెరల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని, అలాగే అద్దె భవనాల బకాయిలు కూడా వెంటనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఆస్తులు, నిర్వహణ, ఆదాయ వనరులపై, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, వాటికి ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి తదితర అంశాలపై చర్చించారు. జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 ప్రాథమిక కీ విడుదల త్వరలో ఫలితాలు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీ ఆర్క్, బీ ప్లానింగ్ ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్–1 పేపర్ 2ఏ, 2బి ప్రాథమిక కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెలువడింది. ఈ మేరకు ఎన్టీఏ ప్రకటన విడుదల చేసింది. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఫిబ్రవరి 15 నుంచి 16వ తేదీ వరకు అభ్యంతరాలను ఆన్లైన్ ద్వారా తెలుపవచ్చని అన్నారు. కాగా జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 జనవరి 30వ తేదీన జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా జేఈఈ (మెయిన్) తుది ఫలితాలు విడుదలైనాయి. త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ ఫలితాలు కూడా వెల్లడికానున్నాయి.

# బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి విస్తరణ



● పీడియాట్రిక్ ఐసీయూ, వార్డు ప్రారంభం ● చిన్నారుల కోసం ప్రత్యేకంగా సహాయ నిధి ● త్వరలో ఏపీలోనూ ఆస్పత్రి నిర్మాణం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పెరుగుతున్న క్యాన్సర్ రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని విస్తరిస్తున్నామని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో ఆస్పత్రి నిర్మాణం ప్రారంభిస్తామని ఆ ఆస్పత్రి, రీసెర్చి ఇన్స్టిట్యూట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజును పురస్కరించుకుని శనివారం ఆస్పత్రిలో కొత్త పీడియాట్రిక్ ఐసీయూ, వార్డును, క్యాన్సర్తో పోరాడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేక సహాయ నిధిని ప్రారంభించారు. ఈ నిధి ద్వారా పేద కుటుంబాల చిన్నారుల చికిత్సకు ఆర్థిక సహాయం అందించనున్నారు. దాతలు ఈ నిధికి తోడ్పాటు అందించాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డును ప్రస్తుతం 120 పడకలకు విస్తరించామని చెప్పారు. సాధారణ కీమోథెరపీ నుంచి అత్యాధునిక బీఎంటీ చికిత్స వరకూ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. క్యాన్సర్తో పోరాడుతున్న చిన్నారులకు దాదాపు 200పైగా బీఎంటీ చికిత్సలు అందించామని, ఇది దేశంలోనే అత్యధికమని తెలిపారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు బాలకృష్ణ బహుమతులు అందజేశారు.



# ప్రజాసేవకు మించిన తృప్తి లేదు

● ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజావాణికి అధికారులను పిలవలేదు ● మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా బాధ్యతలు మోస్తూనే నల్లగొండ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నా ● ఆర్ ఆర్ ఆర్ హైదరాబాదు రూపురేఖలు మార్చేస్తుంది ● రెండు సంవత్సరాల లోపే శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి ● నల్గొండ ప్రజలకు నా శుభాకాంక్షలు ● అంగడిపేట నుంచి నడుస్తున్న టర్నల్ బోరింగ్ మిషన్ 840 మీటర్ల సొరంగాన్ని తవ్వడం జరిగింది ● మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రిగా ఎంత బిజీగా ఉన్నప్పటికి నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తానని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.ఆర్థిక ఇబ్బందులతో కాలేజీ ఫీజులు కట్టలేక, ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చినవారికి మానవత్వంతో వారి సమస్యలు పరిష్కరించి.. వారి మోముల్లో సంతోషం నింపారు. రాష్ట్ర కెబినేట్ మంత్రిగా రాష్ట్రవ్యాప్త బాధ్యతలతో ఈ మధ్య ప్రజావాణి కార్యక్రమం కొంత ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రజావాణి కార్యక్రమానికి అధికారులను ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన రాష్ట్ర రోడ్ల, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. హైదరాబాద్ చుట్టూరా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్ర ప్రగతి మరో మెట్టు ఎక్కుతుందని ఆయన అన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు పనులకు ఉత్తర భాగానికి టెండర్లు పిలిచామని, దక్షిణ భాగానికి సంబంధించి డీపీఆర్ కు టెండర్లు పిలవడం జరిగిందన్న మంత్రి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం దానికి దగ్గర్లోనే రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్, ఫైనాన్స్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అదే విధంగా నగరం నుంచి శంషాబాద్ సఎయిర్ పోర్ట్ కు 13 కిలోమీటర్ల పొడవైన పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ కట్టిన తర్వాత హైదరాబాద్ కు మల్టీనేషన్ కంపెనీలు వచ్చాయని పేర్కొన్నారు. బెంగళూరులో ఎయిర్ పోర్టు నుంచి ఐటీ కంపెనీలకు వెళ్లాలంటే ట్రాఫిక్ వలన రెండు మూడు గంటల సమయం పడుతుందని తెలిపిన మంత్రి. హైదరాబాదులో అలాంటి సమస్య తలెత్తకుండా.. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం టన్నెల్, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్,కేటీఆర్ లతో పాటు కొంతమంది కులగణలో పాల్గొనకపోవడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. రాష్ట్ర పౌరులుగా అందరూ సర్వేలో పాల్గొనాలని హితవు పలికారు. నల్లగొండ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని పేర్కొన్నారు. అన్ని రంగాలలో నల్లగొండలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

● రచయిత నందిని సిధారెడ్డి
● మార్నింగ్ వాక్ ప్రచారానికి విశేష స్పందన




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ అశోక్ కుమార్ గెలువుకు తమ వంతు సహకారాన్ని అందజేస్తామని ప్రకటించిన మాజీ తెలుగు అకాడమి చైర్మన్ నందిని సిధారెడ్డి , డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, ఎస్డీఫ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీహరి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.యాదగిరి , టీపిటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్ , మరియు టీపీటీఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. అజీజ్ , నందిని భగవాన్ రెడ్డి ,ఎల్లం, మంజీరా రచయిత సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధంకి యాదగిరి, మోడల్ స్కూల్ నాయకులు నాగరాజు, నాయకులు పోర్ల మల్లయ్య, టీ .శివలింగం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. వై.అశోక్ కుమార్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, ఈరోజు ఉదయం 6 గంటలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ గారి ఆధ్వర్యంలో ఉదయం వాకర్ అసోసియేషన్స్ టీ క్యాంటీన్లలో ప్రచారం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిష్టన్న, అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యకుమార్, జిల్లా కార్యదర్శులు విలాస్ రావు, గౌస్ మొయినుద్దీన్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొనడం జరిగినది.

# మూడేళ్లలో 30వేల మందికి ఉద్యోగాలు

● తెలంగాణ యువత కోసం మంత్రి శ్రీధర్ బాబు చొరవ
● బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక కోర్సు
● ఏటా 10వేల మంది బీటెక్, డిగ్రీ పట్టభద్రులకు శిక్షణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బీటెక్ పట్టభద్రులకు ప్రారంభించిన బీఎఫ్ఎస్ఐ – స్కిల్లింగ్ కోర్సుకు విశేష స్పందన లభిస్తోంది. ఆదివారం నిర్వహ అర్హత పరీక్ష జరిగింది. వీరిలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ ఏడాది జూలై వరకు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో శిక్షణ ఇస్తారు. అనంతరం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ)కు సంబంధించిన హైదరాబాద్ లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో ప్లేస్ మెంట్స్ కల్పిస్తారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి, తెలంగాణను నైపుణ్యం కలిగిన మానవ వనరులకు చిరునామాగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టారు. పరిశ్రమల అవసరాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ.. అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను తెలంగాణ యువతకు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ లో జీసీసీలను ప్రారంభించేందుకు దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ముఖ్యంగా బీఎఫ్ఎస్ఐ రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతోంది. వీటిల్లో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇప్పించాలని మంత్రి శ్రీధర్ బాబు సంకల్పించారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో అనుభవమున్న దేశీయ, యూఎస్ఏ, సింగపూర్ నిపుణులు, జీసీసీల నిర్వాహకులను సంప్రదించారు. వారి సూచనలు సలహాలతో బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక కోర్సును స్కిల్ యూనివర్సిటీలో అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఏటా 10వేల మందికి శిక్షణ ఇస్తారు. వీరిలో 5వేల మంది ఇంజినీరింగ్, మరో 5వేల మంది డిగ్రీ పట్టభద్రులుంటారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో ఉద్యోగాలు ఇస్తారు. అంటే.. రానున్న మూడేళ్లలో 30వేల మంది తెలంగాణ యువతకు ఈ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. గతేడాది సెప్టెంబర్ లో మొదటి బ్యాచ్ ప్రారంభమయ్యింది. దీని నిర్వహణకయ్యే ఖర్చును ఎక్విప్, బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం భరిస్తుంది. విద్యార్థులు స్వల్ప అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే చాలు . సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాల కోసం అభ్యర్థుల నుంచి ఒక్కసారి రూ.5వేలు వసూలు చేస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్ లను విజయవంతంగా పూర్తి చేసినట్లు కోర్సు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం మూడో బ్యాచ్ కోసం అర్హత పరీక్షలను నిర్వహించారు. ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్ను తరచూ సందర్శించాలని కోరారు.

# మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్లలో జోరుగా సర్వే పనులు

● ఈ నెలాఖరుకల్లా పూర్తి కానున్న ట్రాఫిక్ సర్వే, భూ సామర్థ్య పరీక్షలు ● మెట్రో రైల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జేబీఎస్ నుండి మేడ్చల్ (24 కి.మీ); జేబీఎస్ నుండి శామీర్ పేట్ (21 కి.మీ) మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని అవి ట్రాఫిక్ సర్వే; భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్); మరియు పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్) అని ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్ లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు పరిశీలిస్తామని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్షాలు, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభూతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు, భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తామని అన్నారు. సామాన్యంగా ప్రతి అర కిలోమీటర్ కి ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోందని, ఒక్కొక్క బోర్ హోల్ ను ఏభై నుండి వంద అడుగుల లోతు వరకు డ్రిల్లింగ్ చేసి, ఏ స్థాయిలో భూమి గట్టి తనంగానీ లేదా రాతి పొరలు తగులుతాయో పరిశీలిస్తామని మెట్రో ఎండీ చెప్పారు. ఇప్పటికే హెచ్ఎండీఏ వారు, జాతీయ రహదారుల సంస్థ వారు కొన్ని భూ సామర్థ్య అధ్యయనాలు చేపట్టడం వల్ల, ఇప్పుడు మెట్రో సంస్థ వారు జేబీఎస్ – మేడ్చల్ మార్గంలో 25 చోట్ల, జేబీఎస్ – శామీర్ పేట్ మార్గంలో 19 చోట్ల ఈ భూసామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

వీటిలో మేడ్చల్ మార్గంలో 14 చోట్ల, శామీర్ పేట్ మార్గంలో 11 చోట్ల ఇప్పటికే పరీక్షలు పూర్తయ్యాయని ఈ నెలాఖరులోగా మొత్తం అన్ని జాగాల్లో ఈ పరీక్షలు పూర్తవుతాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రయాణించే విధంగా ఈ మెట్రో కారిడార్లను నిర్మించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈ అధ్యయనాలు అన్నీ పూర్తి చేసి మర్చి నెలాఖరుకు శంషాబాద్ విమానాశ్రయం – ఫ్యూచర్ సిటీ మార్గంతో సహా ఈ మూడు మెట్రో మార్గాల డీపీఆర్ లను సంపూర్ణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి సమర్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత డీపీఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

# నిమ్స్‌లో పిల్లలకు ప్రత్యేక క్యాన్సర్ విభాగం

### 20 పడకలతో ఏర్పాటు : నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్యాన్సర్తో బాధపడుతు న్న పిల్లలకు మెరుగైన చికిత్స అందించడానికి నిమ్సో ప్రత్యేక విభాగం ఏర్పా టు చేయబోతున్నామని ఆ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి తెలిపారు. అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం (ఐసీసీడీ) సందర్భంగా శనివారం నిమ్స్ లో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ ప్రారంభించారు. బీరప్ప మాట్లాడుతూ పిల్లల కోసం 20 పడకలతో ఈ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిమ్స్ అంకాలజీ విభాగం అధిపతి డాక్టర్ సదాశివుడు గుండేటి మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో బోన్మారో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ పండ్ ద్వారా కూడా పిల్లలకు క్యాన్సర్ చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. నిమ్స్ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంత్వీర్ జీ యుప్పిన్, ఐఏపీ జంట నగరాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ జీవీఎల్ఎన్ చారి, నిలోఫర్ ఆస్పత్రి ప్రొఫెసర్ విజయ్కుమార్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ (ఐఏపీ) ప్రతినిధులు, నిలోఫర్, గాంధీ, కాకతీయ వైద్య కళాశాలలు, బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి చెందిన విభాగాల అధిపతులు, వైద్యులు పాల్గొన్నారు.

# సామాజిక శ్రామిక వర్గాలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

● రాష్ట్ర ప్రయోజనాల కోసం పదవులకు రాజీనామా చేయాలి
● బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్




పాలమూరు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, బడ్జెట్ కేటాయింపుల్లో దళిత, గిరిజన, మైనార్టీ వంటి అన్ని సామాజిక తరగతులు, శ్రామిక వర్గాలను విస్మరించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ – వివిధ రంగాలపై ప్రభావం అంశంపై ఏర్పాటుచేసిన సెమినార్ సందర్భంగా మీడియా సమావేశం లో మాట్లాడారు. రాష్ట్ర అవసరాలకు సరిపడ బడ్జెట్ కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం తో పాటు ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పలు పార్టీలు విజ్ఞప్తిని పట్టించుకోలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్, హైదరాబాద్ మూసి నిర్మాణం కోసం నిధులు ప్రతిపాదనలేదన్నారు. పెరిగిన జనాభా కు అనుగుణంగా మెట్రో రైల్ నిర్మాణానికి నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో పదివేల పరిశ్రమలు మూతపడ్డాయని, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు కేంద్ర స్పందన లేదన్నారు. రైతులకు సబ్సిడీ తగ్గించిందని, ఉపాధి కూలీలకు 3 లక్షల కోట్లు అవసరం ఉంటే 85 వేల కోట్ల కేటాయించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోలేదని, మైనార్టీ సంక్షేమానికి గతంలో నిధులు కేటాయించి ఖర్చు చేయక పోగా, ఈ ఏడాది భారీ కోత విధించిందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం జరిగేలా బడ్జెట్ ప్రతిపాదనలు సవరించాలని డిమాండ్ చేశారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు కేటాయించేలా చూడాలని లేదంటే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎంపీ డీకే అరుణ జిల్లా సమస్యల పట్ల పార్లమెంటులో చర్చించాలని కోరారు. లేదంటే స్థానిక సంస్థల్లో బిజెపికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. మనువాద రాజకీయాలతో దేశ సంపదను దోచిపెడుతున్న, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 18,19 తేదీల్లో గ్రామ, మండల, జిల్లా, పట్టణ స్థాయిలో రాష్ట్రవ్యాప్త నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి ఏ రాములు, కార్యదర్శివర్గ సభ్యులు కిల్లె గోపాల్, కురుమూర్తి,పద్మ పాల్గొన్నారు.

# పరిహారం ఇచ్చాకే ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు మొదలుపెట్టాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదండాపూర్ రైతుల దీక్షలకు ఎంపీ డీకే అరుణ సంఘీభావం తెలిపారు. పరిహారం కోసం రైతులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించిన పాలమూరు ఎంపీ డీకే అరుణ రైతుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణతో తమ గోడు వెళ్ళబోసుకున్న ఉదండాపూర్ భూ నిర్వాసిత రైతులు. పరిహారం అడిగితే బెదిరిస్తున్నారు వేదిస్తున్నారున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని అమాయకులను కేటుగాళ్లు నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ బురిడీ కొట్టించారు. మొబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫోంజి స్కీమ్స్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మొబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. వారి మాటలు నమ్మిన 6,979 మంది ఏకంగా రూ.1,700 కోట్ల డిపాజిట్లు చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. తమ నగదును ఎలాగైనా తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 17 ఫిబ్రవరి 2025

suryaeditpage@gmail.com

## అందమైన నడిరేయి



అందమైన నడిరేయి
ఆమె హాయిగా నిదురపోతోంది
నే కొంచెం కదిలినా
ఆ నిదుర పోతుంది
కుంచెని రంగుల్లో ముంచి
ఆమె కలలకు అద్దుతున్నాను
ఇప్పుడామె చిరునవ్వు నావలో
విహరిస్తోంది
అలసి ఏ వేకువనో కునుకు తీశాను
మెలకువ వచ్చిన వేళ చూశానా!
రంగులంటిన నా చేతి వేళ్లను
తడి ముద్దులతో తుడుస్తోంది
నేనిప్పుడు కళ్లు తెరవకనే
కాలాన్ని కవిత్వం గా మార్చివెయ్యాలి

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.,**
**9440836931.**

## నువ్వూ - నేను



నీ దగ్గరున్నంత వరకే
ఏ విషయమైనా రహస్యం
నీ పెదవి దాటి మరో
చెవిన చేరిన తక్షణం
ప్రతి పదం హాస్యమే..
నీ.. నా.. జీవితాలలో
ప్రతి క్షణం విలువైనది
విలువలు కోల్పోయి
వలువల్లా చీల్చుకు తినే
బండరాయంటి గుండెల
మధ్యలో బ్రతుకీడుస్తున్నాం
నువ్వూ - నేను నవ్వుకుంటూ
నమ్మకంగా సాగిపోవాలే తప్ప
నువ్వెంతంటే నేనెంతని
నిత్యం ఘర్షణలతో ప్రాముఖ్యమైన
సమయాన్ని సామర్థ్యాన్ని
వృధా చేసుకోకూడదు
వికృత చేష్టలతో
ప్రకృతి ప్రకోపించేలా
అకృత్యాలకు పాల్పడుతూ
అనునిత్యం నలిగిపోతూ
ఆవేదనలతో కృంగిపోతూ
మానవత్వాన్ని మింగేయొద్దు

**వాసి జ్యోత్స్న**
**9866843005**

## పెద్ద మనుషులు



పిట్టల
చప్పుడులా
ఇంటి లోగిలి నుండి
నవ్వుల గుడు గంటలు మోగాలి!
కూడలిలో నిరసనల హోరుకాదు
మానవతా సందేశమిచ్చే మానవహారాలు మె-
రవాలి!
నాలుగు దిక్కులా బారికేడ్లు
పోలీసు పహారా కాదు
గూడంటే శాంతి సందేశం పరిమళమై
నిండాలి
కూలుతున్న గుడిసెలు కాదు
బస్తీ ఐనా భరోసాగా బతికే జీవనం కావాలి
అల్లరిమూకల కదలికలు కాదు
దేశమంతా ఐక్యమై జాతీయత విరియాలి
దేశాలపై
బాంబులు వేసే ఉక్రోషాలు కాదు
సామరస్యం విరిసే మనసులు రావాలి
ఇప్పుడు విధ్వంసం కాదు
మనుషుల్ని మనసుల్ని కలిపే
పెద్ద మనుషులు కావాలి

**తంగళ్లపల్లి కనకా చారి**
**8790874028**

## ఆమె బ్రహ్మ చెక్కిన శిల్పం



ఆమె ఆషాడ మాసం మెరుపులా మెరిసి
నన్ను సుడి గాలిలా చుట్టేసింది
ఆమె మేఘంలా కమ్మేసి
నన్ను వర్షపు చినుకులా తాకింది
ఆమె నడువంపు నయాగారాల తోటి
నా కళ్ళను నిటారుగా నిలిపేసింది
ఆమె కోర చూపుల తోటి ఓరగా చూస్తుంటే
నా.మనసులో అలజడి సునామి
ఉవ్వెత్తున ఉప్పెన లా ఉప్పొంగింది
ఆమె పలుచని నవ్వుల జడి వానలో
నేను రోజూ తడిసి ముద్దవుతున్నాను
ఆమె మోనాలిసా చెల్లెలో లేక
అప్సరసకు అక్కనో తెలియడం లేదు
ఇంద్ర లోకం నుండి దిగి వచ్చిన దేవకన్యనో
లేక సముద్ర గర్భం నుండి పుట్టుకొచ్చిన
సొరచేపనో అసలు తెలియడం లేదు
ఆమె పుడమి పొత్తిల్ల నండి పుట్టిన అసలైన
పుత్తడి బొమ్మ
ఆమె బ్రహ్మ జాగ్రత్త గా చెక్కిన అరుదైన
అందమ్మైన శిల్పం
ఆమె నాతోటి ఏడడుగులు నడిస్తే
నా లైఫంతా రోజూ రంగుల రంగో లే
ఆమె తోడుంటే జిందగీ మొత్తం ఇంద్రధనస్సే
ఆమె కలిసొస్తే కలకాలం ఒయాసిస్సే

**తాటిపాముల రమేశ్**
**7981566031**

## జీవన సౌందర్యం..!!



ప్రతి క్షణం రాలిపోతూ
మరలా జ్వలిస్తూ
నన్ను నేను సముదాయిస్తూ
అస్తిత్వం కోసం నిత్యం పోరాడుతా..
స్మృతులన్నీ విత్తనాలై
మట్టిబెడ్డల పైన మొలుస్తుంటే
జీవితాన్ని తలుస్తూ
తోటలో పువ్వులా వికసిస్తా..
వెన్నెల తోటలో విహరిస్తూ
వనంలో రెక్కలు రాలుస్తూ
తూనీగనై సంచరిస్తూ
మాధుర్యాన్ని అనుభవిస్తా..
జీవన సౌందర్యం
సుందర దృశ్యంగా కనిపిస్తే
సౌందర్యపు మధువును స్వీకరిస్తూ
నింగిలో చుక్కల్లా విహరిస్తా..
మత్తెక్కిన కన్నులతో
మదపుట్టేనుగులా ఘీకరిస్తూ
సమాజంలో నడుస్తూ
కామపు వర్షములో తడుస్తా..
చైతన్యాన్ని రగిలించి
రుధిరం ధరించి
కన్నీళ్లను తుడిచేందుకు
విప్లవ గీతమై ఆలపిస్తా..
పిడికిలికి అక్షరమై
బడుగుకు గొడుగులా ఉంటూ
ప్రతిక్షణం కదులుతూ
కావ్యంగా కనిపిస్తా..
యుద్ధమేఘాల మధ్య
శాంతి దూతనై కనిపిస్తూ
అక్షరాయుధాలతో
కపోతమై విహరిస్తా..
ఆనందాన్ని విషాదాన్ని
సమపాళ్లలో అనుభవిస్తూ
కాలముతో సంచరిస్తూ
జీవిత కథను రాస్తా..

**కొప్పుల ప్రసాద్**
**9885066235**

# బ్రహ్మ నారదుడికి వివరించిన భగవన్మాయ



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

నారదుడు తన తండ్రి అయిన బ్రహ్మ దగ్గరకు వచ్చి "భగవన్మాయ" గురించి అడిగాడు. శ్రీమహావిష్ణువు తనకు చెప్పిన విధంగా బ్రహ్మ, నారదుడికి తెలియచేశాడు ఇలా: 'భాగవత తత్త్వంలో ఇవన్నీ ఉన్నాయి. ఆ మహాపురాణం పది లక్షణాలతో ఉన్నది. అవి: "సర్గం, విసర్గం, స్థానం, పోషణం, ఊతులు, మన్వంతరాలు, ఈశానుచరితం, నిరోధం, ముక్తి, ఆశ్రయం". మహత్తు, అహంకారం, ఐదు తన్మాత్రలు, ఆకాశం, గాలి, అగ్ని, నీరు, భూమి అనే పంచభూతాలు, ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనస్సు, ప్రపంచం, అంతా భగవంతుడిలో ఉండడాన్ని "సర్గం" అంటారు. బ్రహ్మ విరాట్పురుషుడి నుండి పుట్టి చర-అచర (కదలికగల, కదలలేని) భూత సృష్టి చేయడాన్ని "విసర్గం" అంటారు. వైకుంఠవాసుడి కల్పామ్తపు విజయాన్ని "స్థానం" అంటారు. విష్ణువు తన భక్త జనులను ఆపదలనుండి కాపాడడాన్ని "పోషణం" అంటారు. పరంపరాగత కర్మవాసనలను "ఊతులు" అంటారు'.

'ధర్మాన్ని విస్తృతం చేసి చెప్పడాన్ని "మన్వంతరాలు" అంటారు. పద్మనాభుడి అవతారాలను వచించి, భక్తజనుల వృత్తాంతాన్ని విస్తృతంగా చెప్పేవాటిని "ఈశానుచరితలు" అంటారు. గోవిందుడు ఆదిశేషుడి పాన్పుమీద యోగనిద్రలో మునిగి ఉన్న అవస్థా విశేషాలను పలకడాన్ని "నిరోధం" అంటారు. దీనినే "అవాంతర ప్రళయం" అని కూడా అంటారు. జీవుడు భగవంతుడి కరుణకు పాత్రుడై ఎన్నో జన్మలు ఎత్తుతాడు. చివరకు జీవి హరి రూపు పొందడాన్ని "ముక్తి" అంటారు. ఇవికాక, పుట్టడం, ఉండడం, పోవడం అనేవి ఎక్కడ ప్రకాశిస్తాయో దాన్ని "ఆశ్రయం" అంటారు. ఇదే "పరమాత్మ". ఆధ్యాత్మికం, ఆధిదైవికం, ఆదిభౌతికం అనే ఆత్మతత్త్వం మూడు విధాలు. వీటిల్లో కన్ను మొదలైన గోళాల ద్వారా తెలుసుకోగలిగేది "ఆధ్యాత్మికం". నేత్రం సంరక్షణతో దర్శించేవాడైన జీవుడిని "ఆధిదైవికుడు" అంటారు. ఆధ్యాత్మికం, ఆధిదైవికాలు ఎవరిలో ఉంటాయో అతడు "ఆధిభౌతికుడు". అతడే విరాట్స్వరూపుడు అవుతాడు'.

'విలాసార్థం జగత్తును పుట్టించాలనే సంకల్పం ఆ మహాపురుషుడికి కలిగింది. ఆ ఆలోచనతో బ్రహ్మాండాన్ని చీల్చాడు. మొదలు తన సుఖం కొరకు శుచిగా ఉండే నీళ్లను పుట్టించాడు. ఆ జలరాశిలో పవళించాడు. ఆ విరాట్స్వరూపుడి హృదయాకాశం నుండి ఓజస్సు, సహస్సు, బలం అనే ధర్మాలు పుట్టాయి. సూక్ష్మమైన క్రియాశక్తి వల్ల ప్రాణం పుట్టింది. నోటి నుండి దవడలు, నాలుక మొదలైనవి పుట్టాయి. ముఖం నుండి శోభిల్లి పలుకు తన రూపాన్ని కోరుకుంటుంది. మాట్లాడాలనే సంకల్పం కలుగుతుంది. ఇలా, ముఖం నుండి వాక్కు పుట్టింది. దీనికి దేవత అగ్ని. ఈ రెండింటి కలయికవల్ల సంభాషణం వెలువడింది. నీరు అగ్నికి ప్రతిరోధకం అయింది. మహావాయువు వల్ల ముక్కు పుట్టింది. దీని దేవత వాయువు. దీనికి వాసన పట్టే గుణం ఉంది. తేజస్సు నుండి రెండు కళ్ళు పుట్టాయి. వీటి దేవత సూర్యుడు. భగవతుడి చెవి అనే ఇంద్రియ కారకుడు అయ్యాడు. దీని దేవత దిక్కులు. తరువాయ చర్మం ఏర్పడింది. దాని నుండి రోమాలు పుట్టాయి. వీటి మూలదేవత చెట్లు. వాయువు నుండి చేతులు పుట్టాయి. ఈశ్వరుడి శరీరం నుండి పాదాలు పుట్టాయి. స్త్రీ-పురుష కలయిక వల్ల సంతానం కలిగింది. అదే విధంగా బొడ్డు అనే ద్వారం పుట్టింది. పొట్ట, నాడీ మండలం నిర్మితమయ్యాయి. హృదయం పుట్టింది అలాగే. విరాట్పురుషుడి తనువు నుండి ఏడు ధాతువులు, ఏడు ప్రాణాలు పుట్టాయి. ఇదంతా ఆ పరమేశ్వరుడి స్థూల శరీరం'.

ఈ స్థూల శరీరం, భూమి, నీరు (పంచ భూతాలు, మనస్సు, బుద్ధి) మొదలైన ఎనిమిది ఆవరణలతో చుట్టుకోబడి ఉంటుంది. సంపూర్ణమైన వైభవంతో బ్రహ్మాండాన్ని మించి వెలుగుతుంటుంది. విరాట్పురుషుడి రూపానికి ఆది, అంతం ఉండదు. మనస్సుకు కాని, మాటకు కాని గోచరం కాదు. తేజోవంతమైన ఈ భగవత్ స్వరూపం స్థూల-సూక్ష్మ రూపాలలో మహాపురుషుడి మాయా శక్తి వల్ల ఏర్పడింది. ఈ మాయా ప్రభావాన్ని ఎవరూ అర్థం చేసుకోలేరు. లక్ష్మీపతి బ్రహ్మరూపుడై జగత్సృష్టి చేశాడు. విష్ణు రూపుడై కాపాడాడు. శివుడి రూపంలో సమస్త విశ్వాన్నీ హరింప చేస్తాడు. ఈ విధంగా ధర్మరూపుడై ప్రపంచాన్ని ఏర్పాటు చేశాడు. రక్షించాడు. అణచి వేశాడు. సమస్త రూపాలనూ తానే ధరించాడు. విష్ణు మూర్తి నుండి ఆకాశం, ఆ నింగి నుండి వాయువు, ఆ గాలి నుండి అగ్ని, దాన్నుండి నీరు, నీటి నుండి నేల, ఆ భూమి నుండి అనేక రకాల ప్రాణులు పుట్టాయి. ఈ అన్నిటికీ మూలాధారుడైన వాడు నారాయణుడు. అతడు చిదానంద స్వరూపుడు. అవ్యయుడు. జన్మరహితుడు. అంతం లేనివాడు. ఆద్యంతాలు కానరానివాడు. ఎంత మహానుభావులైనా కూడా ఇలాంటి దైవం నిర్మించిన ఈ సృష్టికి హేతువును, సృష్టి సరణిని గ్రహించలేక పోతున్నారు. ఈ విశ్వమంతా భగవంతుడి స్వరూపమే! సమస్తం ఆయనే! ఆయనే సర్వానికి ప్రభువు. బుద్ధులన్నిటికీ ఆయనే ఉపలక్షణం.

సృష్టికి పూర్వం తనదైన మాయతో తనలోనే లయం అయిన శక్తిని తానే విశ్వగర్భుడై, తానొక్కడే అయి వెలుగుతూ ఉంటాడు. ఆయనకు జన-మరణాలు లేవు. భగవంతుడికి సృష్టి సంకల్పం కలిగేసరికి తానే కార్యం, కారణం, అయి మాయా శక్తిగా పిలవబడుతున్న అవిద్య పుట్టింది. ఆ మాయను తన శక్తిగా ప్రతిష్ట చేసి పరమాత్మ తన కడుపులో నుండి విశ్వాన్ని సృష్టించాడు. తన మాయ వల్ల మహత్తత్త్వాన్ని పుట్టించాడు. ఇది భగవంతుడికి మాత్రమే కనిపిస్తూ, సృష్టి చేయాలనే కోరికతో మరో రూపాన్ని పొందింది. దాంట్లో నుండి క్రమంగా కారణం, కార్యం, కర్త అనే పేర్లతో భేదాలు ఏర్పడి, పంచ భూతాలు, ఇంద్రియాలు, మనస్సు పుట్టాయి. ఆ తరువాత అహంకారం ఏర్పడింది. ఇది సత్త్వరజోస్తమో గుణాలతో కూడి ఉంటుంది.

పంచభూతాలు, పంచేంద్రియాలు, పంచ తన్మాత్రలు వేర్వేరుగా ఉండి సమైక్యం కాలేకపోవడంతో సృష్టి సామర్థ్యం వాటికి చాల లేదు. అందువల్ల దేవతలందరు నారాయణుడిని ప్రార్థించారు. జగత్తును సృష్టించే శక్తిని తమకివ్వమని అడిగారు. విష్ణుమూర్తి కూడా జగత్తును సృష్టించే శక్తి రాకపోవడాన్ని గమనించాడు. అప్పుడు ప్రకృతిలో తన శక్తిని ప్రవేశపెట్టి, 27 తత్త్వాలలో తానూ ప్రవేశించి వాటికి ఏకత్వాన్ని కలిగించాడు. ఆ 27 తత్త్వాలు: పంచభూతాలైన పృథ్వి, జలం, వాయువు, అగ్ని, ఆకాశంబీ పంచకర్మేంద్రియాలైన నోరు, కాళ్లు, చేతులు, మల అవయవం, మూత్ర అవయవంబీ పంచజ్ఞానేంద్రియాలైన కళ్ళు, ముక్కు, చెవులు, నాలుక, చర్మంబీ చతురాంతః కరణాలైన మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారంబీ పురుషుడు, ప్రకృతి, మహత్తు.

ఈ విధంగా జగత్తును నిర్మించడంలో శ్రీహరి ఇందులో పాల్గొన్న అన్నిటికీ పరస్పరం అన్యోన్యతను కలిగించగా తత్త్వ సమూహం అంతా ఆయన విరాట్స్వరూపంగా గోచరించింది. ఈ విరాట్ పురుషుడు బ్రహ్మాండం అనే గర్భ రూపంలో వేల సంవత్సరాలు ఉన్నాడు. దాని నుండే సృష్టి అంతా వచ్చింది. భగవంతుడు సంకల్ప రూపంలో ఉంటాడు. అందువల్ల సృష్టి సమస్తం చైతన్య రూపంలో ఉంటుంది కాని ఇంకా శరీరాలు ఏర్పడవు. క్రమంగా ఆ చైతన్య శక్తికి రూపాలుగా ఏర్పడే స్థితి కలుగుతుంది. అదే కర్మశక్తి. ఈ శక్తి వల్ల అనేక ప్రవృత్తి భేదాలు, దాని నుండి ప్రాణాలు వస్తాయి. ఇన్ని శక్తులు అంతర్గతంగా ఉన్నందున తనెవరో తెలుసుకునే శక్తి కూడా ఏర్పడుతుంది. ఆధ్యాత్మ, ఆదిభూత, ఆధిదైవం అనే మూడు కలిసిన విరాట్ పురుషుడు జీవులకు ఆత్మగా పిలవబడుతుంది. ఈ విధంగా ప్రకటితమైన విరాట్పురుషుడు ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతికమనే భేదాలతో ఉంటాడు.



## శ్రీ మహాభాగవత కథ-23

విరాట్పురుషుడి కొంత భాగం ముఖం కాగా, శ్రీహరి అంశతో అగ్నిదేవుడు అక్కడ స్థావరం ఏర్పరుచుకున్నాడు. ఆ కారణంగా జీవుడు శబ్దాన్ని పలకగలుగుతున్నాడు. కొంత భాగం వేరుగా కన్నులు అయ్యాయి. సూర్యభగవానుడు కన్నులకు అధికారై జీవులకు రూపవిజ్ఞానాన్ని ఇస్తున్నాడు. మరికొంత భాగం చర్మమై వాయువు అక్కడ నిలిచాడు. విరాట్పురుషుడి మరికొంత భాగం వేరై చెవులుగా ఏర్పడింది. ఈశ్వరాంశ అయిన దిక్కులు జీవుడి శ్రవణ ఇంద్రియాన్ని కూడి అతడికి శబ్ద జ్ఞానాన్ని కలిగిస్తున్నాయి. అలాగే ఈశ్వరాంశ అయిన వరుణుడు జీవుడి రసనేంద్రియంగా కనిపిస్తూ రుచులను తెలుసుకుంటున్నాడు. అలాగే పరమేశ్వరుడు నుండి ముక్కు విడిగా ఆయన అంశకల ఆశ్వినీదేవతలకు స్థానమైజీవుడికి వాసన చూసే శక్తిని ఇచ్చింది. పరమపురుషుడు నుండి వేరైన చర్మం ఆయన అంశాలైన కేశాలను కూడడం వల్ల ప్రాణికి దురదకు గోక్కోవడం అనేది కలిగింది. ఈశ్వరాంష అయిన ప్రజాపతి శుక్రంతో అమ్యోగం పొందడం వల్ల జీవుడు అపరిమితమైన ఆనందాన్ని పొందుతున్నాడు. అలాగే గుదస్థానంలో అచ్యుతాంశ అయిన మిత్రుడు వాయువుతో కూడి ఉండడం వల్ల జీవుడికి మలమూత్ర విసర్జన శక్తి కలుగుతున్నది.

విరాట్పురుషుడి చేతులతో ఇచ్చిపుచ్చుకునే శక్తి కలవాడై జేవుడు జీవ-నోపాధిని పొందుతున్నాడు. పాదాలను విష్ణువు అధిష్టించి నడిచే శక్తిని కలిగించడం వల్ల జీవుడు నడవకలుగుతున్నాడు. చంద్రుడు మనస్సులో ప్రవేశించడం వల్ల జీవుడు సంకల్ప-వికల్పాలను పొందుతున్నాడు. అలాగే అహంకారంలో రుద్రుడు ప్రవేశించినప్పుడు జీవుడు కర్తవ్యాన్ని తెలుసుకుని ప్రవర్తిస్తాడు. బుద్ధి వాగీశ్వరుడి నివాసమై జ్ఞానంశతో కూడినప్పుడు జీవుడికి విషయ పరిజ్ఞానం కలుగుతుంది. బ్రహ్మకు నివాసమై చైతన్యాన్ని పొందినప్పుడు జీవుడు విజ్ఞాని అవుతాడు.

అలాంటి విరాట్పురుషుడి శిరస్సు నుండి స్వర్గం, పాదాల నుండి భూమి, నాభి నుండి ఆకాశం ఏర్పడ్డాయి. విరాట్పురుషుడి ముఖం నుండి వేదాలు పుట్టాయి. బ్రాహ్మణులు, వేదాలు విరాట్పురుషుడి ముఖం నుండి పుట్టిన కారణాన బ్రాహ్మణుడు అన్ని వర్ణాలకు ముఖ్యుడయ్యాడు. పురుషోత్తముడి భుజాల నుండి అందరినీ రక్షించడానికి క్షత్రియులు పుట్టారు. వ్యవసాయం, గోపరిరక్షణ, వ్యాపారం చేయడానికి తొడల నుండి వైశ్య జాతి పుట్టింది. చరణాల నుండి కులవృత్తులు చేసుకునే శూద్ర సంతతి కలిగారు. ఈ విధంగా శ్రీహరి సర్వ స్వతంత్రుడు కాగా జీవుడు పరతంత్రుడు అని నిర్ధారణ అయింది.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## సృజనాత్మకతను పెంచే మాల్గుడి అడ్వెంచర్స్

పఫిన్ బుక్స్ ప్రచురించిన పెంగ్విన్ రాండమ్ హౌస్‌లో ఆర్ కె. నారాయణ్ యొక్క నైపుణ్యం కలిగిన కలం నుండి, మాయాజాలం కలిగిన దక్షిణ భారత చిన్న పట్టణం మాల్గుడిలో పిల్లల సాహసాల గురించి మరపురాని మరియు ఆహ్లాదకరమైన కథలు ఉన్నాయి. మాల్గుడి అడ్వెంచర్స్ మొత్తం పన్నెండు భాగాలుగా ఉంది. వీటిలో తొమ్మిది కథలు ఆర్.కే. నారాయణ్ రచించిన వివిధ నవలల నుండి తీసుకోబడ్డాయి.

అవి: ది ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్ , ది మ్యాన్-ఈటర్ ఆఫ్ మాల్గుడి, మిస్టర్ సంపత్, ది డార్క్ రూమ్, ది ఇంగ్లీష్ టీచర్, ఎ టైగర్ ఫర్ మాల్గుడి, ది గైడ్, ది వరల్డ్ ఆఫ్ నాగరాజ్, ది బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ మిగిలిన మూడు చిన్న కథలు 'అంకుల్', 'నాగ', 'నిత్య' శీర్షి కలతో గతంలో ప్రచురించ బడ్డాయి. ఈ సంపుటిలో చేర్చడం కోసం వాటిని పునశీర్షీ కరించడంతో పాటు అవసరమైన మార్పులు చేయబడ్డాయి.

ఈ పుస్తకంలో, "మార్గ్యా మరియు బాలూ" కథలో, మార్గ్యా బనయన్ చెట్టు కింద కూర్చొని మాల్గుడి ప్రజలకు ఆర్థిక సలహాలు ఇస్తుంటాడు. కథలో అతని హాస్యాస్పదమైన సంబంధాల ప్రస్తావన కూడా ఉందిబీ ది ఫ్రేమింగ్ షాప్ ఆన్ మార్కెట్ రోడ్" కథ, ఒక పిల్లవాడు మామతో బయటకు వెళ్లిన రోజు జరిగే సాహసాలను హాస్యాత్మకంగా చిత్రించింది. చివరికి, అతను అర్ధరాత్రి మాల్గుడి వీధుల్లో తప్పిపోతాడుబీ "ఎ టైగర్ ఇన్ ది స్కూల్" రాజా అనే పంజరాన్ని తప్పించుకున్న పులి మాల్గుడి పట్టణంలో చేరిన కథ.

ఇది పాఠశాలలో తలదాచుకున్న పులిని పట్టు కోవడానికి ఓ ఒక ప్రొఫెషనల్ షికారిని నియమించినప్పుడు ఏర్పడే గందరగోళాన్ని హాస్యప్రధంగా చిత్రిస్తుందిబీ తన సోదరీమణుల నవరాత్రి ప్రదర్శన కోసం లైట్లు ఏర్పాటు చే య ం డా ని కి ప్రయత్నించి, మొత్తం ఇంటిని చీకటిలోకి నెట్టివేసిన బాబుబీ రాముడు అనే కోతితో తన సహచరుడిగా పెరిగే పాముల పిల్లవాడుబీ మరియు మాల్గుడిలో రైలు స్టేషన్ నిర్మించబడినప్పుడు గైడ్‌గా మారాలని నిర్ణయించుకున్న రాజు వంటి చిరస్మరణీయ కథలు ఉన్నాయి. తన తండ్రి ఖాతాల లెడ్జర్‌ను కాలువలో పడవేసే బాలుబీటిమ్ కబీర్ స్ట్రీట్‌లోకి వస్తాడు" వృద్ధ నాగరాజు స్వస్థతభరితమైన ప్రపంచంలోకి అతని మేనల్లుడు టిమ్ అనుకోకుండా ( పవేశించడం వల్ల కలిగే అంతరాయాన్ని చూపుతుంది. అతని నారదుడి ఇతిహాస రచనపై టిమ్ రాక ప్రభావం చూపించడంతో మాల్గుడిలో కథ ఆసక్తికరంగా మలుస్తుందిబీ ఒక సాయంత్రం సరయు ఒడ్డున ప్రేమలో




పడిన చంద్రన్‌బీ వంటి మనోహరమైన కథలు కూడా ఉన్నాయి. మరియు రాజా అనే పులి స్థానిక పాఠశాలలో ఆశ్రయం పొందాలని నిర్ణయించుకున్నప్పుడు జరిగే హాస్యాస్పదమైన సంఘటనల క్రమం.ఈ పుస్తకంలో ఆర్.కే. నారాయణ్ పొందుపరిచిన పన్నెండు కథలు, ఒక్కటితో పోల్చితే మరొకటి మరింత ఆకర్షణీయమైనవి. ప్రత్యేకంగా, 'మిస్టర్ సంపత్‌తో మధ్యాహ్నం' కథ చదువరులను అడుగడుగునా నవ్వించే శక్తి కలిగి ఉంది.'తింటే కాని రుచి తెలియదు' అన్నట్లుగా, నారాయణ్ రచనల వైభవాన్ని నిజంగా ఆస్వాదించాలంటే 'మాల్గుడి సాహసాలు' తప్పక చదవాల్సిన గ్రంథం. మాల్గుడి అడ్వెంచర్స్ అనేది అన్ని వయసుల పిల్లలు ఆనందించే ఒక ఫన్నీ, ఉత్తేజకరమైన, వినోదాత్మక పుస్తకం.

పుస్తకాల మీద అభిరుచి పిల్లల్లో పెంపొందించాలంటే, తల్లిదండ్రులు ఈ పుస్తకాన్ని వారి పుట్టినరోజు కానుకగా అందించి, వారిలో సృజనాత్మకతను పెంచి, మరొక నారాయణ్‌ను రూపొందించడానికి ప్రేరేపించవచ్చు.

**-మండా వెంకట అప్పారావు**
**9347589272**

## పుస్తకాల తోటలో..27

**డా:అమ్మిన@77298 83223**

ఈ తరం తెలుగు సాహితి సిరివంతుల్లో మేలైన పద్య కవయిత్రి, ఖమ్మంకు చెందిన పాలపర్తి హవీలా , తాను చిన్నతనంలో పాఠ్యపుస్తకాలలో ఆస్వాదించిన బాల గేయాల సారాన్ని జీర్ణించుకున్న అనుభూతి, రెడ్డి రాఘవయ్య గారి లయబద్ధమైన బాల గేయాలను చదివి వాటికి అభిమానురాలుగా మారిన చైతన్యంతో తాను సైతం తన తర్వాతి సాహితీ వారసులకు అసలు సిసలైన బాలగేయాల మాధుర్యం పంచాలనే కోరికతో తనదైన అధ్యాపక వృత్తి సాయంగా నేటి పిల్లల భావాలను కోరికలను మనసారా గమనించిన అనుభవ జ్ఞానంతో పద్య రచనలో తనకు గల పరిణితితో వ్రాసినదే ఈ "బాల రసాల సాలం" అనే బాల గేయ సంపుటి.

34 గేయాల ఈ పొత్తములోని ప్రతి గేయం నిజంగా ఒక మధురమైన మామిడి ఫలమే!! చక్కని భావంతో పాటు ఎంచక్కని లయతో సాగే ఈ గేయాల నడక హాయిగా పాడుకోవడానికి రాగయుక్తంగా కూడా వుంది, అంతేకాక బాలసాహిత్యంలో కొత్తగా గేయాలు రాసేవారికి ఇవి చక్కని దారి దీపాలుగా పనికొస్తాయి.

నేటి కాలంలో పిల్లలకు సరిగా గుర్తుండని "ఋతువు"ల గురించి మనసుకు హత్తుకుని ఎప్పటికీ మర్చిపోకుండా గుర్తుండిపోయేలా వ్రాసిన ఋతువులు గేయం ఎంచక్కని అంత్యప్రాసలతో బహు చక్కగా సాగింది, అలా గుర్తుండిపోయే విధంగా సాగిన గేయం లోని ప్రత్యేకత ఏమిటో తెలియాలి అంటే దానిని చదివి తీరాల్సిందే మరి.

మబ్బుల్లోని గొప్పతనం, వైభవం, ఉపయోగం, "కిలకిల" అనే బుల్లి గేయం లో హవీలా ఎంతో చక్కగా పొందుపరిచారు.

మిళమిళ... మెరుపులు/ పెళ పెళ.. ఉరుములు/ ధమ ధమ... పిడుగులు/ చిటపట... చినుకులు/ గలగల ఏరులు/ నవనవ.. పైరులు/ కళకళ... రైతులు/ కిలకిల... పాపలు, అంటూ.... మబ్బుల ద్వారా కురిసే వానల వల్ల ఉపయోగం గమ్మత్తుగా చెప్పారు.

అలాగే మన దేశానికే సొంతమైన ముచ్చటైన మూడు కాలాల గురించి ముద్దు ముద్దు పదాలతో నేటి కాలం పిల్లలకు నాటి కాలాన్ని కళ్ళముందు చిత్రించారు.




అందాల చందమామను "చలువమామ"గా అన్వయిస్తూ.. అబ్బాయి అమ్మాయి మధ్య చక్కని ప్రశ్న జవాబుల క్రీడగా అలంకరించిన "శుభోదయం" గేయం ఆసాంతం ఆసక్తిదాయకంగా సాగి, ఆబాల గోపాలన్ని అలరిస్తుంది.

మిణుగురులు, ఆరుద్ర పురుగులు, సీతాకోకచిలుకలు, గురించి బాలలకు పరిచయం చేసే ప్రయత్నంలో భాగంగా "నా సందేహాలు" అనే గేయం భలే గమ్మత్తుగా వ్రాశారు.

నేటి కాలపు చిన్నారులను సైతం ఆకట్టుకుని అలరించే విధంగా టిక్కు జెస్సీ, ప్రైవేట్ చదువులు....., మాస్టారు, పూలకూజ, మా అక్క పెళ్లి, వంటి పేర్లే కాక , ఆధునిక చదువులకు అద్దం పడుతూ సాగిన ఈ గేయావళి ద్వారా మన పండుగలు, మన రచయితలు, వారాలు, గుణింతాలు, అంకెలు, తదితర విషయాలు, విశేషాలు, సంబంధాలు సాంప్రదాయాలు వంటి అనేక విలువైన విషయ సంపద పంచుతుంది, హవీలా విరచిత బాలరసాలసాలం.

బాల రసాలసాలం (బాల గేయాలు),
రచయిత్రి: పాలపర్తి హవీలా, పేజీలు: 48, వెల: 40/- రూపాయలు,
ప్రతులకు:- రచయిత్రి, సెల్: 9908646758.

## చెరగని ముద్రవేసిన ఆచంట సుధా కళ్యాణి 'నా మది సంతకం'




కవిత్వంకు ప్రభావితమై, తన మది బావిలో నిండిన భావాలను బయటికి తోడి "నా మది సంతకం" అంటూ తన కవితలను సంపుటి రూపంలో మన ముందుకు ఆచంట సుధా కళ్యాణి గారు తీసుకువచ్చారు. ఈ కవయిత్రి బీ.టెక్ ఎలక్ట్రానిక్స్ ఇన్స్ట్రుమెంటేషన్ చేసి, తరువాత ఏడు సంవత్సరములు ఐ.టీ ఫీల్డ్ లో పనిచేశారు. ప్రస్తుతానికి గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలుగు సాహితీ వనం సాహితీ సమూహంలో సాహిత్యంకు ఆకర్షితురాలై..కవిత్వం రాయడంప్రారంభించారు. పలు అంతర్జాల సాహిత్య పోటీలలో పాల్గొంటూ తన ప్రతిభను కనపరుస్తున్నారు...

కవిత్వం మధురం, ఓ సుస్వరాల రాగం.కొన్ని అక్షరాలు సుధలను చిందిస్తాయి. మరికొన్ని అక్షరాలు కళ్యాణి రాగాన్నీ ఆలపిస్తాయి.సంద్రంలో అద్భుతమైన ఆణి ముత్యాలు నిలయమున్నట్టు, కొన్ని అక్షరాలు కవితలై అనంత సమ సమాజంలో విరాజిల్లుతూ ఉంటాయి.చైతన్య పరచి వీర గంధము పూసిపోతాయి.అక్షర జ్యోతులై హారతి పడతాయి. నన్ను మరిచిపోకండి అని మనసు బాధను విన్నవించుకుంటాయి. అనుబంధాల పిలుపులతో అలరిస్తాయి...

తెలుగు తల్లి పూదోటలో ఆమని రాగమేదో పాడతాయి. కాల ప్రవాహములో నిలదొక్కుకోవాలంటూ వినతి చేస్తాయి. ప్రతి ఋతువు చిత్రమే అంటూ ప్రకృతితో స్నేహం చేస్తాయి.చిగురించే వసంతాన్ని కన్నులకు చూపుతాయి. రాలే ఆకులతో జీవిత సత్యాలను వినిపిస్తాయి. విరహానికి వీడ్కోలు పలకమంటాయి. ప్రేమ అనే బంధాన్ని బలంగా ముడి వేయమంటూ, జ్ఞాపకాల వర్షంలో తడిసి తనివి తీరా ప్రేమను ఆస్వాదించమంటాయి.తిరిగొచ్చే వేకువకై ఎదురు చూడమంటాయి.తీపి ముచ్చట్లను గుర్తుచేస్తూ సాగి పొమ్మంటాయి కవయిత్రి సుధా కళ్యాణి కవితలు....

ఓ కవితలో, **మళ్లీ బాల్యాన్ని తడిమి చూసాము** అంటూ, గతంలోకి మళ్ళీ పరుగులు పెట్టిస్తుంది. బాల్యాన్ని మరలా తడిమి చూసి చిరునవ్వుల జ్ఞాపకంలా దాచుకొమ్మంటుంది . బాల్యపు పొరపాట్లను దిద్దుకొని సరైన దారి వెదుక్కొంటూ, జీవన సాగరంలోకి ఈదాలంటుంది కవయిత్రి...

అంతర్వాహిని గా నాన్న ప్రేమను చూపిస్తూ, నాన్న ప్రాశస్త్యాన్ని గుర్తుచేస్తుంది కవయిత్రి. **బాధ్యతల బరువు మోసేది నాన్న అంటూ, మనసున్న మారాజు నాన్న అంటూ, బ్రతుకు రథసారథి నాన్న** గురించి వల్లే వేస్తూ, అద్భుతమైన కవితను అందించారు కవయిత్రి...

**అరుదైన అమృతము అంటూ తల్లి గర్భంలో ఓలలాడిన సమయాలలో, గర్భంలోని బిడ్డ అంతరంగంలో నుండి వెలువడిన భావాల పొదరిల్లు ఈ అరుదైన అమృతం. తల్లి నుండి అందిపుచ్చుకున్నా అంటూ, ఎంత భాగ్యము నాకు దక్కింది అంటూ,** అమ్మ అందించిన జీవితాన్ని "ప్రేమపుస్తకం" అంటూ చెప్పడం, మరియు సుధా కళ్యాణి గారు చక్కటి పదాల కూర్పుతో చక్కటి సందేశం ఉన్న కవితను అందించారు అని చెప్పడంలో సందేహం లేదు.

"కొండంత ఆశ" అంటూ పరుగులు పెట్టే జీవితంలో కొంగ్రొత్త ఆశల్ని ఇంధనాలుగా నింపాలని, కొత్త సంవత్సరాలకు స్వాగతం పలకాలని, ఆశను అడుగంటనీయకు అంటూ బ్రతుకులో తీపి అందించుకోవాలని ఈ కవితలో కవయిత్రి తెలియజేశారు.

యాంత్రికంగా గడిచిపోతున్న జీవితం అగమ్యగోచరమనీ, అజ్ఞానపు చీకట్లు పారద్రోలే పుస్తకమే నిజమైన "హస్తభూషణం" అంటూ బ్రతుకుల్లో అలుముకున్న గుబులు మేఘము తొలగించాలని అని మరో కవితలో చక్కటి భావాలను తెలియపరిచారు..

చిరునవ్వుతో పలికే మాట రాతి గుండెనైనా కరిగిస్తుందని , క్రోధంతో పలికే మాట విషపు చుక్కతో సమానమని , "మాటే మనిషికి ప్రతిబింబం" అంటూ, మాట యొక్క విలువను గొప్పగా తన కవితలో వివరించారు.

తీపి జ్ఞాపకాల కలయికనే "చల్లనిరేడు" అంటూ "మమతల మల్లెపూదండ" మగువ పదవి విరమణ లేని బాధ్యతల మకుటం ధరించిన వీరవనిత అంటూ మగువను కొనియాడుతూ, పండుగలు వస్తున్నాయి అంటూ ప్రకృతినే పండుగలతో పోల్చుతూ కవయిత్రి చక్కటి కవనం అందించారు..ఇంకా "ఈ క్షణం" అంటూ కాలం విలువను వివరిస్తూ "మా తెలుగు తల్లి" అంటూ మాతృభాష విలువను కొనియాడారు. "చప్పుడు" అనే కవితలో ఆఖరి సెలవడిగే వేళ మూసుకునే కనురెప్పల చప్పుడు మరో మారు వినిపిస్తుంది అంటూ భావాత్మకంగా రాసారు

కవయిత్రి... నా మది సంతకం కవితల సంపుటిలో ఇంకా హృదయానికి హత్తుకునేలా మరిన్ని కవితలను అందించారు సుధా కళ్యాణి గారు.

ఈ కవితల సంపుటిలో 69 కవితలు ఉన్నవి."రెక్కలు లేని విహంగం"జో కొడుతున్న రాత్రి, కొంచెం ఇచ్చి పుచ్చుకుందాం, పడిలేచిన కెరటం, షడ్రుచుల ఇంధనం, ఆనంద యోగం, ఎన్నటికీ తగ్గని తీయదనం, మౌన మహిమ, ఋతువుల రాకపోకలు, నాకూ ఆడుకోవాలని ఉంది, పడి లేచిన కెరటం, జో కొడుతున్న రాత్రి, తామరాకపై నీటి బొట్టులా, నిండుగా నవ్వగా, జీవనసుధ, ఋతు విలాసం, ప్రతిరోజు నీ రాక, శాంతి బాట, అణగారని అగ్ని శిఖలా, ఎన్నో కవితలు, చక్కటి శీర్షికలతో ఆకట్టుకుంటాయి. విద్యావంతురాలు, చక్కటి కవిత్వం అందిస్తున్న సుధా కళ్యాణి గారు, రాబోవు కాలంలో మరెన్నో అద్భుతమైన కవితలను అందిస్తారని కోరుకుంటూ...ఆశీస్సులు అందిస్తున్నాను, అభినందనలు తెలుపుతూ..

**సమీక్షకురాలు : అరుణ సందడి 99498 05100**

## బుక్‌మైషో ఫౌండేషన్ 500 సంగీత స్కాలర్‌షిప్‌లు

భారతదేశం అంతటా వెనుకబడిన నేపథ్యాల నుండి ప్రతిభావంతులైన వ్యక్తులకు సాధికారత కల్పించడం లక్ష్యంగా బుక్ ఎ చేంజ్ తన కొత్త సంగీత స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టడానికి ఉత్సాహంగా ఉంది, 500 సంగీత స్కాలర్‌షిప్లను ప్రతిజ్ఞ చేస్తోంది. బుక్ ఎ చేంజ్ మ్యూజిక్ స్కాలర్‌షిప్ లు గుర్తింపు పొందిన సంస్థలలో సంగీతంలో విద్య మరియు సంగీత వ్యాపారాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులు మరియు వీధి కళాకారులకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఇన్స్ట్రుమెంటల్, వోకల్స్, ఆడియో ప్రొడక్షన్, బిజినెస్ ఆఫ్ మ్యూజిక్ మరియు సాంగ్-రైటింగ్ వంటి రంగాలలో సంగీత విద్య కూడా ఉంటుంది, బుక్ ఎ చేంజ్ హెడ్ ఫర్హాన కామా బాల్పాండే మాట్లాడుతూ, బుక్ ఎ చేంజ్ ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది, ఇక్కడ కళల ద్వారా మార్పు తీసుకురావాలనే మా నిబద్ధత మరింత లోతుగా మరియు విస్తరిస్తుంది. బుక్ ఎ చేంజ్‌తో, కలలను పెంపొందించడం, అంతరాలను తగ్గించడం మరియు ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న సమ్మిళిత ప్రాప్యతను సృష్టించడం ద్వారా మా ప్రభావాన్ని విస్తరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. సంగీతం మరియు ప్రదర్శన కళలకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించాలని, అట్టడుగున ఉన్న వ్యక్తులు మరియు సమాజాలకు సాధికారత కల్పించాలని మరియు పరిశ్రమలో తదుపరి తరం మార్గదర్శకులకు స్ఫూర్తినివ్వాలని మేము కోరుకుంటున్నామన్నారు.




## హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ సీఎస్ఆర్ కార్యక్రమాలు ఆరంభం



ధర్మవరం 5 : భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్‌సిసిబి), తమ సమగ్ర సిఎస్ఆర్ విధానం, ప్రాజెక్ట్ షైన్ (SHINE) లో భాగంగా, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్యసాయి మరియు అనంతపురం జిల్లాల్లో పలు కమ్యూనిటీ కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ కార్యక్రమాలలో నీటి ఏటిఎం, రివర్స్ ఓస్మోసిస్ (ఆర్ ఓ) ఫిల్టర్లు, కొత్త టాయిలెట్ సౌకర్యాలు మరియు సమగ్ర నీటి లభ్యత, పారిశుధ్యం మరియు పరిశుభ్రత (వాష్) కార్యక్రమం ఏర్పాటు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖల మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్యసాయి జిల్లాలోని తాడిమర్రి బ్లాక్, శివంపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో హెచ్ సిసిబి యొక్క సిఎస్ ఆర్ కార్యక్రమాలను ప్రారంభించారు. హెచ్‌సిసిబి యొక్క సీఎస్ఆర్ కార్యక్రమాలపై , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖల మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ ను మెరుగుపరచడంలో హెచ్‌సిసిబి వంటి సంస్థలు చేస్తోన్న కృషి నిజంగా ప్రశంసనీయం. నీటి ఏటిఎం మరియు ఆర్ఓ ఫిల్టర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ద్వారా, వారు గ్రామీణ సమాజాల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నారు. వారి వాష్ కార్యక్రమాలు పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం గురించి కీలకమైన అవగాహనను కూడా పెంచుతున్నాయి. ఈ ప్రయత్నాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి దార్శనికతకు మరియు స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి సంపూర్ణంగా సరిపోతాయి" అని అన్నారు.

## 400+ కేంద్రాలలో యుని-గేజ్ ఎంట్రన్స్



హైదరాబాద్ 5: గత ఐదు దశాబ్దాలుగా, ఉన్నత విద్యలో అగ్రగామిగా కర్ణాటక తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది, దేశంలోని అన్ని మూలల నుండి ఆశావహులైన ఇంజనీర్లను ఆకర్షిస్తోంది. అనేక ప్రతిష్టాత్మక కళాశాలలు, విభిన్న విద్యా ఆఫర్లు మరియు గ్రాడ్యుయేట్లకు అధిక ఉద్యోగ నియామక రేట్ల నిరూపితమైన ట్రాక్ రికార్డుకు నిలయం ఈ రాష్ట్రం. ఈ అభివృద్ధి చెందుతున్న విద్యా పర్యావరణ వ్యవస్థ నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది, జాతీయ మరియు అంతర్జాతీయ డిమాండ్ను ఆకర్షిస్తుంది. COMEDK UGET / Uni-GAUGE 2025 ప్రవేశ పరీక్ష శనివారం, మే 10, 2025న జరగనుంది. ఈ ఏకీకృత పరీక్ష కర్ణాటకలోని 150కి పైగా ఇంజనీరింగ్ కళాశాలలకు, భారతదేశం అంతటా 50కి ప్రసిద్ధ ప్రైవేట్, స్వయం నిధులతో కూడిన మరియు డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయాల ప్రవేశాలకు ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతుంది. కర్ణాటక అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్ మరియు యుని-గేజ్ సభ్య విశ్వవిద్యాలయాలతో అనుబంధంగా ఉన్న సంస్థలు అందించే B.E/B.Tech ప్రోగ్రామ్‌లలో ప్రవేశం కోరుకునే అభ్యర్థుల కోసం ఈ పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ ఆన్‌లైన్ పరీక్ష భారతదేశంలోని 200కి నగరాల్లో 400 కంటే ఎక్కువ పరీక్షా కేంద్రాలను కవర్ చేస్తుంది. 1,20,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొంటారని భావిస్తున్నారు. భారతదేశ వ్యాప్తంగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఫిబ్రవరి 3, 2025 మరియు మార్చి 15, 2025 మధ్య www.comedk.org లేదా www.unigauge.comలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చు.

## క్యాన్సర్ అవగాహన పెంచడానికి వాకథాన్



తిరుపతి 5: తిరుపతిలో టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ , క్యాన్సర్ కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలనే ప్రపంచవ్యాప్త పిలుపును బలోపేతం చేయడానికి 'క్యాన్సర్ సే జీత్నా సంభవ్ హై' అనే థీమ్తో కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం వాకథాన్, సైక్లోథాన్ తో ప్రారంభమైంది. ఇందులో వైద్యులు, క్యాన్సర్ రోగులు, సంరక్షకులు, కమ్యూనిటీ సభ్యులు సహా 800 మందికి పైగా పాల్గొన్నారు. నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ నుండి శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్, వరకు ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఈ కార్యక్రమం జరిగింది. క్యాన్సర్ అవగాహన, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడానికి బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేశారు. శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్, అనుభవజ్ఞులైన ఆంకాలజిస్టులు, వైద్య సిబ్బంది నేతృత్వంలో ఒక స్క్రీనింగ్ క్యాంపు కూడా నిర్వహించింది. ఇది వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి, సకాలంలో వైద్య సహాయం పొందేందుకు వీలు కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, "తిరుపతిలో మన ప్రజలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను నిర్ధారించడం ఒక ముఖ్యమైన ప్రాధాన్యత. క్యాన్సర్ సంరక్షణ ఈ నిబద్ధతలో ముఖ్యమైన భాగం. అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపును మెరుగు పరచడం, ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడం ప్రాణాలను కాపాడటానికి చాలా కీలకం. సకాలంలో జోక్యం, నాణ్యమైన సంరక్షణలతో క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో నిజమైన తేడాను చూపే ఆరోగ్య కరమైన భవిష్యత్తును నిర్మించడానికి మన ఉమ్మడి బాధ్యతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుంది" అని అన్నారు.

## సిగ్నేచర్ గ్లోబల్ స్టాక్ 30%-60% పెరిగే అవకాశం

మూడో త్రైమాసికం ఫలితాల తర్వాత బ్రోకరేజ్ సంస్థలు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ మరియు యాక్సిస్ సెక్యూరిటీస్ లు సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) షేర్లను కొనుగోలు చేయాలని సిఫార్సు చేశాయి. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ రూ. 2,058 సవరించబడిన టార్గెట్ ధరతో కొనుగోలు సిఫార్సును చేయగా, మోతీలాల్ ఓస్వాల్ మరియు యాక్సిస్ సెక్యూరిటీస్ తమ టార్గెట్ ధరలను వరుసగా రూ. 2,000 మరియు రూ. 1,645గా నిర్ణయించాయి. ఐసిఐసిఐ సెక్యూరిటీస్ తన బై రేటింగ్ను రూ. 2,058 సవరించిన లక్ష్య ధరతో నిలుపుకుంది, ఇది స్టాక్ లో 59% పెరుగుదలను సూచిస్తుంది.

"కంపెనీ ఇప్పటికే అమ్మకాల బుకింగ్ మార్గదర్శకంలో 87% సాధించడంతో పాటు, నాలుగోత్రైమాసికం 25లో రూ. 25 బిలియన్ల విలువైన మరిన్ని ఆవిష్కరణలు చేయనుంది" అని ఐసిఐసిఐ సెక్యూరిటీస్ తన నివేదికలో తెలిపింది. అదేవిధంగా, మోతీలాల్ ఓస్వాల్ తన బై రేటింగ్ ను షేరుకు రూ. 2,000 లక్ష్య ధరతో ఉంచింది, ఇది 54% పెరుగుదల సామర్థ్యాన్ని సూచిస్తుంది. బ్రోకరేజ్ సంస్థ యాక్సిస్ సెక్యూరిటీస్ కూడా కంపెనీ షేర్ ధర రూ.1,645 వరకు ర్యాలీ చేయగలదని అంచనా వేసింది, ఇది ప్రస్తుత మార్కెట్ ధర కంటే 27% పెరుగుదలను సూచిస్తుంది.

"కంపెనీ మూడో త్రైమాసికం 25లో సగటు టికెట్ పరిమాణం రూ. 2.5 కోట్లతో 3,500 యూనిట్లకు పైగా విక్రయించింది. "సరైన స్థానంలో సరైన ధరకు సరైన ఉత్పత్తిని" అందించే దాని విధానం స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోంది" అని యాక్సిస్ సెక్యూరిటీస్ పేర్కొంది.

## హైదరాబాద్‌లో ఎస్ ఐ-గ్లోబల్ ఇండియా గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్

హైదరాబాద్, 15 ఫిబ్రవరి 2025: ఎస్ఐ-యుకె ప్రారంభించిన, అంతర్జాతీయ విద్యా అవకాశాలను అందించే ప్రముఖ సంస్థ SI-గ్లోబల్ ఇండియా, హైదరాబాద్ లో ఒక రోజంతా గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ఫెయిర్ 2025 ఫిబ్రవరి 18న హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరుగనుంది.

వేలాది మంది విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన యుకె కళాశాలల్లో ప్రవేశం పొందడంలో SI-గ్లోబల్ ఇండియా సహాయపడింది. అడ్మిషన్ విధానాలు, స్కాలర్షిప్ లు, వీసా అవసరాలు మరియు ఉపాధి అవకాశాలపై ప్రత్యక్ష సమాచారాన్ని అందించడం ద్వారా, గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2025 విద్యార్థులకు తగు సమాచారంతో విద్యా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయం చేయడానికి ప్రయత్నిస్తుంది.

ఈ ఫెయిర్ గురించి SI-గ్లోబల్ మరియు SI-UK ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీ అయ్యర్ మాట్లాడుతూ, "ఈ సంవత్సరం SI-గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్ ప్రత్యేకమైనది ఎందుకంటే 7 వేర్వేరు దేశాల నుండి 35 కి పైగా ప్రముఖ విశ్వవిద్యాలయాలను భారతీయ విద్యార్థుల కోసం తీసుకువచ్చాము" అని అన్నారు.

## జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్‌తో కోటక్ మహీంద్రా ప్రైమ్ భాగస్వామ్యం




జెఎస్ డబ్ల్యూ ఎంజిమోటార్ ఇండియా తన వినూత్న బ్యాటరీ-యాస్-ఎ-సర్వీస్ యాజమాన్య కార్యక్రమం కోసం ఈవీ వినియోగదారులకు ఆర్థిక పరిష్కారాన్ని అందించడానికి కోటక్ మహీంద్రా ప్రైమ్ తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో, కోటక్ మహీంద్రా ప్రైమ్ కాన్సెప్ట్కు మద్దతిచ్చే మొదటి ప్రముఖ ఆటో ఫైనాన్సర్లలో ఒకటిగా అవతరించింది మరియు కాబోయే కస్టమర్లకు మరింత చేరువలో సహాయం చేస్తుంది. ఈ సందర్భంగా జెఎస్డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, "ఇన్నోవేషన్ కోసం మా అన్వేషణ ఎడతెగనిది మరియు వినియోగదారుల ఆనందాన్ని పెంపొందించే అనుభవాలను సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. బాస్ తో, మేము మార్కెట్లో అంతరాయాన్ని సృష్టించాము మరియు ఎలక్ట్రిక్ కార్ పరిశ్రమలో ఒక బెంచ్మార్క్ ని సృష్టించాము. వేగవంతమైన ఈవీ స్వీకరణను ప్రారంభించడానికి, వివిధ ఫైనాన్స్ భాగస్వాముల ద్వారా దాని పరిధిని మెరుగుపరచడం మా ప్రాధాన్యత. BaaS కాన్సెప్ట్ ను కస్టమర్లకు విస్తరించడానికి మాతో భాగస్వామ్యం అయినందుకు కోటక్ మహీంద్రా ప్రైమ్ బృందానికి నేను స్వాగతం పలుకుతాను మరియు ధన్యవాదాలు. కోటక్ మహీంద్రా ప్రైమ్ విస్తారమైన నెట్వర్క్ మరియు డీలర్ భాగస్వాములతో కనెక్ట్ అవ్వడం అనేది ప్రత్యేకమైన బాస్కాన్సెప్ట్ని మెరుగుపరచడానికి ఖచ్చితంగా అదనపు ప్రయోజనంగా ఉంటుంది, తద్వారా మా ఈవీ అమ్మకాలను పెంచుతుందన్నారు.

## వుడ్స్ ఇంద్రేషమ్‌ను ప్రారంభించిన స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్



హైదరాబాద్ : సుప్రసిద్ధ ఇంటిగ్రేటెడ్ బయోఫిలిక్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్, హైదరాబాద్లోని పటాన్చెరులో ప్రకృతి ప్రేరేపిత ప్లాటెడ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ వుడ్స్ ఇంద్రేషమ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. అత్యున్నతంగా ప్రణాళిక చేయబడిన ఈ ప్రాజెక్ట్ 32 ఎకరాలలో విస్తరించి ఉంది మరియు 267 నుండి 587 చదరపు గజాల వరకు 305 ప్రీమియం ప్లాట్లను అందిస్తుంది. ప్రారంభ ప్లాట్ ధరలు రూ.80 లక్షలు నుండి ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ తో కంపెనీ రూ. 250 కోట్ల విలువైన రాబడిని ఆశిస్తోంది, స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ వ్యవస్థాపకురాలు & మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చిలుకూరి మాట్లాడుతూ "స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ వద్ద తాము ఇల్లు అంటే, కేవలం ఇటుక మరియు మోర్టార్ కంటే ఎక్కువగా ఉండాలని నమ్ముతున్నాము. వుడ్స్ ఇంద్రేషమ్ అనేది ప్రకృతి ప్రేరేపిత డిజైన్ మరియు పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలను సహజ వాతావరణంతో మిళితం చేసే ఒక ప్రత్యేకమైన ఆఫరింగ్ . ఇది ఒక ఎకరా మామిడి తోట , 2 ఎకరాల మియావాకి అడవి మరియు దాదాపు 7 ఎకరాల బహిరంగ ప్రదేశాలను కలిగి ఉంది. బయోఫిలిక్ రియల్ ఎస్టేట్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా , ఆరోగ్యం , కనెక్టివిటీ మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కమ్యూనిటీ జీవనాన్ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.

## టెక్స్టైల్ రంగంలో యూరోపియన్ యూనియన్ 7 ప్రాజెక్ట్‌లు

న్యూఢిల్లీ, 15 ఫిబ్రవరి 2025: భారతదేశం యొక్క వస్త్ర మరియు హస్తకళ పరిశ్రమను బలోపేతం చేయడానికి యూరోపియన్ యూనియన్ మరియు టెక్స్ టైల్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈరోజు సంయుక్తంగా ఏడు కొత్త ప్రాజెక్టను ప్రారంభించాయి, కొనసాగుతున్న భారత్ టెక్స్ పక్కన, ఈయు ద్వారా నిధులు, ఈయుఆర్ 9.5 మిలియన్లతో (INR 85.5 కోట్లు) మొత్తం పునరుద్ధరణ మరియు పునరుద్ధరణలో పునరుద్ధరణ కార్యక్రమాలు, మొత్తం మూల్యాంకన కార్యక్రమాలను అందించడం. డ్రైవింగ్ జీవనోపాధితో పాటు భారతీయ టెక్స్ టైల్ రంగంలో స్థిరత్వం మరియు మహిళా ఆర్థిక సాధికారత. మొత్తం వాల్యూ చైన్ లో విస్తరించి ఉన్న ఈ ఏడు ప్రాజెక్టులు భారతదేశంలోని తొమ్మిది రాష్ట్రాలలో అమలు చేయబడతాయి - అస్సాం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, జార?ండ్, బీహార్ మరియు హర్యానా - 15,000 ఎంఎస్ఎంఈలు, 5,000 మంది చేతివృత్తుల వారితో సహా 35,000 మంది ప్రత్యక్ష లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. 5 సంవత్సరాలు. ఈ ప్రాజెక్టలో చాలా వరకు స్థానిక సంఘాలు మరియు పరిశ్రమలకు మద్దతునిస్తాయి కాబట్టి,




ఇది దాదాపు 200,000 మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని, మరింత సమగ్రమైన, స్థిరమైన మరియు అభివృద్ధి చెందుతున్న వస్త్ర పర్యావరణ వ్యవస్థకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

## పిడబ్ల్యూసి కొత్త నియామకాలు

న్యూఢిల్లీ : భారతదేశంలో పిడబ్ల్యూసి 1 ఏప్రిల్ 2025 నుండి అమల్లోకి వచ్చే కీలక నాయకత్వ ప్రకటనలు చేసింది. ఈ ప్రకటనలను చైర్పర్సన్ సంజీవ్ క్రిషన్ చేశారు, ఇటీవల రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. ఈ ప్రకటనలు భారతదేశంలో ప్రముఖ వృత్తిపరమైన సేవల సంస్థగా తన ఉనికిని మరింత పటిష్టం చేసుకునే సంస్థ యొక్క ఆకాంక్షలను బలపరుస్తాయి, దాని క్లయింట్లకు ఎండ్-టు-ఎండ్ సామర్థ్యాలను అందించగల సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు విస్తృత వాటాదారుల సమూహాలలో మెరుగైన పరిశీలనను సృష్టించడం. "గత నాలుగు సంవత్సరాలలో, మేము మా వృద్ధికి వ్యూహాత్మకంగా ఉన్న రంగాలలో పెట్టుబడులు పెట్టాము మరియు పెద్ద ఆకాంక్షాత్మక భారతదేశ కథనానికి అనుగుణంగా ఉన్నాము. మేము 1 బిలియన్ యుఎస్ డాలర్ల ఆదాయ మార్కును సాధించాలని నిర్ణయించుకున్నాము మరియు మా టైమ్లైన్ కంటే ముందే దాన్ని సాధించాము. మేము మా వ్యక్తుల సంఖ్యను రెట్టింపు కంటే ఎక్కువ పెంచుకున్నాము మరియు దేశీయ వ్యాపారాలతో పాటు కీలకమైన అలయన్స్ భాగస్వాములతో మా ఉనికిని గణనీయంగా పెంచుకున్నాము. ఇక్కడ మన భవిష్యత్ విజయం కొత్త అవకాశాలు మరియు




సవాళ్లు ధైర్యంగా, చురుకైన మరియు భవిష్యత్తు-సిద్ధంగా ఉద్భవించినప్పుడు వాటికి ప్రతిస్పందించే మన సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది" అని భారతదేశంలోని PwC చైర్పర్సన్ సంజీవ్ క్రిషన్ అన్నారు.

## 10 సంవత్సరాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాండ్ల ద్వారా బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2,690 కోట్లు సమీకరణ

ముంబై 5: ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈరోజు NSE ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్లాట్ఫారమ్ ద్వారా 10 సంవత్సరాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాండ్లను రూ.2,690 కోట్ల ఏ 7.50% ఏడాదికి వద్ద సేకరించింది. గ్రీన్ షూ ఎంపిక రూ.3,500 కోట్లతో బేస్ ఇష్యూ పరిమాణం రూ.1,500 కోట్లు. బేస్ ఇష్యూ పరిమాణం కంటే 5.90 రెట్లు, రూ.8,845 కోట్ల మొత్తం 94 బిడ్లను బ్యాంక్ స్వీకరించింది. రూ.2,690 కోట్లలో 7.50% కట్-ఆఫ్ కూపన్లో బ్యాంక్ బిడ్లను ఆమోదించింది. 26 విజయవంతమైన బిడ్లు ఉన్నాయి. లాంగ్ టర్మ్ బాండ్ల ద్వారా సేకరించిన నిధులను ఆర్బిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఉప-రంగాలలో దీర్ఘకాలిక ప్రాజెక్టులకు మరియు సరసమైన గృహాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగిస్తారు. ఈ ఇష్యూ ద్వారా బ్యాంక్ సేకరించిన నిధులు ఏదైనా నిర్దిష్ట ప్రాజెక్టు ఫైనాన్సింగ్ కోసం ఉద్దేశించినవి కావు.

## టాటా సన్స్ చైర్మన్‌కు
## ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్ అవార్డు



"ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఇందుకు గౌరవనీ య కింగ్ చార్లెస్కు కృతజ్ఞతలు. టెకాలజీ, కన్జ్యూమర్, హాస్పిటాలి టీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల వ్యాప్తంగా యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్ మరియు టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకార ణమైనవి. యూకేలో మా సంస్థల్లో 70,000 మంది పైగా ఉద్యోగులు ఉన్నారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ యూనివర్సిటీ, స్వాన్సీ యూనివర్సిటీ సహా ఈ దేశంలోని అనేక గొప్ప సంస్థలతో ప్రపంచ స్థాయి పరిశోధనలు, విద్యారంగంపరమైన భాగస్వామ్యాల ఫలాలనుఆస్వాదిస్తున్నాం. అన్నారు. గ్రూప్నకు ఎనలేని మద్దతును అందిస్తున్న యూకే ప్రభుత్వానికి టాటా గ్రూప్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. యూకేతో మా పటిష్ట బంధాలను, మా కార్యకలాపాలను మరింతగా బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నాను. ప్రతిష్టాత్మక గుర్తింపుతో నన్ను గౌరవించినందుకు మరోసారి ధన్యవాదాలు" అని ప్రతిష్టాత్మకమైన ది మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ (సివిల్ డివిజన్)ను అందుకున్న సందర్భంగా టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తెలిపారు.

## 'గ్యాలక్సీ ఎంపవర్డ్' ను ప్రారంభించిన శామ్సంగ్

న్యూ ఢిల్లీ, 5 - శామ్సంగ్, భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, విద్యా రంగంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు నిర్వాహకులను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశంలో విద్యను మార్చడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమం "గెలాక్సీ ఎంపవర్డ్"ను ప్రారంభించినట్లు ప్రకటించింది.

లెజెండరీ షూటర్ మరియు 2008 ఒలింపిక్ బంగారు పతక విజేత అభినవ్ బింద్రా సమక్షంలో ప్రారంభించిన ఈ చొరవ, ఆవిష్కరణ-ఆధారిత సంస్కృతిని పెంపొందించడం మరియు బోధనా




పద్ధతుల్లో సాంకేతికతను ఏకీకృతం చేయడం ద్వారా విద్యలో సృజనాత్మకతను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

"గ్యాలక్సీ ఎంపవర్డ్"తో, మేము ఉపాధ్యాయులకు విద్యార్థుల నిబద్ధతను పెంచడానికి మరియు శాశ్వత విద్యా ప్రభావాన్ని సృష్టించడానికి సాధనాలను అందిస్తాము. ఉపాధ్యాయ అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, శామ్సంగ్ విద్యావేత్తలకు వారి తరగతి గది ప్రభావాన్ని పెంచడానికి అధికారం ఇస్తుంది, విద్యా వ్యవస్థకు వెన్నెముకగా ఉంటుంది. ఈ చొరవ మెరుగైన రేపటి కోసం ఆవిష్కరణ చేయాలనే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది, విద్య ఆవిష్కరణలో ముందంజలో ఉందని మరియు ప్రతి విద్యావేత్త విజయవంతం కావడానికి వనరులు ఉన్నాయని నిర్ధారిస్తుంది," అని మిస్టర్. రాజు పుల్లన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎం ఎక్స్ బిజినెస్, శామ్సంగ్ ఇండియా అన్నారు.

## బాలికల విద్యకు కన్హయ్య లాల్ శాంతాదేవి లోహియా ఫౌండేషన్ మద్దతు




హైదరాబాద్: లోహియా గ్రూప్ యొక్క దాతృత్వ విభాగం అయిన కన్హయ్యలాల్ శాంతాదేవి లోహియా ఫౌండేషన్, బాలికల విద్యను మద్దతు అందిస్తూ, కొత్త స్కూల్ బ్లాక్ను ప్రారంభించింది. "బాలికలకు విద్యను అందించడం సరైన పని మాత్రమే కాదు, ఇది మరింత సమగ్రమైన మరియు సంపన్నమైన భవిష్యత్తును సృష్టించడంలో కీలకం" అని KSL ఫౌండేషన్ చైర్, ఫిలాంత్రోపిస్ట్ కన్హయ్యలాల్ లోహియా అన్నారు. "బాలికల విద్యలో మనం పెట్టుబడి పెట్టినప్పుడు, బలమైన సమాజంలో మనం పెట్టుబడి పెడతాము" అని సహ-ఛైర్పర్సన్ శాంతాదేవి లోహియా నొక్కి చెప్పారు. గోల్డ్ డ్రాప్ సేల్స్ & మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా జోడిస్తూ, "ఒక బాలికకు విద్యను అందించడం ద్వారా, మనం మొత్తం సమాజాన్ని ఉద్ధరిస్తాము.

## యుసి మరియు గఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఎంబిఏ లీడర్స్ స్కాలర్‌షిప్

యుసి మరియు గఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఎంబిఏలీడర్స్ స్కాలర్‌షిప్‌ను పునరుద్ధరించాయి, అంతర్జాతీయ అవకాశాలు మరియు నాయకత్వ వృద్ధితో దాని ప్రత్యేకతను మెరుగుపరిచాయి. కొత్త ఒప్పందంపై సంతకం చేస్తున్న సమయంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ చెరిల్ డి లా రే, గోఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెన్ మరియు పెన్నీ గోఫ్‌లతో. తే వారే వానంగా ఓ వైతాహా ఎ యూనివర్సిటీ ఆఫ్ కాంటర్‌బరీ గౌఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్‌తో తన దీర్ఘకాల భాగస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది, గఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్లీ ఎంబిఏడర్స్ స్కాలర్‌షిప్‌ను మరో నాలుగు సంవత్సరాల పాటు పొడిగించింది, దీనిని 2030 వరకు తీసుకువెళుతుంది. ఈ వ్యూహాత్మక సహకారం, న్యూజిలాండ్‌లో అర్థవంతమైన ప్రభావాన్ని చూపేందుకు వర్ధమాన నాయకులను శక్తివంతం చేయడంలో భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

గోఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెన్ గోఫ్, వాణిజ్య మరియు కమ్యూనిటీ రంగాలకు ప్రయోజనం చేకూర్చే నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

యుసి మరియు గఫ్ ఫ్యామిలీ ఫౌండేషన్ రెండింటి యొక్క బలాలు మరియు సంబంధాలతో ఆడటం వలన పండితులు ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో నేర్చుకోగలుగుతారు మరియు న్యూజిలాండ్‌లోని కొన్ని ఉత్తమ వ్యాపారవేత్తలకు ప్రాప్తిని పొందగలిగారు" అని గోఫ్ చెప్పారు.

# 'భారత ఎన్నికల్లో బయటి శక్తులు'

## ఇండియాలో ఓటింగు పెంచేందుకు అమెరికా నిధులు

వాషింగ్టన్ భారత్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఓటు ఆవశ్యకతను ప్రజలకు తెలియచెప్పేందుకు అనేక రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. మహిళల కోసం ప్రత్యేక పోలింగ్ బూత్లు, దివ్యాంగుల కోసం తగిన ఏర్పాట్లు ఇలా అనేక రకాలుగా భారత ప్రభుత్వం భారీగానే ఖర్చు చేస్తోంది. అయితే భారత్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అమెరికా సర్కార్ రూ.183 కోట్లు కేటాయించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. బైడెన్ సర్కార్ హయాంలోకేటాయించిన ఈ నిధులను ప్రస్తుతం ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎలాన్ మస్క్ నేతృత్వంలో డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ-డోజ్ నిలిపివేసింది. ఈ మేరకు భారత్ సహా వివిధ దేశాల్లో వివిధ కార్యక్రమాలకు కేటాయించిన నిధులను నిలిపివేసినట్లు డోజ్ సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్ట్ చేసింది.

అమెరికా పన్నుచెల్లింపుదారుల డబ్బు పలు దేశాల్లో వివిధ కార్యక్రమాలకు కేటాయించారని వాటిని రద్దుచేస్తున్నామని డోజ్ వివరించింది. అయితే భారత్లో పోలింగ్ శాతం పెంపునకు 21 మిలియన్ డాలర్లను అమెరికా కేటాయించడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాలవీయ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇది భారత ఎన్నికల ప్రక్రియలో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనని పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా ఎవరికి లబ్ధి జరిగిందని ప్రశ్నించిన ఆయన కచ్చితంగా అధికార పార్టీ లబ్ధిపొందలేదని ఎక్స్లో పేర్కొన్నారు.




# ఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట

- కుంభమేళాకు వెళ్తున్న ప్రయాణీకులతో ప్లాట్ఫాంల కిక్కిరిసిలాట
- అనూహ్య ఘటనలో 18 మంది మృతి
- మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షల పరిహారం
- గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం
- హాస్పటల్లో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులు

న్యూఢిల్లీ: న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో పెను విషాదం చోటు చేసుకుంది. కుంభమేళా కు వెళ్లే ప్రయాణీకులు పోటెత్తడంతో రైల్వే స్టేషన్లో తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. మృతులలో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 14, 15వ ఫ్లాట్ ఫాంపై ఈ దుర్ఘటన జరిగింది. 14 వ నెంబర్ ప్లాట్ ఫాంపై ప్రయోగరాజ్ ఎక్స్ ప్రెస్ నిలిచి ఉండడంతో మహా కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడికి చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్, భువనేశ్వరి రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణీకులు 12, 13, 14 ప్లాట్ ఫాంపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగి తొక్కిసలాటకు దారి తీసినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. దీనికి సంబంధించి కొంత సమాచారాన్ని సేకరించినట్టు సమాచారం. కేవలం ప్రత్యక్ష సాక్షులు చెప్పిన మాటలే కాకుండా మిగతా కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టారు ఢిల్లీ పోలీసులు. తొలుత స్టేషన్లో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.

**మృతులు ఏ ప్రాంతానికి చెందినవారు?**

ప్రాణాలు కోల్పోయిన 18 మందిలో 14 మంది మహిళలు ఉన్నారు. తొక్కిసలాట ఘటనలో మృతులు ఎక్కువగా ఢిల్లీ, బీహార్ ప్రాంతానికి చెందినవారు ఎక్కువగా ఉన్నారు. బీహార్ కు చెందినవారు 9 మంది ఉన్నారు. అలాగే ఢిల్లీకి చెందినవారు 8 మంది కాగా, హర్యానా ప్రాంతానికి చెందినవారు ఒకరు ఉన్నారు.

మృతుల వివరాలు జాబితాను పోలీసులు బయటపెట్టారు. ఆహాదేవి, పింకి దేవి, షీలా దేవి, వ్యోమ్ పూనమ్ దేవి, లలితా దేవి, సురుచి, కృష్ణ దేవి, విజయ్ మృతులు: నీరజ్, శాంతిదేవి, పూజాకుమార్, పూనమ్, సంగీతామాలిక్, మమతాఝా, రియాసింగ్, బేబీకుమారి, మనోజ్ ఉన్నారు.

**ప్రత్యక్షసాక్షులు ఏం చెబుతున్నారు?**

ప్రత్యేక రైళ్లలో చాలా మంది భక్తులు ఇదే విషయాన్ని చెబుతున్నారు. ప్లాట్ఫారమ్ టిక్కెట్లు లేకుండా వచ్చినవాళ్లు కొందరైతే.. టిక్కెట్లు లేకుండానే రైలు ఎక్కడానికి వచ్చినవారు మరికొందరు. రైలు ఎక్కి టిక్కెట్ తీసుకుందామని స్టేషన్ కు వచ్చినవారు మరికొందరు. మరోవైపు టికెట్లతో స్టేషన్ కు వచ్చినవారు ఇంకొందరు. ఇలా అన్ని వర్గాలు ప్రజలు రైలు ఎక్కాలన్నా కంగారుతో ఈ ఘటన జరిగిందని అంటున్నారు.

ప్లాట్ఫారమ్ 13లో ప్రయాణికులు భారీగా ఉన్నారని ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. 14, 15వ నెంబరు ప్లాట్ఫారమ్పై ప్రయాగ్రాజ్ ఎక్స్ప్రెస్ నిలిచి ఉంది. ఒక్కసారిగా భారీగా ప్రయాణికులు ఆ రైలు వైపు వెళ్లడానికి ప్రయత్నించారు. ఆ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు స్పృహ కోల్పోయారు. ఢిల్లీ నుంచి ప్రయాగ్రాజ్కు వెళ్లాల్సిన రైలు ఆ ఫ్లాట్ ఫారమ్ మీద ఉంది. వేరే ప్లాట్ఫారమ్ మీద రైలు ఉందని, మరో రెండు రైళ్లు ఆలస్యమని తెలియడంతో తొక్కిసలాట జరిగింది.

ప్రయాణికులను నియంత్రించే పరిస్థితి కూడా అక్కడ లేదన్నది మరికొందరు చెబుతున్నారు. మరోవైపు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై హై లెవల్ కమిటీ దర్యాప్తు చేపట్టినట్టు రైల్వేశాఖ వెల్లడించింది. మరోవైపు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిషి బాధితులు చికిత్స పొందుతున్న ఆసుపత్రుల్ని సందర్శించారు. తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శించారు. శుక్రవారం ఒక్కరోజే ప్రయాగ్రాజ్కు నుంచి 328 రైళ్లల్లో దాదాపు 10.47 లక్షల మంది ప్రయాణించినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**కుటుంబాలకు పరిహారం**

రైల్వే స్టేషన్లో తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం ఇవ్వనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కాగా పలువురు క్షతగాత్రులు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా డాక్టర్లు, అధికారులకు ఆదేశించారు. ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించామని తెలిపారు. ఘటన జరిగిన సమయంలో భద్రతా సిబ్బంది ఎవరూ లేరని ప్రత్యక్ష సాక్షులు ఆరోపించారు. రెండు రైళ్లు ఆలస్యంగా రావడం, 15-20 నిమిషాల్లోనే ప్రయాణికులు పెద్దఎత్తున ప్లాట్ఫాంపైకి తోసుకురావడంతోనే తొక్కిసలాట జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

ఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో 15 మంది మరణించడం పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తన హృదయాన్ని కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**నేతల రియాక్షన్స్**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో శనివారం రాత్రి 10 గంటల సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 14 మంది మహిళలు సహా 18 మంది ప్రాణాలు




కోల్పోయారు. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట కారణంగా అనేక మంది మరణించడం, అనేకమంది గాయపడ్డారు. ఇది చాలా బాధాకరమైనదని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు రాసుకొచ్చారు. మరోవైపు ఈ ఘటన రైల్వే వైఫల్యాన్ని, ప్రభుత్వ ఆవేదనను మరోసారి బయటపెట్టిందన్నారు. ప్రయాగ్రాజ్కు పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్తున్నందున, స్టేషన్లో మెరుగైన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. నిర్వహణ లోపం, నిర్లక్ష్యం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం, యంత్రాంగం చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రియాక్ట్ అయ్యారు. తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమన్నారు. స్టేషన్ నుండి బయటకు వస్తున్న వీడియోలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని తెలిపారు. మృతుల వ్యవహారంలో మోడీ ప్రభుత్వం నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినదిగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ఈ ఘటనలో తప్పిపోయిన వారి గుర్తించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూనే, క్షతగాత్రులకు తక్షణ చికిత్స అందించేందుకు ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్నారు.

ఢిల్లీ ఆపద్ధర్మ సీఎం అతిషి ఎక్స్ వేదికగా ప్రస్తావించారు. మహా కుంభ మేళాకు వెళ్తున్న భక్తులకు ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వం కానీ ప్రజల భద్రత గురించి పట్టించుకోలేదన్నారు. ప్రయాగ్రాజ్లో ఎలాంటి ఏర్పాట్లు లేవని, వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల కోసం సరైన వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. మరోవైపు, ప్రయాగ్రాజ్లో మహాకుంభమేళాకు ఇంకా భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో.. కుంభమేళాను మరికొన్ని రోజుల పాటు పొడిగించాలని సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాలో భాగంగా ఇప్పటివరకు 50 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ ప్రభుత్వం తెలిపింది.







## యమునా నది క్లీనింగ్ పనులు ప్రారంభం



ఢిల్లీ : భారత రాజధాని ఢిల్లీ లో ప్రధాన నది అయిన యమునా నది చుట్టూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు తిరిగిన విషయం తెలిసిందే. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర ఓటమి చెంది.. బీజేపీ గెలుపొందడంలో యమునా నది కాలుష్యం ప్రధాన పాత్ర పోషించింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. గతంలో రెండు పర్యాయాలు గెలిచిన ఆప్ పార్టీ.. యమునా నదిని కాలుష్యం భారీ నుంచి కాపాడలేకపోయింది. దీనికి తోడు.. స్థానికంగా ఉన్న భారీ పరిశ్రమల నుంచి వ్యర్థాలను నేరుగా నదిలోకి వదలడంతో.. యమున నది నీరు విషపూరితంగా మారిపోయాయి. దీంతో పలు పవిత్ర మాసాల్లో యమునా నదిలో పవిత్ర స్నానాలు చేసేవారు. ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

అలాగే యమున నది నీరు కలుషితం కావడం తో ఢిల్లీ నగరం లో తీవ్రంగా నీటి కొరత కూడా ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ .. అధికారంలోకి రాగానే యమునా నదిని క్లీన్ చేసి తీరుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో బీజేపీ 48 స్థానాల్లో భారీ విజయం సాధించి త్వరలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధం అయింది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యమునా నది క్లీనింగ్ పనులు పెద్ద మొత్తంలో ప్రారంభం అయ్యాయి. ఈ క్లీనింగ్ పనుల ప్రారంభంపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం స్పందిస్తూ.. "ఇప్పటికే ట్రాష్ స్కిమ్మర్లు, కలుపు హార్వెస్టర్లు, డ్రెడ్జ్ యుటిలిటీ క్రాఫ్ట్లో నదిని శుభ్రపరిచే పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా నిన్న చీఫ్ సెక్రటరీ, ఏసీఎస్ని కలి శారు. వెంటనే పని ప్రారంభించాలని కోరారు." ఈ క్రమంలో ఈ రోజు పనులు ప్రారంభించిన అధికారులు.. తొలుత నదిలో పెరిగిన కలుపు, మేట తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. మూడేళ్లలో యమునా నదిని శుభ్రం చేయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అలాగే యమునా నదిలో వ్యర్థాలు కలవకుండా చర్యలు చేపట్టాలని..ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది.

## భారీ షాకిచ్చిన అమెరికా



న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇటీవలే అమెరికాలో పర్యటించారు. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో భేటీ అయ్యారు. భారత అక్రమ వలసదారులు, రెండు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వాణిజ్యపరమైన సంబంధాలపై చర్చించారు. డిఫెన్స్, ఆర్టిఫీషియల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర పెట్టుబడులు పెట్టడానికీ అంగీకారం తెలియజేశారు. ఈ పర్యటన ముగించుకుని మోదీ స్వదేశానికి చేరుకున్న రెండో రోజే భారీ షాక్ ఇచ్చింది అమెరికా. ఓ భారీ ప్రాజెక్టును రద్దు చేసిపడేసింది. దీని విలువ 22 మిలియన్ డాలర్లు. ఫలితంగా- ఈ ప్రాజెక్ట్ కింద భారత్కు మంజూరు కావాల్సిన 22 మిలియన్ డాలర్ల మేర చెల్లింపులు ఒక్క సంతకంతో రద్దయ్యాయి.

ఈ రద్దు చేసింది కూడా మరెవరో కాదు- యూఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్) అధినేత ఎలాన్ మస్క్. ఓటర్ టర్నవుట్ ఇన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం ఉద్దేశించిన నిధులు ఇవి. దీన్ని రద్దు చేసినట్లు డోజ్ అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ఈ విషయాన్ని ఎక్స్ హ్యాండిల్లో పోస్ట్ చేసింది. దీన్ని ఈ డిపార్ట్మెంట్ చీఫ్ ఎలాన్ మస్క్ రీట్వీట్ చేశారు. భారత్తో పాటు వివిధ ప్రాజెక్టుల కింద మరికొన్ని దేశాలకు అందజేస్తోన్న ఆర్థికపరమైన కేటాయింపులన్నింటినీ రద్దు చేసింది. అమెరికన్లు కడుతున్న పన్నులు.. ఈ రకంగా దుర్వినియోగమౌతోన్నాయని పేర్కొంది. ఈ పన్నుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలియజేసింది. మొజాంబిక్ 10 మిలియన్ డాలర్లు, కంబోడియాలో రెండు ప్రాజెక్టుల కింద 12 మిలియన్ డాలర్లు, ప్రేగ్ సివిల్ సొసైటీ సెంటర్- 32, సెర్బియా- 486, మొల్డోవా- 22, భారత్- 21, బంగ్లాదేశ్- 19, లైబీరియా- 1.5, నేపాల్- 19, మాలీ- 14 మిలియన్ డాలర్ల మేర నిధుల కేటాయింపులను రద్దు చేసినట్లు డోజ్ వెల్లడించింది.

# టెక్స్టైల్ ఎగుమతులకు భారీ మద్దతు

- ఎగుమతుల్ని ₹9లక్షల కోట్లకు పెంచుతాం
- భారత్ టెక్స్లో ప్రధని ఉద్ఘాటన
- ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా భారత్
- హై-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ దిశలో ముందుకు సాగుతాం
- వస్త్ర రంగంలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషి

డిల్లీ: జౌళి ఉత్పత్తుల ఎగుమతుల్ని పెంచడమే లక్ష్యంగా కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ రంగంలో వార్షిక ఎగుమతులను 2030 కన్నా ముందే రూ.9 లక్షల కోట్ల లక్ష్యాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలో ఫిబ్రవరి 14 నుంచి 17వరకు జరుగుతున్న భారత్ టెక్స్ కార్యక్రమానికి ఆయన ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. టెక్స్టైల్ రంగానికి బ్యాంకులు సహకారం అందించాలని, తద్వారా ఉపాధి పెంచేందుకు సహకరించాలని కోరారు. ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉన్న భారత్.. గతేడాది 7శాతం వృద్ధి నమోదు చేసిందన్నారు.



ప్రస్తుతం రూ.3లక్షల కోట్లుగా వార్షిక ఎగుమతుల్ని 2030 నాటికి రూ.9లక్షల కోట్లకు పెంచడమే టార్గెట్గా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్ టెక్స్ 2025లో 120కి పైగా దేశాలు పాల్గొంటున్నాయన్నారు.

భారత్ హై-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ దిశలో ముందుకు సాగుతోందని, వస్త్ర రంగంలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులను తయారు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక వస్త్ర రంగంపై దృష్టి సారించామన్నారు. మరోవైపు, ప్రధాన పత్తి రకాల ఉత్పాదకతను పెంచేందుకు కేంద్రం రూ.500 కోట్లతో కాటన్ మిషన్ను ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేకాకుడా, 2025-26 బడ్జెట్లో జౌళి మంత్రిత్వ శాఖకు కేంద్ర బడ్జెట్లో రూ.5,272 కోట్లు కేటాయించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 19శాతం అధికం.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వివిధ దేశాల రాయబారులు మరియు ప్రతినిధులను భారత్ టెక్స్ 2025లో చురుకుగా పాల్గొనాలని ఆహ్వానించారు. దీనిని ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద మరియు అత్యంత సమగ్రమైన వస్త్ర కార్యక్రమంగా అభివర్ణిస్తూ, మొత్తం వస్త్ర విలువ గొలుసును ఒకే పైకప్పు కిందకు తీసుకురావడానికి భారత్ టెక్స్ ఒక ప్రత్యేకమైన ప్రయత్నంగా అభివర్ణించారు. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడంలో భారతీయ వస్త్ర పరిశ్రమ యొక్క వ్యవస్థాపక స్ఫూర్తిని ఆయన హైలైట్ చేశారు. భారత్ టెక్స్ భారతదేశం యొక్క ఆకర్షణను నమ్మకమైన, స్థిరమైన సోర్సింగ్ గమ్యస్థానంగా మరియు వస్త్రాలకు పెద్ద ఎత్తున పెట్టుబడి గమ్యస్థానంగా పునరుద్ఘాటిస్తుందని ఆయన



నొక్కి చెప్పారు. విలువ గొలుసు అంతటా పెద్ద ఎత్తున ఉపాధిని అందించే మరియు అన్ని సామాజిక రంగాలలోని ప్రజల జీవితాలను తాకే సామర్థ్యాన్ని ఈ రంగం కలిగి ఉంది. ఆవిష్కరణ, సహకారం మరియు మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తి దాని ప్రధాన అంశంగా, ఈ కార్యక్రమం ప్రధాన మంత్రి 5 ఎఫ్ దార్శనికతకు ఒక స్వరూపం - వ్యవసాయం నుండి ఫైబర్ నుండి ఫ్యాక్టరీ నుండి ఫ్యాషన్ నుండి విదేశీ వరకు అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశాంగ మరియు జౌళి శాఖ సహాయ మంత్రి శ్రీ పబిత్ర మార్గెరిటా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జౌళి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి రచనా షాబీ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ పి. కుమరన్బీ జౌళి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ రోహిత్ కన్సల్బీ జౌళి మంత్రిత్వ శాఖ వాణిజ్య సలహాదారు శ్రీమతి శుభ్రబీ పరిశ్రమ నాయకులు మరియు అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఓటమితో మొదలైన ప్రస్థానం

## తెలంగాణ గొంతుక గా ఎలా ఎదిగింది

## చింతమడక నుండి సీఎం వరకు కెసిఆర్ జీవితంలో ముఖ్య ఘట్టాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గెలుపు, ఓటమి, అవమానాలు, పొగడ్తలు అంతా అయిపోయిందని అనుకునే సమయంలో నిప్పురవ్వలా తిరిగి పైకి లేచే తత్వం. కేసీఆర్.. ఈ మూడు అక్షరాలను తెలంగాణ ప్రజలు అంత సులభంగా మర్చిపోలేరు. ఫిబ్రవరి 17వ తేదీ కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలు, ఆసక్తికర విషయాలు సూర్య పాఠకుల కోసం 1954 ఫిబ్రవరి 17వ తేదీన కల్వకుంట్ల రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు ప్రస్తుత సిద్ధిపేట జిల్లా చింతమడక గ్రామంలో జన్మించారు కల్వకుంట్ల చంద్రశేఖరావు. నిజానికి కేసీఆర్ పూర్వీకులది సిరిసిల్లా జిల్లా నర్మాలా. అయితే అక్కడ మానేరు నదిపై నిర్మించిన జలాశయం కారణంగా భూమిని కోల్పోయిన కేసీఆర్ కుటుంబం, పరిహారం తీసుకుని చింతమడకలో స్థిరపడ్డారు. కేసీఆర్ ప్రాథమిక విద్యభ్యాసం అంతా దుబ్బాకలో జరిగింది. దుబ్బాకలో కెసిఆర్ గురువుల దగ్గర ఉండి విద్యనభ్యసించారు. ఆ తర్వాత హైస్కూల్లో చదువు కోసం కేసీఆర్ సిద్ధిపేట వెళ్లారు. అక్కడ హై స్కూల్ విద్యను పూర్తి చేశారు. 1969లో 14 ఏళ్ల వయసులో ఉన్నప్పుడే ఆయనకు శోభతతో వివాహం జరిగింది. వివాహం తర్వాత సిద్ధిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర, రాజనీతి శాస్త్రం, తెలుగు సాహిత్యంలో బీఏ పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచే కేసీఆర్కు నాయకత్వ లక్షణాలు, రాజకీయంపై ఆసక్తి ఉండేది.

**ఓటమితో మొదలైన ప్రారంభం..** ఇంటర్ చదువుతున్న సమయంలోనే సంజయ్ గాంధీ స్థాపించిన యూత్ కాంగ్రెస్లో చేరాడు. డిగ్రీలో కేసీఆర్ విద్యార్థి నాయకుడిగా ఉండేవాడు. విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తొలిసారి పోటీ చేసిన కేసీఆర్ ఓటమి పాలయ్యాడు. అయితే ఆ ఓటమి రాజకీయాల్లోకి రావాలన్న కేసీఆర్ ఆశను ఏమాత్రం తగ్గించలేదు. రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్లారు. ఈ క్రమంలోనే ఎ. మదన్ మోహన్తో కేసీఆర్కు పరిచయం ఏర్పడింది. డిగ్రీ పూర్తి కాగానే మదన్ మోహన్ దగ్గర శిష్యుడిగా చేరాడు. మదన్ మోహన్తో ఏర్పడ్డ సానిహిత్యమే కేసీఆర్లో తెలంగాణపై ఆసక్తి మొదలైంది. 1978లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో మదన్ మోహన్ తరపున కేసీఆర్ ప్రచారాలు చేపట్టారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులయ్యారు. 1980లో సంజయ్ గాంధీ మరణం తర్వాత కేసీఆర్కి ఏం చేయాలో అర్థం కాలేదు. సుమారు 13 ఏళ్ల పాటు కాంగ్రెస్లో ఉన్న కేసీఆర్ 1983లో ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేయగా ఆ పార్టీలో చేరారు. కేసీఆర్లోని నాయకత్వ లక్షణాలు చూసిన ఎన్టీఆర్ 1983లో తొలిసారి సిద్ధిపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. అయితే కేసీఆర్ తన గురువు మదన్మోహన్ పై పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నికల్లో మదన్ మోహన్ పై కేవలం 877 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 1985లో సిద్ధిపేట నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి టి. మహేందర్ రెడ్డిపై విజయం సాధించారు. ఆ తర్వా 1987-88 మధ్యలో రాష్ట్ర సహాయ మంత్రిగా పనిచేశారు. కరువు నియంత్రణ మంత్రిత్వశాఖ మంత్రిగా 1988-89 మధ్యలో పనిచేశారు..1989 నుంచి 1993 వరకు టీడీపీ మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1989లో సిద్ధిపేట నియోజకర్గం నుంచి గెలుపొందారు. 1992లో పబ్లిక్ అండర్టేకింగ్స్ కమిటీకి చైర్మన్గా ఏడాది పాటు వ్యవహరించారు. 1993లో ఏడాది పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1995 నుంచి 96 వరకు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. 1997 నుంచి 2000 వరకు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు.



**మలుపు తిప్పిన సంఘటన..** కేసీఆర్ రాజకీయ జీవితాన్ని 1999 సంవత్సరం మలుపు తిప్పిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో టీడీపీ మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలోనే చంద్రబాబు సీబీఐ మాజీ డైరెక్టర్ విజయరామరావు టీడీపీలో చేరారు. 1999 ఎన్నికల్లో విజయరామరావు ఖైరతాబాద్ నుంచి విజయం సాధించారు. ఆ సమయంలో చంద్రబాబు విజయరామరావుకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి కేసీఆర్కు డిప్యూటీ స్పీకర్గా పదవి ఇచ్చారు.

ఈ కారణంగానే కేసీఆర్ టీడీపీకి రాజీనామా చేశారని చెబుతుంటారు. అయితే కేసీఆర్ మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ నేతలు చెబుతారు. 1991 నుంచి 2001 వరకు డిప్యూటీ స్పీకర్గా సేవలందించిన కేసీఆర్. 2001లో టీడీపీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2003లో న్యూ స్టేట్స్ నేషనల్ ఫ్రంట్ కన్వీనర్గా సేవలందించారు. 2004లో 14వ లోక్సభ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలుపొంది తొలిసారి ఢిల్లీకి వెళ్లారు. ఆ తర్వాత క్యాబినెట్ హెూదాలో కార్మిక మంత్రిగా సేవలందించారు. అయితే 2006 సెప్టెంబర్ 23న లోక్షభకు రాజీనామా చేసిన కేసీఆర్ అదే ఏడాది డిసెంబర్ 7న జరిగిన ఉప ఎన్నికల్లో కరీంనగర్ నిజయోకవర్గం నుంచే గెలుపొందారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంతో కలిసి టీఆర్ఎస్ పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో టీడీపీ ఓటమిపాలైంది. ఈ సమయంలో ఎంపీగా గెలిచిన కేసీఆర్, నరేంద్రలు ఇద్దరు యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా పనిచేశారు. రాష్ట్రంలో కెప్టెన్ కాంతారావు, హరీష్ రావు, నాయిని నర్సింహరెడ్డిలకు మంత్రి అవకాశం ఇచ్చారు వైఎస్సార్. అయితే 2006లో కాంగ్రెస్ విధానాలు నచ్చని కేసీఆర్ యూపీఏ నుంచి వైదొలిగి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. కరీంనగర్ నుంచే మళ్లీ పోటీ చేసి విజయం సాధించడం విశేషం. ఇక 2009లో కేసీఆర్ టీడీపీతో చేతులు కలిపారు. తెలంగాణ సాధనే తమ ఏకైక లక్ష్యమని ఇందుకోసం ఎవరితో అయినా పొత్తుకు సిద్ధమని ఆ సమయంలో కేసీఆర్ తేల్చి చెప్పారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి గెలిచింది. టీడీపీ కూటమి పరాజయం మూటగట్టుకుంది. ఇక ఆ తర్వాత 2009 సెప్టెంబర్ 2వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఆ తర్వాత ఉద్యోగుల స్థానికత అంశంపై కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, ఆ తదుపరి దీక్ష విరమించడంతో యూనివర్సిటీ విద్యార్థులు నిరసన గలాన్ని వినిపించడంతో నిరసన దీక్షను కొనసాగిస్తున్నానని ప్రకటించారు. దీంతో నిమ్స్ లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. ఆ తర్వాత జరిగిన పరిణామ క్రమంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు కావడం తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతం కావడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాక తప్పలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తదుపరి రెండోసారి కూడా అధికారం చేపట్టి రెండో ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి బాధ్యతలు చేపట్టారు, మూడోసారి టిఆర్ఎస్ వరాజయం పాలు కావడంతో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ అసెంబ్లీకి రావడం లేదని విమర్శలు మూట కట్టుకుంటున్నారు.



# ఈడబ్ల్యూఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాటం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు అన్నారు. బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో బీసీ బాంధవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్య రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ పేరట 10% రిజర్వేషన్ కల్పించి బీసీ సమాజానికి అన్యాయం చేసింది ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ బీసీ పేరిట 10 శాతం ముస్లింలను బీసీలలో చేర్చింది. దీనివల్ల బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులుగా వాడు మెంబర్లుగా బిసి ల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుంది. ఈ విధంగా బీసీ సమాజం నష్టపోయే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నటువంటి బీసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. బిసి జనాభాను తక్కువ చేసి జరిగిందని శాస్త్రీయంగా కుల గణన శాస్త్రీయంగా జరగలేదని జగమెరిగిన సత్యం. అందుకే శాస్త్రీయంగా నిజాయితీగా రీ సర్వే చేసి స్పష్టమైన బీసీ జనాభా లెక్క తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల్లో 42 శాతం గురించి మాట్లాడుకోవడం సమంజసంగా ఉంటుంది. బీసీ సమాజానికి చేసిన వాళ్ళం అవుతాం అని అన్నారు. అగ్రవర్ణాల 10 శాతం ఓట్ల కోసం బిజెపి వారికి రిజర్వేషన్ కల్పించిందని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ముస్లింల 10 శాతం ఓట్ల కోసం బీసీ జనాభాలో మిళితం చేసింది. అవునన్నా కాదన్నా ఇది పచ్చి నిజం ఇది రాజకీయ క్రీడ ఓటు బ్యాంకు రాజకీయాలు ఈ దేశంలో ఇది రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, డాక్టర్ రఘునందన్, కరుణ శ్రీధర్, తులా మధు,బెల్లం కొండ మురళి,రంగు రాజెశం, గాండ్ల తెలీకుల జిల్లా అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్, సంపత్ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు భూపల్లి చంద్రశేఖర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నారం కనకయ్య, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, పొట్టేల మల్లేష్, కర్ణ కంటి రవీందర్ ఆకుతోట పద్మావతి, రొడ్డ స్వర్ణలత చెన్నూర్ ఉమాదేవి, పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు పెంచాలి

● బీసీ కమిషన్ సిఫార్సులతోనే రాజకీయ, విద్య, ● ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలి

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించ దానికి అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేయడానికి నిర్ణయించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మీడియా తో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రామా ణిక పద్ధతులను అవలంబించకుండా తొందర పాటు చర్యలు తీసుకుంటే బిసిలకు మేలు జరగదన్నారు. ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రామాణిక పద్ధతులను పాటించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు.ఏసంస్థలు చేయాల్సిన పనులు ఆ సంస్థ లకు బాధ్యతలను అప్పగించడం న్యాయ సమ్మతంగా ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రభుత్వమే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకో వడం, వాటిని అమలు చేసే ప్రయత్నం చేసినప్పు డు ఆశించిన ఫలితాలు సాధ్యం కావని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వరకు ఇప్పటికే జరిగిన సర్వేలో నమోదు కాని కుటుంబాల వారికి తిరిగి వివరాలను నమోదు చేసే అవకాశం కల్పించిందన్నారు. అనంతరం సామాజిక, ఆర్థిక కులసర్వే లో సేకరించిన గణాంకాలు, సమాచారం ఆధారంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి వీలుగా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యా, ఉద్యోగ రంగాలకుగాను రాజకీయ రంగానికి గాను రిజర్వేషన్ల కల్పనకు రెండు వేరు వేరు బిల్లులను ఇక్కడి చట్టసభల్లో ప్రవేశి పెట్టి, ఆ సభలు ఆమోదించిన అనంతరం గవర్నర్ సంతకంతో చట్టాలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కాగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్లకు సంబంధించిన సిఫారసుల నిమిత్తం బూసాని వెంకటేశ్వరరావు డెడికేటెడ్ కమిషన్ ఇప్పటికే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లను నిర్ణయించి నివేదిక సమర్పించాల్సి ఉందన్నారు. కాగా ఇప్పటికే ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక విషయంలో బిసి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయన్నారు. తొందరపడి నివేదిక ఎందుకు సమర్పించాల్సి వచ్చిందనే విమర్శలను ఎదుర్కొంటున్న విషయం గమనించదగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సామాజిక కుల సర్వే వివరాలను ఇప్పటి వరకు పూర్తిగా కులాల వారీగా అధికారికంగా ప్రకటించలేదని, డెడికేటెడ్ కమిషన్కు కూడా ఆ వివరాలు అందజేసినట్లు సమాచారం లేదన్నారు. ఇదిలా ఉండగా విద్యా, ఉద్యోగ రంగా లలో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించ దానికి వీలుగా ప్రభుత్వం నిర్ణయించడం అసెంబ్లీలో బిల్లు పెట్టడానికి సిద్ధమవడం శుభసూచకమేనన్నారు. అయితే రాజకీయ రిజర్వేషన్ల విషయంలో డెడికేటెడ్ కమిషన్ సిఫారసులు ఎలాగైతే అవసరమో, విద్యా, ఉద్యోగ రంగాల రిజర్వేషన్ల విషయంలో కూడా బిసి కమిషన్ సిఫారసులు అవసరమని, అందుకు గాను సమగ్రమైన అధ్యయనం, విశ్లేషణలు, సిఫారసులతో కూడిన నివేదిక అనివార్యమని ప్రభుత్వం గమనించాల్సి ఉందని గుజ్జ సత్యం అభిప్రాయపడ్డారు. మార్చి మొదటి వారంలోనే ప్రభుత్వం ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టడానికి సన్నద్ధమవడం తొందరపాటు చర్య అవుతుం దన్నారు. ఎందుచేతనంటే కులసర్వే గణాంకా లు, సమాచారమును పూర్తి స్థాయిలో డెడికేటెడ్ కమిషన్కు, బిసి కమిషన్కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అందజేయాల్సి ఉంటుంద న్నారు. అనంతరం ఈ రెండు కమిషన్లు నిశితంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ రెండు కమిషన్లు ప్రభుత్వానికి సమర్పించే నివేదికలు అత్యంత శాస్త్రీయంగా ప్రామాణికంగా ఉండాలన్నారు. ఆదరా బాదరాగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల బిసి వర్గాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని అందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తుందని, కాగా బిసి కమిషన్ నుండి సిఫారసులతో కూడిన నివేదిక తీసుకోవాలన్న ఆలోచనలె ప్రభుత్వం లేనట్టు, ప్రభుత్వ వ్యవహార సరళిని బట్టి తెలుస్తుందన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సర్వే చేసిన అనంతరం, నేరుగా బిసి రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ అసెంబ్లీలో బిల్లుపెట్టి చట్టం చేసిందన్నారు. అయితే బిసి కమిషన్ సిఫారసులు లేని కారణంగా అక్కడి హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ప్రస్తుతం బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం చట్టాలు చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వంను ఒప్పించి అక్కడి ఉభయ సభల ఆమోదం అనంతరం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్పించాలనే ప్రయ త్నం చేయనున్నట్లు ప్రకటించడం గొప్ప ఆలోచన అన్నారు. కాగా ప్రామాణిక పద్ధతులను పాటించకుండా, రాజకీయ ఆలోచనలతో ముందుకు వెళితే ప్రయోజన శూన్యం అని గమనించాలని గుజ్జ సత్యం సూచించారు. ఎందుచేతనంటే కేంద్రానికి పంపించే రిజర్వేష న్ల పెంపు రాష్ట్ర చట్టాల వెంబడి, ఆయా కమిషన్లు ఇచ్చే నివేదికలు కూడా జతచేయాల్సి ఉంటుందన్నారు. ఆ నివేదికలలో రిజర్వేషన్ల పెంపు అనివార్యతను కమిషన్లు సాధికా రికంగా నిరూపించాల్సి ఉంటుందన్నారు. అందుకు గణాంకాలు, సమాచారంతో కమిషన్లు పాటించిన ప్రమాణిక పద్ధతులలో భాగంగా తులనాత్మక అధ్యయనం, సామాజిక, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలోనిర్దిష్టమైన వెనుకబాటుతనమును రుజువు చేయాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా 'మేము చట్టాలను చేసి మీకు పంపించాం మీరు ఎట్టి పరిస్థితులలో ఒప్పుకోవాల్సిందే' అనే వాదనతో ముందుకెళితే అభాసుపాలు కాకతప్పదన్నారు. ఈ చట్టాలను, కమిషన్ నివేది కలను కేంద్రప్రభుత్వ సంబంధిత మంత్రిత్వశాఖ సమగ్రంగా అధ్యయనం చేస్తాయన్న విషయం ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రసిద్ధ మండల్ కమిషన్ కేసు ఇంద్రాసహానీ కేసులో సుప్రీంకోర్టు 1992 లోనే 50 శాతం రిజర్వేషన్లు దాటడానికి వీలు లేదని తీర్పుని వ్వడం జరిగిందని, ఇది దాటాలన్నప్పుడు ప్రత్యేక పరిస్థితులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సాధికారికంగా రుజువు చేయాల్సి ఉంటుంది న్నారు. అలా చేయకుండా కేవలం చట్టాలను రూపొందించి 9వ షెడ్యూల్లో పెట్టాలని చేసే ప్రయత్నాలు విఫలమవుతాయ న్నారు. అంతే గాక ఐఆర్ కొల్హో కేసులో రాజ్యాంగ ధర్మాసనం 9వ షెడ్యూల్ విషయంలో రాజ్యాంగ

మౌళికతకు విఘాతం కలిగించే దిశగా ఎలాంటి చట్టాలను అయినా 9వ షెడ్యూల్లో చేర్చితే న్యాయ సమీక్షకు స్వీకరిస్తామని తీర్పునివ్వడం జరిగింద న్నారు. ఈ నేపథ్యంగా పరిశీలించినప్పుడు కూడా సుప్రీంకోర్టు ముందుకూడా తెలంగాణ చట్టాలు కమిషన్ల నివేదికలు న్యాయ సమీక్షలు ఎదుర్కొని నిలబడే విధంగా ఉండాల్సిన అవస రం అనివార్యమైందని ప్రభుత్వం గమనించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పెట్టే ముందు రాష్ట్ర బిసి కమిషన్ ద్వారా సమగ్ర నివేదిక పొంది ముందుకెళ్లాలని గుజ్జ సత్యం కోరారు.

# కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కుదేల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీ కి ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రతిపక్షాల తీరు పార్లమెంటులో విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు. కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారని, కాంగ్రెస్ పార్టీని కానీ కేసీఆర్ను కానీ ప్రజలు నమ్మే విధంగా లేరని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందే కేసీఆర్ అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిలదీయడం ఎంటన్నారు. కాళేశ్వరంపై అధికారులను ప్రశ్నిస్తే కేసీఆర్ చెప్పినట్లే చేసామని చెబుతున్నారు. కేంద్రంలో 70 మందికి పైగా మంత్రులు ఉంటే.. అందులో 30 మందికి పైగా బీసీలే ఉన్నారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# సీఎం రేవంత్‌కు ధర్మపురి సవాల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోవుతోన్న హైడ్రాను.. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా? అని సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా? అని సూటిగా ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం నిజామాబాద్లో ఎంపీ అర్వింద్ కుమార్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలలో ఎవరి వల్ల అధికంగా ఆదాయం వస్తుందో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితమైందని చెప్పారు. ఆ పార్టీ అధినేత కేసీఆర్ శకం.. సైతం ముగిసిందన్నారు. భారతదేశాన్ని కాషాయమయం చేయటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేయటం బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి కులాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. మోడీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు. హామీలు తీర్చలేక రేవంత్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఎంపీ అర్వింద్ గుర్తు చేశారు. ఇక బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ సైతం నిజామాబాద్లో మాట్లాడుతూ.. మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని.. అయితే ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితమైందన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని తెలిపారు. ఉద్యోగాలు సైతం ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు ఎందుకు ఓట్లెయ్యాలని ప్రశ్నించారు. అంతేకాదు.. టీచర్లకు డీఏలు, పీఆర్సీలు ఇవ్వలేదన్నారు. అలాంటి వారు.. ఓట్లు ఎలా అడుగుతారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కులాల మధ్య చిచ్చు పెడుతూ.. కుల రాజకీయలు చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనతో బీసీల పొట్టగొడుతున్నారన్నారు. ముస్లింల కోసమే ఈ కుల గణన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి కుల గణనపై చిత్తశుద్ధి లేదన్నారు. అందుకే రీ సర్వే చేస్తున్నారంటూ ఎంపీ బీజేపీ డి. అర్వింద్ కుమార్ ఆరోపించారు.

# కోటమర్పల్లి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన చామల రఘుపతి రెడ్డి..!

● గల్లీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో పదవులు నిర్వహించిన సీఆర్ఆర్ ● ప్రసాదన్న గెలుపులో కీలక పాత్ర పోషించిన సీఆర్ఆర్ ● ప్రస్తుతం టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా కొనసాగుతున్న చామల రఘుపతి రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 16):కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కోటమర్పల్లి గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో చామల చంద్రారెడ్డి,చామల నర్సమ్మ దంపతులకు వారసుడిగా చామల రాఘుపతి రెడ్డి 1968 అక్టోబర్ 18వ తేదిన జన్మించారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన చామల రాఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) తనకు ఊహ తెలిసిన నాటి నుంచి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన,సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందాలనే సంక ల్పంతో రాజకీయాల వైపు మొగ్గు చూపారు.అదే విధంగా అప్పుడు మర్పల్లి మండలం నుంచి ఎంపిటిసిగా పోటో చేసిన గ డ్డం ప్రసాద్ కుమార్(ప్రస్తుత రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్) స్పూర్తితో రాజకీయాల్లో వచ్చారు.తనకు రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆలోచన వచ్చిన నాటి నుంచే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అధికారంలో ఉన్న,పార్టీ అధికారం కోల్పోయిన అదే పార్టీలో ఉంటూ పట్టు వదలని విక్రమార్కుడిలా పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పోరాడాడు.చామల రాఘుపతి రెడ్డి గల్లీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ ఎన్నో అవమానాలను,కష్టాలను ఎదుర్కోని ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రస్తుతం టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. చామల రాఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) గల్లీ నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన చామల రాజకీయ ప్రస్థానాన్ని "సూర్య"దినపత్రిక ప్రత్యేక కథనాన్ని మీ ముందు ఉంచుతుంది.గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన చామల రాఘుపతి రెడ్డి(సీఆర్ఆర్)కు మొట్టమొదటిగా కాంగ్రెస్ పార్టీ 2015 సంవత్సరంలో ఉమ్మడి రంగారెడ్డి కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించింది.2015 నుంచి 2017 వరకు ఆయన ఉమ్మడి రంగారెడ్డి కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా కొనసాగి రంగారెడ్డి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ఆయన పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తిస్తూ పార్టీ 2017 సంవత్సరంలో ఆయనను వికారాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించారు.ఆయన వికారాబాద్ అసెంబ్లీ నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో సోషల్ మీడియా కమిటీలు వేసి పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విసృత ప్రచారం నిర్వహించి ఆ పోస్టుకు న్యాయం చేశారు.సీఆర్ఆర్‌ను పార్టీ 2018 సంవత్సరంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీగా నియమించారు.2018 నుంచి 2022 వర కు ఆయన టీపీసీసీ జాయింట్ సెక్రటరీగా కొనసాగారు.2022 సంవత్సరంలో పార్టీ ఆయనను కాంగ్రెస్ పార్టీ డాటా అండ్ టెక్నాలజీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్,టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా నియమించింది.2023 సంవత్సరంలో సీఆర్ఆర్‌ను పార్టీ కాంగ్రెస్ పార్టీ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్(ఎల్‌డిఎం) వికారాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా నియమించారు.ఆయన ఎల్‌డిఎం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ లీడర్‌షిప్ ను తయారు చేశారు.అంతేకాకుండా 2023 సంవత్సరంలోనే సీఆర్ఆర్ టీపీసీసీ సోషల్ మీడియా చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్‌గా,టీపీసీసీ వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.ప్రస్తుతం చామల రాఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్నారు.

★ప్రసాదన్నకు నమ్మిన 'బంటు'లా ముద్ర పడిన చామల(సీఆర్ఆర్).....

ప్రస్తుత రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నమ్మిన "బంటు"గా చామల రఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) ముద్ర వేసుకున్నారు.కష్టాల్లో,సుఖాల్లో ప్రసాదన్న వెన్నంటే ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.2014, 2018 ఎన్నికల

లో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ఓటమి చవిచూసిన ఎలాంటి అధైర్య పడకుండా పార్టీని బలోపేతం చేయటమే,ప్రసాదన్నను గెలిపించడమే లక్ష్యంగా ముందుకు సాగారు.2014లో తెలంగాణా సెంటిమెంట్ కారణంగా



వికారాబాద్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందగా ప్రసాదన్న ఓడిపోయారు.అదే విధంగా 2018 ఎన్నికలలో త్రి ముఖ పోరు కారణంగా ప్రసాదన్న ఓడిపోయారు.రెండూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రసాదన్న ఓటమి పొందిన తర్వాత ఎంతో మంది ఆయన అనుచరులు,సీనియర్ నాయకులు ప్రసాదన్నను వదిలి వెళ్లిన చామల రఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) మాత్రం ప్రసాదన్న వెంట నమ్మకంగా ఉంటూ ప్రసాదన్న గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు.

★ప్రసాదన్న గెలుపులో కీలకపాత్ర పోషించిన చామల(సీఆర్ఆర్)....

2014, 2018 ఎన్నికలలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ ఓటమి చవిచూసిన తర్వాత

2023 జరిగే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో ప్రసాదన్నను గెలిపించాలనే లక్ష్యంతో చామల రఘుపతి రెడ్డి చాలా ప్రణాళికలు రూపొందించారు.ఆ ప్రణాళికలను పక్కగా అమలు చేసి గెలుపులో కీలకంగా వ్యవహరించారు.గత రెండూ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను గుర్తించి ఆ పొరపాటు మళ్లీ జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించి 2023 ఎన్నికల్లో వికారాబాద్ ఎమ్మెల్యేగా ప్రసాద్ కుమార్ గెలుపుకు తన వంతు కృషి చేశారు.అసంబ్లీ ఎన్నికల సమయంలో వికారాబాద్‌లో "వార్ రూం"ను ఏర్పాటు చేసి ప్రసాదన్న గెలుపులో చామల రఘుపతి రెడ్డి(సీఆర్ఆర్) కీలక పాత్ర పోషించారు.

# తస్మాత్ జాగ్రత్త : ఏసీబీ డీజీ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సైబర్ కేటుగాళ్లు కొత్త కొత్తమార్గాలకలో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులను ఏసీబీ అదికారులం అంటూ భయపెడుతున్నారు. ఈ విషయంపై ఏసీబీ డీజీ అలర్ట్ చేశారు. పోలీసులు ఎంతగా అవగాహన కల్పిస్తున్న ఏదో ఒక ప్రాంతంలో ప్రజలు మోసపోతునే ఉన్నారు. సైబర్ కేటుగాళ్ల చేతిలో పడి రూ.లక్షల్లో తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. సామాన్యుల నుంచి ప్రభుత్వ అధికారుల వరకు మోసగాళ్ల వలలో చిక్కి భారీగా నష్టపోతున్నారు. కేటుగాళ్ల పట్ల ఎన్ని చర్యలు తీసుకుంటున్న మళ్లీ మళ్లీ ఏదో ఒక రూపంలో మోసాలకు పాల్పడుతునే ఉన్నారు. తాజాగా యాదాద్రి జిల్లాలో ఓ ఎమ్మార్వోకు ఏసీబీ అధికారిని అంటూ ఓ కేటుగాడు కుచ్చుటోపీ పెట్టాడు. అవినీతికి పాల్పడుతున్నావ్ అంటూ మోసగాడు డబ్బులు డిమాండ్ చేశాడు. అరెస్టు చేయకుండా ఉండాలంటే తాను చెప్పిన ఖాతాలో డబ్బులు వేయాలని బెదిరించాడు. డబ్బులు వేస్తే ఏం పట్టించుకోమని నమ్మబలికాడు. ఎమ్మార్వో భయపడిపోయి కేటుగాడు చెప్పిన ఖాతాల్లో డబ్బులు వేశాడు. సుమారుగా రూ. 3 లక్షల 30 వేలను ఆన్లైన్ ద్వారా ఎమ్మార్వో దామోదర్ బదిలీ చేశారు. అయితే, ఏసీబీ పేరుతో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యవహారంపై ఏసీబీ డీజీ స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు నమోదు చేయకుండా ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఏసీబీ పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన వెంటనే ఏసీబీకి, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. మీపై కేసు లేకుండా చూస్తామంటూ డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని సలహా ఇచ్చారు. అలాంటి నకిలీ కాల్స్ను నమ్మవద్దని అన్నారు. ఏసీబీ అధికారుల పేరుతో ప్రభుత్వ ఉద్యోగులు లేదా సామాన్యులకు అలాంటి ఫేక్ కాల్స్ వస్తే టోల్ ఫ్రీ నెంబర్1కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని చెప్పారు. ఏసీబీ తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్లో కూడా వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుడు, బాధితుడి పేరు, వివరాలు రహస్యంగా ఉంచుతామని ఏసీబీ డీజీ పేర్కొన్నారు.

# ఎల్‌హెచ్‌బీలతో మరిన్ని రైళ్లు ప్రయాణికులకు పెద్దపీట



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించడంతో పాటు మెరుగైన భద్రతా ప్రమాణాలను కలిగి ఉన్న లింక్ హాఫ్మన్ బుష్(ఎల్హెచ్బీ) ప్యాసింజర్ బోగీలను ఇకపై మరిన్ని రైళ్లలో ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ భావిస్తోంది. బోగీ నుంచి వచ్చే శబ్దం, కుదువులు తక్కువగా ఉండటంతో వీటిలో ప్రయాణానికి జనం ఎక్కువగా ఆసక్తి చూవుతున్నారు. జర్మన్ సాంకేతికతతో తయారవుతున్న ఈ కోచ్లను తొలుత ఢిల్లీ–లక్నో మధ్య నడిచే శతాబ్ది ఎక్స్ప్రెస్ కోసం దిగుమతి చేసుకున్నారు. ఆపై టెక్నాలజీ షేరింగ్ ఒప్పందంతో దేశంలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీల్లోనూ ఈ బోగీలు తయారవుతున్నాయి. గతేడాది వరకు వివిధ కోచ్ ఫ్యాక్టరీల నుంచి సుమారు 50వేలకు పైగా ఎల్హెచ్బీలను తయారు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే 50శాతం రైళ్లకు ఎల్హెచ్బీ కోచ్లను వినియోగిస్తుండగా, 2030నాటికి అన్ని రైళ్లు ఎల్హెచ్బీ లేదా వందేభారత్ తరహా కోచ్లతోనే పరుగులు తీయనున్నాయి. తక్కువ బరువు.. ఎక్కువ పొడవు, వెడల్పుతో తయారైన ఎల్హెచ్బీ కోచ్లు ప్రయాణికుల సీటింగ్/బెర్తుల విషయంలో అధిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఎల్హెచ్బీ కోచ్లకు అమర్చిన యాంటీ టెలిస్కోపిక్ టెక్నాలజీ, అధునాతన ఎయిర్ డిస్క్ బ్రేక్ కారణంగా ప్రమాదాలు జరిగినప్పుడు, రైలు పట్టాలు తప్పినప్పుడు బోగీలు పల్టీ కొట్టకుండా ఉంటాయి. అలాగే, యాంటీ క్లైంబింగ్ సాంకేతికతతో లాక్ సెంటర్ బఫర్ కప్లర్ను కలిగి ఉండడం వలన ప్రమాదాలు జరిగినవుడు రైలు బోగీలు ఒకదానిపై మరొకటి ఎక్కకుండా ఉంటాయి. దీని వల్ల రెస్క్యూ ఆపరేషన్ సులువు కానుంది. మరోవైపు, ఎల్హెచ్బీ కోచ్లు మెరుగైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయి. వీటిని గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించేందుకు అనువుగా రూపొందించారు. ఈ కోచ్లలో ఉపయోగించిన సామగ్రి అగ్ని నిరోధకతను కలిగి ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించకుండా కట్టడి చేసేందుకు వీలవుతుంది. అలాగే, కుదువులు లేని ప్రయాణం కోసం ఈ కోచ్లను వెస్టిబ్యూల్ డిజైన్తో రూపొందించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుస్తున్న పలు రెగ్యులర్, స్పెషల్ రైళ్లకు ఎల్హెచ్బీ కోచ్లను వినియోగిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే గోదావరి, విశాఖ, ఫలక్నుమా ఎక్స్ప్రెస్లు.. న్యూఢిల్లీ వైపు వెళ్లే తెలంగాణ, దక్షిణ్.. ముంబై వైపు వెళ్లే హుస్సేన్ సాగర్.. తిరుపతి వైపు వెళ్లే నారాయణాద్రి, పద్మావతి, సింహపురి ఎక్స్ప్రెస్లన్నీ ఎల్హెచ్బీ కోచ్లతోనే నడుస్తున్నాయి. తిరుపతి వైపు వెళ్లే వెంకటాద్రి, చెన్నై, శబరి ఎక్స్ప్రెస్లు.. విజయవాడ వైపు వెళ్లే నర్సాపూర్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్లను త్వరలోనే ఎల్హెచ్బీ కోచ్లతో నడపాలని దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తోంది.

# మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) నూతన కార్యవర్గం

● అధ్యక్షుడిగా రమణ కృష్ణ కిరణ్ దుద్దాగి ● కొలువుదీరిన మాటా నూతన బోర్డు

● సలహా మండలి సభ్యుడిగా మాటా ఫౌండర్ శ్రీనివాస్ గనగోని ● 5 లక్ష్యాలను ప్రకటించిన నూతన అధ్యక్షుడు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డల్లాస్, టెక్సాస్: అమెరికాలోని ప్రముఖ తెలుగు సంఘం 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాట) నూతన అధ్యక్షునిగా రమణ కృష్ణకిరణ్ దుద్దాగి ప్రమాణ స్వీకారం చేశారు. డల్లాస్లో జరిగిన 'మాటా' నూతన బోర్డు సమావేశంలో సమానత్వానికి ప్రతిబింబంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ బబమంత్రాల పఠనం మధ్య రమణ కృష్ణకిరణ్ దుద్దాగి బాధ్యతలు స్వీకరించారు. 2025–2026 వ్యవధికి రమణ కృష్ణ కిరణ్ దుద్దాగి అధ్యక్షునిగా కొనసాగుతారు. ఈ సందర్భంగా 'మాటా' వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని సలహా మండలి సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం శ్రీనివాస్ గనగోని అనుభవం, మార్గదర్శకత్వం కొనసాగుతుందని ఈ సందర్భంగా నూతన బోర్డు తెలిపింది. తెలుగు సమాజ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మాటా సంఘం నూతన నాయకత్వ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తన పదవీకాలంలో అనూహ్యమైన అభివృద్ధి సాధించి, అనేక సమాజాలకు చేరుకుని అవిస్మరణీయమైన ప్రభావాన్ని చూపిందని ఆయన గుర్తుచేశారు. శ్రీనివాస్ గనగోని సలహా మండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించి, భవిష్యత్తును మరింత ముందుకు నడిపేందుకు తన అనుభవాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించనున్నారు. 'ది ల్యాండ్' మ్యాగజైన్ వారి 2024–25 టైటిల్కు ఎంపికై, సత్య నాదెళ్ల, పవన్ కళ్యాణ్ వంటి మహోన్నత వ్యక్తులతో పాటు పురస్కారాన్ని అందుకోవడం, సమాజంపై ఆయన చేసిన గొప్ప ప్రభావానికి ఘనత చాటి చెబుతోంది. అనంతరం వ్యవస్థాపకులు, సలహా మండలి సభ్యులు ప్రదీప్ సమల, జితేందర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. వారు మాటా పాటించే ముఖ్యమైన విలువలను గురించి తెలువుతూ, సమాజ సేవ, నాయకత్వంలోని సవాళ్లు, అవకాశాలను వివరించారు. జితేందర్ రెడ్డి 'మాటా' భవిష్యత్ మార్గాన్ని స్పష్టం చేస్తూ, కొత్త నాయకత్వ బృందాన్ని మరింత ముందుకు సాగమని ప్రోత్సహించారు. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రమణ కృష్ణ కిరణ్ దుద్దాగి భవిష్యత్ కార్యాచరణ విధానాన్ని స్పష్టంగా ప్రకటించారు. ఈ పదవీకాలంలో కీలకమైన ఐదు లక్ష్యాలపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 'మాటా' 2026 మహాసభ నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు. ఇది తెలుగు సంస్కృతి, వ్యాపారం, యువజన నాయకత్వం, మహిళా సాధికారత కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను ప్రోత్సహించే ప్రాముఖ్యత కలిగిన సమ్మేళనం కానుంది. అలాగే, ఇదే వేదికపై 'మాటా ముచ్చట' అనే త్రైమాసిక వార్తా పత్రిక ప్రారంభించారు. ఇది సంస్థ విజయాలను, భవిష్యత్తు కార్యక్రమాలను సభ్యులకు తెలియజేస్తుంది. ఎగ్జిక్యూటివ్ కమిటీ: ప్రెసిడెంట్: రమణ కృష్ణ కిరణ్ దుద్దగి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్: ప్రవీణ్ గూడూరు, సెక్రటరీ: విజయ్ భాస్కర్ కలాల్, ట్రెజరర్: శ్రీధర్ గూడాల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్: నగేష్ చిలకపాటి, నేషనల్ కోఆర్డినేటర్: టోనీ జన్ను, జాయింట్ సెక్రటరీ: రాజ్ ఆనందేషి, కోమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్: స్వాతి కళ్యాణ రెడ్డి, ప్రోగ్రామ్స్ ఈవెంట్స్ డైరెక్టర్ బెల్లంకొండ, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్: మహేందర్ నరాల, అడిషనల్ సెక్రటరీ: శ్రీధర్ పెంట్యాల, స్పిరిచువల్



మెంబర్షిప్ డైరెక్టర్: శిరీషా గుండపనేని, హెల్త్ వెల్నెస్ డైరెక్టర్: డా. సరస్వతి లక్కసాని, పబ్లిసిటీ పీఆర్ మీడియా: ప్రశాంత్ శ్రీపేరంబుదురు, స్పోర్ట్స్ డైరెక్టర్: సురేష్ ఖజానీ, ఇండియా కోఆర్డినేటర్: డాక్టర్ విజయ్భాకర్ బొలగాం. బోర్డు అఫ్ డైరెక్టర్స్: మల్లిక్ బొల్లా, శ్రీనివాస్ తాటిపాముల, శ్రీనివాస్ గండె, ప్రసాద్ వావిలాల, విజయ్ గడ్డం, రామ్ మోహన్ చిన్నాల, బిందు గొంగటి, హరికృష్ణ నరుకుళ్లపాటి, జ్యోతి బాబు అవుల (జేబీ), బాబా సొంటియాన, రంగ సూరా రెడ్డి, మహేంద్ర గజేంద్ర. హానోరారి అడ్వైసోర్స్: డాక్టర్ స్టాన్లీ రెడ్డి, దాము గేదెల, ప్రసాద్ కునిశెట్టి, పవన్ దర్శి, జైదీప్ రెడ్డి, శేఖర్ వెంపరాల, డాక్టర్ హరి ఎప్పనపల్లి, ప్రేమ రొద్దం, బాబురావు సామల, వెంకటేష్ ముత్యాల, నందు బలిజ, డాక్టర్ సునీల్ పారిఖ్, అనిల్ గ్రాంధి, బాలాజీ జిల్లా, రఘు వీరమల్లు, గంగాధర్ వుప్పల. తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

# రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వంలో విద్యార్థులు చాలా అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. విద్యాలయాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంతడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్లో ట్వీట్ చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు గురుకులాలు ఎదిగాయని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తమై అధ్వాన్న స్థితికి చేరాయని విమర్శలు చేశారు. సరైన దిశానిర్దేశం లేక విద్యార్థులు దీన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాడు గురుకులాల్లో సీటు కోసం విద్యార్థులు పోటీ పడ్డారని చెప్పారు. నేడు గురుకులం పేరు చెబితే విద్యార్థులు డీలా పడిపోతున్నారని అన్నారు. నాడు కడుపునిండా అన్నం తిని–అనుకున్న లక్ష్యాలను సాధిస్తే నేడు అన్నమో రామచంద్ర అనే రోజులు వచ్చాయని చెప్పుకొచ్చారు. నాడు 41 వేల సీట్లకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష రాసేందుకు లక్ష 68 వేల దరఖాస్తులు వస్తే నేడు 51 వేల సీట్లకు గాను 80 వేల దరఖాస్తులే వచ్చాయన్నారు. ఏడాది పాలనలో 50 కి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్, ఇతర కారణాలతో మరణించినా కాంగ్రెస్ సర్కారులో కనీస చలనం లేదని మండిపడ్డారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కనీస పరామర్శ లేకపోగా అంత్యక్రియలకు, పరామర్శకు వెళ్లే ప్రతిపక్షం మీద ఈ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని ధ్వజమెత్తారు. ఈ సర్కారు నిర్లక్ష్యం తెలంగాణ భవిష్యత్తు అయిన భావితరాలకు శాపంగా మారిందని కేటీఆర్ విమర్శించారు.



# తొక్కిసలాటలకు బాధ్యులెవరు?

**రైల్వేస్టేషన్ల లో కాన రాని క్యూలైన్లు**

**క్రమశిక్షణ పాటించని ప్రయాణీకులు**

**ఘటనలు జరిగిన ప్రతిసారీ నామ్కే వాస్తే విచారణలు**

**తూతూ మంత్రంగా పరిహారాలిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు**

**ఢిల్లీ రైల్వేస్టేషన్ లో శనివారం రాత్రి తొక్కిసలాట జరిగి 18 మంది మరణించారు. వీరిలో 14 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మహాకుంభమేళా కు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో శనివారం రాత్రి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. దీంతో భక్తులు ఒక్కసారిగా పెద్ద సంఖ్య లో రైల్వేస్టేషన్ కు తరలివచ్చారు. దీంతో 14, 16 ప్లాట్ ఫామ్ నెంబర్ల వద్ద .పరిమితి కి మించి జనం గుమిగూడడంతోనే తొక్కిసలాట జరిగింది. ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు వెళ్లే భక్తులు రైల్వేస్టేషన్ కు చేరుకోగా.. అప్పటికే స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్ , భువనేశ్వర్-రాజధాని ఎక్స్ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడి తొక్కిసలాట జరిగి జనాలు ప్రాణాలు కోల్పోయారు. దేశంలోని రైల్వేస్టేషన్లలో తొక్కిసలాట ఘటన ఇదే మొదటిది కాదు. విపరీతమైన రద్దీ, అధికారుల వైఫల్యంతో గతంలో చాలా చోట్ల తొక్కిసలాట జరిగి పదుల సంఖ్య లో జనం ప్రాణాలు పోగొట్టుకున్నారు. అనేక మంది గాయాల పాలయ్యారు. ఆ ఘటనలేంటో చూద్దాం రండి..**

### ఎల్ఫిన్స్టోన్ స్టేషన్లో 22 మంది మృతి

2017 సెప్టెంబర్ 29న మహారాష్ట్ర ముంబయిలోని ఎల్ఫిన్స్టోన్ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో 22 మంది మరణించారు. 50 మంది గాయపడ్డారు. ఎల్ఫిన్స్టోన్, పరేల్ సబర్బన్ స్టేషన్లను కలిపే ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై తొక్కిసలాట జరిగింది. ఆఫీస్ వేళల్లో విపరీతమైన రద్దీ కారణంగా దుర్ఘటన జరిగింది. బైలోని ఎల్ఫిన్ స్టోన్ లోకల్ రైల్వేస్టేషన్ మీదుగా పలు రైళ్లు రావాల్సి ఉండడంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు చేరుకున్నారు. ఇంతలో ఒక్కసారిగా భారీ వర్షం ప్రారంభమైంది. అదే సమయంలో నాలుగు రైళ్లు స్టేషన్ కు వచ్చాయి. దీంతో ప్రయాణికులు హడావిడిగా దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది.

### అలహాబాద్ రైల్వేస్టేషన్లో 36 మంది మృతి

2013లో కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్లోని అలహాబాద్ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 36 మంది మృతి చెందారు. 50 మందికి పైగా గాయపడ్డారు. మౌని అమావాస్య స్నానం తర్వాత ఇళ్లకు తిరిగి వెళ్లేందుకు అలహాబాద్ జంక్షన్కు లక్షన్నర మందికి పైగా భక్తులు తరలిరావడంతో ప్లాట్ఫారమ్ నంబర్ 6లోని ఫుట్ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఈ సంఘటన జరిగింది. అయితే కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మాత్రం జనాన్ని నియంత్రించడానికి పోలీసులు లాఠీలు , కర్రలను ఉపయోగించడం వల్ల జనం భయాందోళనలకు గురయ్యారని పేర్కొన్నారు. ప్లాట్ఫారమ్పై చాలా మంది ఉన్నారు, రద్దీ ఎక్కువగా ఉంది. కుంభ మేళాకు వచ్చే ప్రయాణికుల కోసం ఎన్క్లోజర్లు ఏర్పాటు చేయబడ్డాయి, కానీ రద్దీ కారణంగా ఆ ఎన్క్లోజర్లు విరిగిపోయాయి. మా ఏర్పాట్లు సరిపోతాయని నేను ఇప్పటికీ నమ్ముతున్నానని ఓ ప్రయాణీకుడు చెప్పారు రైల్వే స్టేషన్లో, లక్షలాది మంది గంగానదిలో మునిగిన తర్వాత ఇంటికి



తిరిగి రావడానికి రైళ్లు ఎక్కడానికి ప్రయత్నించినప్పుడు నిలబడటానికి స్థలం లేదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు

### ప్లాట్ఫామ్ మార్చడంతో పరిగెత్తుతూ..

2004 నవంబర్ 13న న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో నలుగురు ప్రయాణికులు మృతి చెందగా, మరో 10 మంది గాయపడ్డారు. ఛత్పూజ కోసం ఇళ్లకు వెళ్లాలనుకున్న ప్రయాణికులు భారీ సంఖ్యలో బిహార్కు వెళ్లే రైలు కోసం ఓ ప్లాట్ఫామ్పైకి చేరుకున్నారు. అయితే అకస్మాత్తుగా రైలు వచ్చే ఫ్లాట్ఫామ్ మార్చడంతో ఆ రైలు ఎక్కేందుకు పరిగెడుతూ ఫుట్ ఓవర్బ్రిడ్జిపై తొక్కిసలాట జరిగింది.

### లక్నో రైల్వేస్టేషన్లో 16 మంది బీఎస్పీ కార్యకర్తలు మృతి

2002 సెప్టెంబరు 28 చార్బాగ్ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో దాదాపు 16 మంది బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బీఎస్పీ ర్యాలీ కోసం వేలాది మంది కార్మికులు లక్నో చేరుకోగా తొక్కిసలాట జరిగింది. ర్యాలీగా వెళుతున్న కార్యకర్తల్లో ఒకరు ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై పడటంతో.. అతడిని తొక్కివేయ కుండా మరికొందరు రక్షించడానికి ప్రయత్నించడంతో గందరగోళం ఏర్పడింది. ఈ గందరగోళంలో తొక్కిసలాట జరిగింది. ఈ సమయంలో కొందరు సద్భావనా ఎక్స్ప్రెస్ పైకి ఎక్కగా హై టెన్షన్ వైర్లు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యారు.

### సూరత్ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట

సూరత్ రైల్వేస్టేషన్లో 2023 నవంబర్ 23న తొక్కిసలాట జరిగింది. దీపావళి పండగ కోసం స్వస్థలాలకు వెళ్లేందుకు సూరత్ రైల్వేస్టేషన్లో జనం బారులుతీరారు. ఓకే సమయంలో జనం ఎక్కువ మంది రావడంతో తొక్కిసలాట జరిగింది. దాంతో ఒకరు చనిపోగా.. పలువురు గాయపడ్డారు ట్రైన్ ఎక్కేందుకు భారీగా జనం వచ్చారు. దాంతో తొక్కిసలాట జరిగిందని అప్పటిలో అధికారులు నివేదించారు.

## న్యూఢిల్లీలో

శనివారం రాత్రి, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో భయానక ఘటన చోటుచేసుకుంది. మహాకుంభ మేళా కోసం ప్రయాణికుల భారీ సంఖ్యలో రావడంతో స్టేషన్లో అల్లకల్లోలం జరిగింది. రైల్వే అధికారుల ప్రకారం, తొలుత ఒక మహిళ మెట్లపై నుంచి జారి పడింది. దీంతో ఆమె వెనుక ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడుతూ ఒకరి మీద మరొకరు పడిపోయారు. ఈ తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. రైల్వే సీనియర్ అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్లాట్ఫామ్ నంబర్ 14, 15 వద్ద ప్రయాగ్రాజ్కు వెళ్లే రైలు కోసం ప్రయాణికులు భారీగా చేరారు. ఉత్తర రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాంశు ఉపాధ్యాయ్ వివరాల ప్రకారం, ప్లాట్ఫామ్ 14 వద్ద పాట్నాకు వెళ్లే 'మగధ్ ఎక్స్ప్రెస్' నిలిచి ఉండగా, ప్లాట్ఫామ్ 15 వద్ద 'న్యూఢిల్లీ-జమ్మూ ఉత్తర సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్' నిలిచివుంది. ఈ సమయంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా పలువురు ప్రయాణికులు ప్లాట్ఫామ్ 14, 15 వైపు దిగుతున్నారు. ఈ క్రమంలోనే ఒక ప్రయాణికుడు జారి పడడంతో వెనక ఉన్నవారు ఒక్కరిపై ఒక్కరు పడిపోయారు. సమాచారం ప్రకారం, రైలు ఆలస్యంగా నడవడం, ప్రతి గంటకు 1,500 జనరల్ టికెట్ల విక్రయం జరగడం వల్ల న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో భారీ గందరగోళం ఏర్పడింది. అయితే, స్టేషన్లో ఉన్న ఓ కూలీ తెలిపిన వివరాల ప్రకారం, "మహాకుంభం మేళా ప్రయాణికుల రైలు కోసం ప్లాట్ఫామ్ను చివరి నిమిషంలో మార్చారు. ముందుగా 12వ ప్లాట్ఫామ్పై రైలు రానుందని ప్రకటించగా, కొద్ది సేపటికి అది 16వ ప్లాట్ఫామ్కు మారిందని వెల్లడించారు. ప్రయాణికులందరూ ఒక్కసారిగా పరుగెత్తడం వల్లే తొక్కిసలాట ఏర్పడింది. అయితే, రైల్వే అధికారులు మాత్రం దీనిని అంగీకరించడం లేదు. రైల్వే అధికారిక వర్గాల ప్రకారం, ప్లాట్ఫామ్ మార్పు సంబంధిత తప్పు ప్రకటన వల్లనే ఈ గందరగోళం ఏర్పడింది. దీంతో, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందిస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. అలాగే, తీవ్రంగా గాయపడినవారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష పరిహారం అందించనున్నట్లు వెల్లడించారు. ఈ విషాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోషల్ మీడియా వేదికగా "న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో ప్రజలు మరణించారని తెలిసి ఎంతో బాధ కలిగింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.



## బాంద్రా స్టేషన్లో గతేడాది అక్టోబర్ 24న

మహారాష్ట్ర ముంబయిలోని బాంద్రా రైల్వేస్టేషన్లో గతేడాది అక్టోబర్ 24న తొక్కిసలాట జరిగి 10 మంది గాయపడ్డారు. దీపావళి, ఛత్ పండగల కోసం ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్ లోని సొంతూళ్లకు వెళ్లేందుకు బాంద్రా%-%గోరఖ్పూర్ అంత్యోదయ ఎక్స్ప్రెస్లో ఎక్కే ప్రయాణికులు రైలు రావడానికి ముందు ఎదురుచూస్తున్న ప్రయాణికులకు చెందిన సీసీటీవీ ఫుటేజీ వైరల్గా మారింది. ఆదివారం తెల్లవారుజామున 2.44 గంటలకు 22 కోచ్లతో బాంద్రా-గోరఖ్పూర్ అంత్యోదయ ఎక్స్ప్రెస్ప్లాట్ఫామ్ మీదకు రావడంతో జనరల్ బోగీలో ఎక్కేందుకు ఒక్కసారిగా ప్రయాణికులు ఎగబడ్డారు కొంతమంది ఎమర్జెన్సీ ఎగ్జిట్ విండో ద్వారా కూడా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ఇలా రైలు ఎక్కేందుకు ప్రయత్నించడంతో తొక్కిసలాట జరిగింది.



## వారణాసిలో గంగాస్నానం ముగించుకుని వస్తూ..

2007 అక్టోబర్ 3న ఉత్తర ప్రదేశ్లోని మొఘల్సరాయ్ జంక్షన్ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాట కారణంగా 14 మంది మహిళలు మరణించారు. 40 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. జూతీయ వ్రతం సందర్భంగా వారణాసిలో గంగాస్నానం ముగించుకుని పెద్ద సంఖ్యలో ప్రయాణికులు స్టేషన్కు చేరుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఆ స్టేషన్కు ఇప్పుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్గా పేరు మార్చారు.

# దుబాయ్ చేరుకున్న భారత జట్టు

ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ప్రతిష్టాత్మక ఐసీసీ ( టోర్నీకి సమయం ఆసన్నమైంది. మరో రెండు రోజుల్లో దుబాయ్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. టీమిండియా ఆడే మ్యాచ్లను మాత్రం దుబాయ్లో నిర్వహించేలా ఐసీసీ షెడ్యూల్ రూపొందించింది. ఈ నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లు శనివారం రాత్రి దుబాయ్ చేరుకున్నారు. వారికి దుబాయ్ లో ఘన స్వాగతం లభించింది. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ షేర్ చేయగా, సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

ఇక ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఇక ఫిబ్రవరి 20న భారత్ తమ తొలి మ్యాచ్లో బంగ్లాదేశ్తో తలపడనుంది. ఆ తర్వాత ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న భారత్-పాక్ మ్యాచ్ ఈనెల 23న జరుగనుంది.



# ముంబయిలోకి కొత్త స్పిన్నర్!

### రిప్లేస్‌మెంట్ అనౌన్స్ చేసిన ముంబయి



ముంబయి ఇండియన్స్ స్పిన్నర్ అల్లాగ్ గజన్ఫర్ గాయం కారణంగా 2025 ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో మేనేజ్‌మెంట్ అతడి రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. గజన్ఫర్ స్థానాన్ని ముజీబ్ అర్ రెహ్మాన్ భర్తీ చేయనున్నట్లు ముంబయి ఆదివారం అధికారిక ప్రకటన చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేసింది. 'గజన్ఫర్ స్థానాన్ని ముజీబ్ అర్ రెహ్మాన్ భర్తీ చేయనున్నాడు. అఫ్గాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్న యంగ్ ప్లేయర్లలో ముజీబ్ ఒకడు. ముజీబ్‌కు ముంబయిలోకి స్వాగతం. అలాగే గజన్ఫర్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాం' అని ముంబయి మేనేజ్‌మెంట్ పోస్ట్ చేసింది. ముంబయి అతడిని రూ.2 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ముజీబ్ 17ఏళ్ల వయసులోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. 2018 ఐపీఎల్ లో ఎంట్రీ ఇచ్చిన అతడు పంజాబ్ తరఫున ఆడాడు. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడిన ముజీబ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఇక టీ20 కెరీర్ లో ఓవరాల్‌గా 300 మ్యాచ్‌ల్లో 330 వికెట్లతో సత్తా చాటాడు. చివరిసారిగా 2021లో ఐపీఎల్ మ్యాచ్ ఆడాడు. కాగా, గతేడాది జరిగిన మెగావేలంలో అఫ్గానిస్థాన్‌కు చెందిన 18ఏళ్ల గజన్ఫర్‌ను ముంబయి రూ.4.8 కోట్లకు దక్కించుకుంది. ఇటీవల కాలంలో జాతీయ జట్టు తరఫున రాణిస్తున్న గజన్ఫర్‌పై ముంబయి భారీగా ఆశలు పెట్టుకుంది. కానీ, అతడు రీసెంట్‌గా జరిగిన జింబాబ్వే పర్యటనలో గాయపడ్డాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీతోపాటు, రానున్న ఐపీఎల్‌కు సైతం దూరం అయ్యాడు. ముంబయి జట్టు ఐపీఎల్ 2025 : రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, విగ్నేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్

### భారత్ మ్యాచ్ లకు ఎక్స్ట్రా టికెట్లు..

# ఇక ఫ్యాన్స్‌కు పండగే !



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో టీమిండియా అభిమానులకు అదిరిపోయే న్యూస్ అందింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో%ూ% టీమిండియా ( %అమ ఞ%) ఆడే ప్రతి మ్యాచ్ కు అదనంగా ఎక్కువ టికెట్లు అందుబాటులోకి రాబోతున్నాయట. ఈ నేపథ్యంలో%ూ% అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కీలక ప్రకటన చేసింది. ఛాంపియన్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ లో భాగంగా దుబాయ్ వేదికగా ( %ఞ ా% టీమిండియా మ్యాచులు జరగనున్నాయి. అయితే గ్రూప్ దశలో టీమిండియా ఆడే మ్యాచ్ లతో పాటు తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లకు అదనంగా టికెట్లు ఇవ్వేందుకు%ూ% అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇవాళ మధ్యాహ్నం నుంచి అందుబాటులోకి టికెట్లు వచ్చాయి. బుక్ చేసుకునే వాళ్ళు వెంటనే ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలని అధికారిక ప్రకటన కూడా రిలీజ్ అయింది. ఈ తరుణంలో టీమిండియా అభిమానులు సంబరపడిపోతున్నారు. ఆన్లైన్ లోకి వెళ్లి%ూ% టీమిండియా మ్యాచ్లకు సంబంధించిన టికెట్లను కూడా బుక్ చేసుకుంటున్నారు. ఈసారి హైబ్రిడ్ విధానంలో ఛాంపియన్ ట్రోఫీ 2025 జరుగుతున్న నేపథ్యంలో ఫైనల్ మ్యాచ్ టికెట్లు.. ఇంకా రిలీజ్ చేయలేదన్న సంగతి తెలిసిందే. అయితే ఈ టోర్నమెంట్ లో టీమిండియా గనక ఫైనల్ కు చేరితే%ూ% దుబాయ్ వేదికగా మ్యాచ్%ూ% జరుగుతుంది. ఒకవేళ టీమిండియా టోర్నమెంట్ నుంచి వైదొలగితే%ూ% ఫైనల్ మ్యాచ్ పాకిస్తాన్లోని లాహోర్ వేదికగా జరుగనుంది. ఈ మేరకు ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటన కూడా చేసింది.



ఇది ఇలా ఉండగా.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ మరో మూడు రోజుల్లోనే ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. హైబ్రిడ్ మోడల్ లో%ూ% ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. టీమిండియా ఒత్తిడి మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కూడా తలవంచాల్సి వచ్చింది. పాకిస్తాన్ కు రాబోమని%ూ% టీమిండియా తెగేసి చెప్పడంతో హైబ్రిడ్ మోడల్ కు%ూ% అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టీం ఇండియా ఆడే ప్రతి మ్యాచ్ దుబాయిలో జరగనుంది. ఒకవేళ టీమిండియా ఫైనల్ లేదా సెమీఫైనల్ కు చేరకపోతే పాకిస్తాన్ గడ్డపైన కీలక మ్యాచ్లు జరుగుతాయి. ఒకవేళ ఫైనల్ లేదా సెమీ ఫైనల్ కు టీం ఇండియా చేరితే%ూ% అప్పుడు%ూ% దుబాయ్ వేదికగా ఈ కీలక మ్యాచులు ఉంటాయి. ఇక ఈ టోర్నమెంట్ నేపథ్యంలో.. నిన్న ఉదయమే దుబాయ్ వెళ్ళింది. అయితే దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 20వ తేదీన టీమిండియా వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య మొదటి మ్యాచ్ జరుగుతుంది. ఫిబ్రవరి 23వ తేదీన ఆదివారం రోజున పాకిస్తాన్ తో టీమిండియా తలపడుతుంది.




## 65 రోజులకు ఐపీఎల్ 18వ సీజన్ షెడ్యూల్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ కోసం ఎదురుచూస్తున్న వారికి బిగ్ అలర్ట్. కాసేపటికి క్రితమే ఐపిఎల్ 2025 టోర్నమెంటుకు సంబంధించిన%ూ% షెడ్యూల్ వచ్చేసింది. ఈ మేరకు ఐపిఎల్ యాజమాన్యం అధికారిక ప్రకటన చేసింది. మార్చి 22వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు%ూ% ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ జరగనుంది. అంటే ఐపీఎల్ 2025%ూ% మార్చి 22వ తేదీ నుంచి 65 రోజులపాటు జరగనుంది. 13 వేదికలలో 74 మ్యాచులు నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్లో తొలి మ్యాచ్ రాయల్ చాలెంజర్స్ బెంగ ళూరు వర్సెస్ కేకేఆర్జట్ల మధ్య జరగనుంది. అందరూ ఊహించినట్లుగానే తొలి మ్యాచ్ ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ చేసింది భారత క్రికెట్ నియంత్రణ మండలి . తొలి మ్యాచ్%ూ% కోల్కత్తాలోని ఈడెన్ గార్డెన్స్ లో నిర్వహించనున్నారు. ఇక రెండవ మ్యాచ్ హైదరాబాద్ వర్సెస్‌రాజస్థాన్ రాయల్స్ మధ్య మార్చి 23వ తేదీన అంటే ఆదివారం రోజున జరగనుంది. ఈ రెండవ మ్యాచ్ హైదరా బాదులోని ఉప్పల్ వేదికగా జరగనుం ది. ఇక మూడవ మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ మార్చి 23వ తేదీ ఆదివారం రాత్రి చెన్నై వేదికగా నిర్వహించనున్నారు. అంటే మార్చి 23వ తేదీన రెండు మ్యాచులు జరగబోతున్నాయి.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ నాకౌట్ మ్యాచ్ల షెడ్యూల్ ఒకసారి పరిశీలిస్తే క్వాలిఫైయర్ మొదటి మ్యాచ్ హైదరాబాదులో మే 20వ తేదీన జరగనుంది. మే 21వ తేదీన.. హైదరాబాదు లోనే ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరుగుతుంది. క్వాలిఫైయర్ 2 ఈడెన్ గార్డెన్స్ లో.. మే 23వ తేదీన జరగనుంది. ఐపీఎల్ 2025 ఫైనల్ మే 25వ తేదీన ఈడెన్ గార్డెన్స్ లో జరగనుంది. ఐపీఎల్ 2025 షెడ్యూల్ ప్రకారం ఒక్కో జట్టు ఏకంగా 14 మ్యాచ్లు ఆడనుంది. మొదటి రౌండులో ఏడు మ్యాచ్లు ఆడిన తర్వాత రెండవ రౌండ్లో మరో ఏడు మ్యాచ్లు ఉంటాయి. ఉదాహరణకు హైదరాబాద్ జట్టు చెన్నైతో కచ్చితంగా గ్రూప్ స్టేజిలో రెండుసార్లు తలపడాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్వాలిఫైయర్ , ఫైనల్ కు ఈ రెండు జట్లే వెళితేమళ్లీ ఆడాల్సి వస్తుంది. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంటుకు సంబంధించిన%ూ% మ్యాచ్ లను జియో హాట్ స్టార్ లో చూడవచ్చు. అయితే ఈసారి ఉచితంగా ఐపీఎల్ చూడలేమని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. మరికొంతమంది జియో సిమ్ ఉన్నవారు.. జియో హాట్ స్టార్ లో మ్యాచులు చూడవచ్చని చెబుతున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు జియో హాట్ స్టార్ ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై త్వరలో క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ ఫ్రీగా ఇస్తే జియో సిమ్ వాడేవారికి.. ఐపీఎల్ ఉచితంగా చూడే అవకాశం ఉండే ఛాన్స్ ఉంది.



హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా మొత్తం 9మ్యాచ్లు జరగనుంది. అందులో 7లీగ్ మ్యాచ్లు కాగా, మిగతా రెండు ప్లే ఆఫ మ్యాచ్లు.

**సన్రైజర్స్ పూర్తి షెడ్యూల్ ఇదే** :మార్చి 23- రాజస్థాన్- హైదరాబాద్
మార్చి 27- లఖ్నవూ- హైదరాబాద్
మార్చి 30- దిల్లీ క్యాపిటల్స్- వైజాగ్
ఏప్రిల్ 03- కోల్కతా నైట్రైడర్స్- కోల్కతా
ఏప్రిల్ 06- గుజరాత్ టైటాన్స్- హైదరాబాద్
ఏప్రిల్ 12- పంజాబ్ కింగ్స్- హైదరాబాద్
ఏప్రిల్ 17- ముంబయి ఇండియన్స్- ముంబయి
ఏప్రిల్ 23- ముంబయి ఇండియన్స్- హైదరాబాద్
ఏప్రిల్ 25- చెన్నై సూపర్ కింగ్- చెన్నై
మే 02- గుజరాత్ టైటాన్స్- అహ్మదాబాద్
మే 05- దిల్లీ క్యాపిటల్స్ - హైదరాబాద్
మే 10- కోల్కతా నైట్రైడర్స్- హైదరాబాద్
మే 13- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- బెంగళూరు
మే 18- లఖ్నవూ సూపర్ జెయింట్స్- లఖ్నవూ

మరోవైపు మార్చి 23న చెన్నై తమ హోమ్ గ్రౌండ్లో ముంబయి ఇండియన్స్తో తలపడనుంది. దిల్లీ క్యాపిటల్స్ కూడా ఐదు మ్యాచ్లను హోమ్ గ్రౌండ్లో ఆడనుంది. మరో రెండు మ్యాచ్లు వైజాగ్ వేదికగా జరగనుంది.



# రాణా మెరుపులు మెరిపిస్తాడా?

గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్లో విజయం తర్వాత రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు పెద్దగా చెప్పుకోదగ్గ విజయాలు సాధించలేదు. ఈ నేపథ్యంలో దుబాయ్, పాకిస్తాన్లలో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీపై భారత్ గురి పెట్టింది. తమ తొలి మ్యాచ్లో భారత్ ఈ నెల 20వ తేదీన బంగ్లాదేశ్తో తలపడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో పెద్ద సవాలును ఎదుర్కోబోతోంది. ఈ టోర్నమెంట్ కోసం భారత క్రీడాకారులు ఇప్పటికే దుబాయ్ చేరుకున్నారు. భారత జట్టు ఎంపికపై పెద్దగా వివాదం లేకపోయినా, జట్టులోని ప్రధాన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పితో టోర్నమెంట్ కి దూరం కావడంతో అతని స్థానం లో జట్టులోకి వచ్చిన ఢిల్లీ పేసర్ హర్షిత్ రాణాపైనే ఆసక్తి రేకెత్తుతోంది.

**సిరాజ్ను మినహాయించడం ఆశ్చర్యకరం**

సిరాజ్ను జట్టు నుంచి మినహాయించడం చాలా ఆశ్చర్యకరం కలిగించింది. సిరాజ్ ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు మేనేజ్మెంట్ ఆశించిన స్థాయిలో రాణించకపోయినప్పటికీ, మరీ దారుణంగా విఫలం కాలేదు. పైగా రాణా తో పోలిస్తే సిరాజ్ చాలా అనుభవం గడించాడు. సిరాజ్ ఇప్పటివరకు 44 వన్డేలు ఆడాడు. 24.04 సగటు తో 5.18 ఎకానమీతో 71 వికెట్లు పడగొట్టాడు.సిరాజ్ దాదాపు 2022 ప్రారంభం నుండి 2024 చివరి వరకు భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక వన్డే వికెట్లు తీసిన బౌలర్గా ఖ్యాతి గడించాడు. ఈ నేపథ్యంలో జట్టు మేనేజ్మెంట్ కి సిరాజ్ స్థానంలో రాణా ఎందుకు మెరుగ్గా కనిపించాడు..?ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తాత్కాలిక జట్టుని ప్రకటించిన సందర్భంగా కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ .."సిరాజ్ ఆడకపోవడం దురదృష్టకరమని అన్నాడు. బుమ్రా లేకపోవడంతో డెత్-బౌలింగ్ నైపుణ్యం ఉన్న ఎడమచేతి వాటం బౌలర్ అర్ష్దీప్ సింగ్ అవకాశం కల్పించామని తెలిపాడు. షమీ ఫిట్నెస్ సాధించడంతో సిరాజ్ కి చోటు కల్పించలేక పోయామని చెప్పాడు. అయితే సిరాజ్ డెత్ బౌలింగ్ సరిగ్గా చేయలేకపోయిన కారణంగానే జట్టుకి దూరమయ్యాడనేది వాస్తవం.

**ఇంగ్లాండ్ సిరీస్లో రాణించిన రాణా**

ఇక రాణా విషయానికొస్తే, ఇంగ్లాండ్ సిరీస్కు ముందు రోహిత్ ఈ విషయం పై స్పష్టత ఇచ్చాడు. "బుమ్రా లేని కారణంగా జట్టు ఫాస్ట్ బౌలింగ్ కి కొత్తదనం కావాలి. రాణాలో మాకు ఆ సామర్థ్యం కనిపించింది. ఇంగ్లాండ్ సిరీస్ మొదటి మ్యాచ్లో రాణా తన తొలి ఓవర్లో 11 పరుగులు ఇచ్చాడు. రెండవ ఓవర్ మెయిడెన్ వేసిన తర్వాత మూడవ ఓవర్లో ఫిల్ సాల్ట్ ఏకంగా 26 పరుగులు సాధించాడు. అయితే సాల్ట్ అవుటైన తర్వాత మళ్లీ బౌలింగ్ కి వచ్చిన రాణా వెంటనే తన 6'2" అడుగుల ఎత్తుని అనువుగా ఉపయోగించుకొని ప్రతి దాడి చేశాడు.

140%ూ/గంటల వేగంతో బౌలింగ్ చేసి తన ప్రభావం చూపడం ప్రారంభించాడు. బెన్ డకెట్ను అవుట్ చేసి వన్డేల్లో తన తొలి వికెట్ను నమోదు చేసుకున్నాడు. 22 ఏళ్ల వయసులో ఉన్న రాణా తన నైపుణ్యాన్ని ఇంకా మెరుగులు దిద్దు కుంటున్నాడు. పేస్ బౌలర్ గా రాణించడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో రాణా చెప్పుకోదగ్గ రీతిలో రాణించాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో ఎలా రాణిస్తాడన్నది పైనే జట్టులో రాణాని కొనసాగించడం ఆధారపడి ఉంటుంది.

ఈ దశలోనే సిరాజ్ కి భారత జట్టు ద్వారాలు మూసుకొని పోయాయని చెప్పడం కష్టమే. బుమ్రా, షమీ లను మినహాయిస్తే సిరాజ్ ని సవాలు చేయగల సత్తా ప్రస్తుత భారత్ జట్టులో చాలా తక్కువ మందికి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ బెంచ్ సభ్యులలో ఒకరైన సిరాజ్ మళ్లీ త్వరలోనే జట్టులోకి వస్తే ఆశ్చర్యం లేదు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ లో రాణా ఎలా రాణిస్తాడనేది ప్రస్తుతం ఆసక్తి కలిగించే విషయం.



suryachitramagazine@gmail.com

# బాలయ్య ఎనర్జీ నెక్స్ట్ లెవెల్

నందమూరి బాలకృష్ణ ఎనర్జీ గురించి ఆయన స్టామినా గురించి ఎంత చెప్పినా తక్కువే. తెర మీద మాస్ హీరోగా కనిపించడమే కాదు ఆఫ్ స్క్రీన్ కూడా బాలకృష్ణ ఫుల్ ఎనర్జిటిక్ గా కనిపిస్తారు. తెర మీద అయినా క్యారెక్టరైజేషన్ లిమిటేషన్స్ ఉంటాయేమో కానీ ఆఫ్ స్క్రీన్ అది ఉండదు. అందుకే బాలకృష్ణ ఎనర్జీ డబుల్ ట్రిపుల్ కనిపిస్తుంది.



శనివారం రాత్రి బాలయ్య తనలోని జోష్ ని ప్రదర్శిస్తూ ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందించాడు. ది యుఫోరియా మ్యూజికల్ నైట్ ఈవెంట్‌లో భాగంగా బాలకృష్ణ స్టేజ్ ఎక్కి దడదడలాడించేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటుగా మంత్రులు కూడా ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో బాలకృష్ణ ఎనర్జీ అది రిపోయింది. ఈవెంట్‌లో భాగంగా బాలయ్య బాబు స్టేజి ఎక్కి పాట పాడటమే కాదు డ్రమ్స్ వాయించి అదరగొట్టేశారు. ఎప్పటి లానే బాలకృష్ణ స్టేజ్ ఎక్కి తన సినిమాలో పాట పాడారు. సుగుణ సుందరి సాంగ్‌ని ఆలపించి ఫ్యాన్స్ లో జోష్ నింపిన బాలయ్య బాబు ఆ పక్కనే శివమణి డ్రమ్స్ వాయి స్తుంటే వెళ్లి ఆయనతో కలిసి డ్రమ్స్ వాయించి ఫ్యాన్స్‌లో హుశారు రెట్టింపు చేశాడు. ఈ ఈవెంట్‌లో ఈ మూమెంట్‌ని నందమూరి ఫ్యాన్స్ సూపర్‌గా ఎంజాయ్ చేశారని చెప్పొచ్చు. ఈవెంట్‌ని సక్సెస్ చేయ డంలో బాలయ్య తన వంతుగా సాంగ్ పాడటమే కాదు ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పిం చేలా డ్రంస్ కూడా వాయించారు. బాలకృష్ణ స్టేజ్ ఎక్కిన దగ్గర నుంచి దిగే వరకు ఒకటే సందడి చేశారు. బాలయ్య ఎనర్జీ చూసిన చాలామంది ఫ్యాన్స్ అవాక్కయ్యారు. ఈవెంట్ ఏదైనా బాలకృష్ణ ఉన్నాడు అంటే అదిరిపోవాల్సిందే అనే రేంజ్‌లో ఆయన జోరు కొనసాగిస్తారు. ది యూపోరియా ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అవ్వడంలో థమన్ ట్రూప్‌తో పాటు బాలకృష్ణ కూడా తన వంతు సహకారం అందించారని చెప్పొచ్చు. ఈ మ్యూజికల్ ఈవెంట్‌లో థమన్ తన కంపోజిషన్ లో వచ్చిన అన్ని సూపర్ హిట్ సాంగ్స్ పాడి మ్యూజిక్ లవర్స్ ని అలరింపచేశారు. ఈవెంట్‌లో పవన్ కల్యాణ్, బాలకృష్ణ ఒకే ఫ్రేం లో కనిపించి సినీ లవర్స్ ని సూపర్ ఖుషి చేశారు.

# మార్చి 7న 'రేఖా చిత్రం'

మలయాళ క్రైమ్, థ్రిల్లర్, మిస్టరీ చిత్రాలు ఎంత ఉత్కంఠగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం అలాంటి ఓ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'రేఖా చిత్రం' సోనీ లివ్‌లో రాబోతోంది. ఈ చిత్రానికి జోఫిన్ టి. చాకో దర్శకత్వం వహించారు. కావ్య ఫిల్మ్ కంపెనీపై వేణు కున్నప్పిల్లి నిర్మించిన ఈ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 75 కోట్ల వసూళ్లను సాధించి రికార్డులు నెలకొల్పింది. మలక్కప్పర ప్రాంతంలో జరిగే ఘటనలు, పోలీసు ఇన్‌స్పెక్టర్ వివేక్‌ను కలవరపరిచే ఆత్మహత్య కేసు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. అయితే ఆ కేసుని ఎంతకీ ఛేదించలేకపోతాడు. ఎటు వెళ్లినా కేసు ఓ కొలిక్కి రాదు. చివరకు ఈ కేసు.. మరో కేసుకి లీడ్ ఇస్తుంది. సినిమా షూటింగ్, అందులో మిస్ అయిన ఓ వ్యక్తి.. పాతిపెట్టిన శవం దొరకడం వంటి ఘటనలతో ట్విస్టుల మీద ట్విస్టులు వస్తుంటాయి. గ్రిప్పింగ్ కథనం, ఊహించని మలుపులతో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగే ఈ చిత్రం సోనీ లివ్‌లోకి మార్చి 7న రాబోతోంది. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ.. 'వివేక్ పాత్రకు జీవం పోయడం, ఆ క్యారెక్టర్‌కు న్యాయం చేయడం నాకు ఓ పెద్ద సవాలుగా అనిపించింది. ఇలాంటి పాత్రలు పోషించడం అంత సులభం కాదు. ప్రేక్షకుల అంచనాలు, ఊహకు అందకుండా ఈ చిత్రం సాగుతుంది. వాస్తవానికి, ఊహకు మధ్య ఆడియెన్స్ నిజాన్ని కనిపెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. థియేటర్లలో మా సినిమాకు అద్భుతమైన స్పందన లభించింది. మార్చి 7న సోనీ లివ్‌లో మా చిత్రం రాబోతోంది. ఓటీటీ ఆడియెన్స్‌ని కూడా మా సినిమా మెప్పిస్తుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.



# 21 నుంచి స్ట్రీమింగ్‌కు వస్తున్న "మార్కో"

ఉన్ని ముకుందన్ బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ మార్కో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ఈ నెల 21వ తేదీ నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది ఓవర్సీస్ లో ఈ నెల 18వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు వస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు హనీఫ్ అదేని రూపొందించారు. క్యూబ్ ఎంటర్ టైన్ మెంట్స్, ఉన్ని ముకుందన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించాయి. ఉన్ని ముకుందన్ తో పాటు సిద్ధిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటించారు. గతేడాది డిసెంబర్ 20న వరల్డ్ వైడ్ రిలీజ్ మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించింది. మార్కో తెలుగులోనూ రిలీజై ఘన విజయాన్ని అందుకుంది. ఆహా ఓటీటీ ద్వారా మార్కో సినిమా మరింతమంది మూవీ లవర్స్ కు రీచ్ కానుంది.



# "హరి హర వీరమల్లు" ను 'కొల్లగొట్టినాదిరో'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న "హరి హర వీరమల్లు" చిత్రంతో హీరోయిన్ గా నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె ఫస్ట్ టైమ్ పవర్ స్టార్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఈ సినిమా నుంచి ఈరోజు సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ నెల 24న ఈ పాట రిలీజ్ చేయబోతున్నారు. ఈ సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ బ్యూటిఫుల్ మేకోవర్ తో ఆకట్టుకుం టోంది. పాటలో లిరిక్స్ లాగే ఆడియెన్స్ మనసు కొల్లగొట్టేలా నిధి కనిపి స్తోంది. కొల్లగొట్టినాదిరో పాట రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ స్టిల్...నిధి అగర్వాల్ హరి హర వీరమల్లుకు వర్క్ చేసిన ఫస్ట్ డే షూటింగ్ నుంచి తీసినది కావడం విశేషం. పవర్ స్టార్‌తో వర్క్ చేయడం తన కెరీర్ లో మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్ అని, ఈ సినిమాతో తాను పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు మరింతగా చేరువవుతానని నమ్మకంతో ఉంది నిధి అగర్వాల్. మార్చి 28న హరి హర వీరమల్లు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



# సూర్యతో మొండేటి

సూర్య కథానాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రానికి కొన్నాళ్ల క్రితం బీజం పడిన సంగతి తెలిసిందే. సూర్యకి చందు అదిరిపోయే హిస్టారికల్ సబ్జెక్ట్ చెప్పినట్టు...ఆయన అంగీకరించి నట్టు కొన్ని 'కంగువా' సమయంలో మీడియాలో కథనాలు వెడెక్కించాయి. 'కార్తికేయ -2'



తర్వాత చందు చేయబోయేది ఇదే సినిమా అవుతుందని కూడా అప్పట్లో గట్టి ప్రచారం జరిగింది. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ ప్రాజెక్ట్ పై ఎలాంటి అప్ డేట్ రాలేదు. సూర్య వేర్వేరు సినిమాల్లో బిజీగా ఉండటం.. చందు కూడా 'తండేల్' సినిమాతో బిజీ అవ్వడంతో? సూర్య-చందు ప్రాజెక్ట్ పై మళ్లీ ఎలాంటి ప్రచారం తెరపైకి రాలేదు. ఈనేపథ్యంలో తాజాగా ఈ ప్రచారమంతా నిజమేనని...ఇద్దరు కలిసి భారీ పాన్ ఇండియా సినిమా తీయబోతున్నట్లు చందు మొండేటి ప్రకటించాడు. అలాగే సినిమా స్టోరీ లైన్ కూడా లీక్ చేసారు. ఇదో పీరియాడిక్ సబ్జెక్ట్ అని, 300 ఏళ్ల క్రితం నాటి చరిత్రను ఆధారంగా చేసుకుని రాసిన సబ్జెక్ట్ గా తెలిపారు. ఇప్పటికే సూర్యకి స్టోరీ వినిపించినట్లు...ఆయన కూడా ఒకే చేసినట్లు పేర్కొన్నారు. 'కార్తికేయ 3' సినిమా కంటే ముందే సూర్యతో ఈ సినిమా చేయాలని ఉందని వెల్లడించారు. దీంతో ఈ ప్రాజెక్ట్ విషయం లో చందు మొండేటి ఎంత సీరియస్ గా ఉన్నారు? అన్నది అర్దం పడుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ ముందుకు కదలాలంటే? సూర్య ముందుకు రావాలి. కంగువ సూర్య తొలి పాన్ ఇండియా చిత్రం డిజాస్టర్ అయింది. దీంతో ఆయన కొన్నాళ్ల పాటు ప్రయోగాలకు దూరంగా ఉంటానని అన్నారు.

# "కాలగమనం"

## ఫస్ట్ లుక్ పోస్టర్

ఎస్ పి ఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్ %ఉ% యాత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం". పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాంబర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ"ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి



పరిస్థితులు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను"అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లాడుతూ"లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం మా పోస్టర్ ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్నిచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి.

# అద్భుత పెర్ఫార్మెన్స్‌తో రుహానీ

రుహానీ శర్మ పరిచయం అవసరం లేదు. చిలసౌ చిత్రంలో సుశాంత్ సరసన నాయికగా నటించింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ తనదైన నట ప్రతిభతో ఆకట్టుకుంది. ఆ తర్వాత 'డర్టీ హరి' లాంటి బోల్డ్ మూవీలో అద్భుత పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంది. హిట్ - ది ఫస్ట్ కేస్ చిత్రంలో మరోసారి ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు-తమిళంలో వరుసగా అవకాశాలు అందుకుంది. నేచురల్ బ్యూటీ రుహానీ సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ని ఆస్వాదిస్తోంది.

ఈ హిమచల్ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లతో అగ్గి రాజేస్తోంది. రుహానీ తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. ఈ భామ బ్లేజర్ లో మరోసారి తనలోని బోల్డ్ యాంగిల్ ని బయటపెట్టింది. భారీతనం నిండిన బ్లేజర్ ధరించిన రుహానీ థై సొగసుల్ని ఎలివేట్ చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా షేర్ అవుతోంది. రుహానీ ఈ గెటప్‌లో స్టన్నింగ్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. "వెలుగు నీడల మధ్య కొట్టుకు పోవడం, ఆలోచనలు కవిత్వంగా మారడం..." అంటూ ఈ ఫోటోషూట్ కి రుహానీ పొయెటిక్ క్యాప్షన్ ఇచ్చింది.కెరీర్ మ్యాటర్ కి వస్తే... రుహాని తదుపరి %-%మీట్ క్యూట్%-% అనే సిరీస్ లో నటించింది. అలాగే యోడ్లీ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'ఆగ్రా' అనే చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాలో బోల్డ్ పెర్ఫామెన్స్ కి సంబంధించిన క్లిప్స్ ఇటీవల లీకయ్యాయి. దీనిపై చాలా మంది షాక్ కి గురవ్వడమే గాక ఈ సిరీస్ వివాదాల గురించి చర్చించుకున్నారు. ముఖ్యంగా సాఫ్ట్ గా కనిపించే రుహానీ ఇలాంటి బోల్డ్ సీన్స్ లో నటించడం చర్చకు వచ్చింది. రుహానీ ఇటీవల టాలీవుడ్ కి దూరమైంది. ఇక్కడ సినిమాలేవీ ప్రకటించలేదు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-